సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 4 జూన్ 2024 | హైదరాబాద్


సంపుటి 17 | సంచిక 186
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. నవమి ఉ.6.20, ఉత్తరాభాద్ర మ.2.29, వర్జ్యం మ.1.05 నుంచి 2.34 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.13 వరకు

## రికార్డు స్థాయిలో స్టాక్ మార్కెట్లు



5లో

- మళ్లీ ఎన్డీయేకే పట్టం కట్టిన ఎగ్జిట్ పోల్స్
- నేడు ఆరంభం నుంచే స్టాక్ మార్కెట్లలో జోరు
- గత మూడేళ్లలో సింగిల్ డే గరిష్టాలు నమోదు చేసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఉ.కొరియా వర్సెస్ ద.కొరియా



6లో

- మిలటరీ డీల్ రద్దుకు సై
- చెత్త, వ్యర్థాలతో వందల బెలూన్లను జారవేస్తున్న ఉత్తర కొరియా
- తీవ్రంగా పరిగణించిన దక్షిణ కొరియా తదుపరి చర్యలకు ఉపక్రమణ



6లో

# భారతీయ ఓటర్ వరల్డ్ రికార్డ్

- సార్వత్రిక ఎన్నికల్లో ఓటు 64.2 కోట్ల మంది ఓటు వినియోగం
- ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాం
- భారతీయ కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి

## సాక్ష్యాలు సమర్పించండి



6లో

- జైరాం రమేష్‌కు ఈసీ హెచ్చరిక
- కేంద్రమంత్రి అమిత్ షాపై ఆరోపణలపై సీరియస్
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన అభ్యర్థన తిరస్కరణ

## నేడే వెల్లడికానున్న
# ప్రజా తీర్పు

- ఏపీలో కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్
- గెలిచేదెవరు? ఓడేదెవరన్న సర్వత్రా ఉత్కంఠ
- ఆంధ్రప్రదేశ్ ఫలితాల పట్ల దేశం యావత్ చూపు
- ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కూటమి ఫుల్ జోష్
- ఏది ఏమైనా జూన్ 9న వైజాగ్‌లో జగన్ ప్రమాణస్వీకారం చేస్తారంటున్న వైసీపీ నేతలు



ఏపీలో గెలిచేదెవరు? ఓడేదెవరు? ఇప్పుడిదే.. హాట్ హాట్ డిస్కషన్ఎన్నికల ఫలితాలు రావడానికి ఇంకా కొన్నిగంటల సమయం మాత్రమే ఉంది. ఏ పార్టీ గెలుస్తోందన్న ఆసక్తి ప్రజల్లో సర్వత్రా నెలకొంది. ముఖ్యంగా ఏపీలో ఈ సారి ఎన్నికల ఫలితాల పట్ల దేశం యావత్తూ ఎదురుచూస్తోంది. రాజకీయ పార్టీల భవితవ్యం తేలనుంది. ఈక్రమంలో కౌంటింగ్‌కు కౌండ్‌డౌన్ మొదలైంది. ఇక.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కూటమి ఫుల్ జోష్‌లో ఉంది. కూటమి గెలుపు కోసం మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారన్నారు చంద్రబాబు.

## నిఘా నీడలో
# ఆంధ్రప్రదేశ్

- ఏపీలో కౌటింగ్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్
- కొన్ని గంటల్లో తేలిపోనున్న పార్టీల, నాయకుల భవిష్యత్
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ పటిష్ఠ చర్యలు
- గంట గడుస్తున్న కొద్దీ పెరిగిపోతున్న టెన్షన్

కేవలం కొన్ని గంటలే... ఎవరి భవిష్యత్ ఏంటో తేలిపోనుంది. మరో ఐదేళ్లు ఎవరి పాలించనున్నారో స్పష్టం కానుంది. ఇప్పటికే ప్రజలు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఇప్పుడు ఆ రహస్యాన్ని బహిర్గతం కానుంది. ఏ గట్టున ఎవరో మంగళవారం తెలిసిపోనుంది. ప్రజల మనసులు గెలుచుకుంది ఎవరు... అధికారాన్ని స్థాపించేది ఎవరనే విషయంలో క్లారిటీ రానుంది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల క్రతువు ఒక ఎత్తు అయితే మంగళవారం జరిగే ప్రక్రియ మరో ఎత్తు.



2లో

## కౌంటింగ్‌లో
# జాగ్రత్త

- ప్రతీ ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి
- ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి
- ప్రతీ అభ్యర్థి వీటన్నింటిపై అవగాహనతో ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్



6లో

నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థులు, ఇన్చార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రెటరీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూమ్ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలు, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఎగ్జిట్ పోల్స్ దెబ్బకి మీరెప్పుడో సీఎం అయిపోయారన్న ఆనందం సార్

## తాడిపత్రిలో పోలీసుల హై అలర్ట్

- తేడా వస్తే చచ్చేదాక స్టేషన్ల చుట్టూ తిరగాల్సిందే
- అన్ని పార్టీల నేతలకు అధికారుల హెచ్చరిక!
- ఫలితాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం
- ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- జిల్లాను అష్ట దిగ్బంధనం చేసిన పోలీసులు



3లో

రాయలసీమలో భాగమైన ఉమ్మడి అనంతపురం రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడ ఎక్కువ శాతం రాజకీయ పగలు, ప్రతీకారలతోనే జీవిస్తుంటారు. ఎన్నికలు వస్తే చాలు అనంతపురం రణరంగంగా మారుతుంది. పెనుగొండ, ధర్మవరం, రాప్తాడు, తాడిపత్రిలో ఈ తరహా రాజకీయం ఎక్కువగా ఉంటుంది. తాజా ఎన్నికల్లో సైతం అనంతపురం జిల్లా తాడిపత్రి జాతీయ స్థాయిలో చర్చకు కారణమైంది. జేసీ, పెద్దారెడ్డి వర్గాల ఘర్షణ అనంతపురం జిల్లాను మరో సారి ఉలిక్కిపడేలా చేసింది. ఎన్నికల ఫలితాలు మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా రాజకీయం మరోసారి వేడెక్కింది.

## సంచలనంగా మారిన
# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

- ఎమ్మెల్సీ కవితకు తప్పని తిప్పలు
- సంభాషణలు చూపిస్తే కవిత తనకు గుర్తుకు లేదని చెప్పారు
- ఈడీ... కోర్టుకు సమర్పించిన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలు
- మద్యం పాలసీలో తన తరఫున పాల్గొనాలని బుచ్చిబాబుకు తాను చెప్పలేదని కవిత వాంగ్మూలం
- అరుణ్ పిళ్లై ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కవిత నిరాకరించిందని పేర్కొన్న ఈడీ

మద్యం పాలసీ కేసులో ఈడీ తన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలను వెల్లడించింది. ఈ కేసులో కవితపై పలు అభియోగాలు మోపుతూ కోర్టు ముందు ఛార్జిషీట్‌ను ఉంచింది. కవిత వాంగ్మూలాన్ని కూడా అందులో పేర్కొన్నారు. మద్యం పాలసీ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని, రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందన్నారు.



6లో

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 జూన్ 2024





## కేజ్రీవాల్‌కు జైల్లో కూలర్ కూడా ఇవ్వలేదు : ఢిల్లీ మంత్రి అతిశీ ఆగ్రహం

● కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడానికి మోడీ ప్రభుత్వమే కారణమని ఆరోపణ ● జైల్లో ఇబ్బందులు పెట్టేందుకు సిబ్బందితో కలిసి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్న మంత్రి ● మోడీ ప్రభుత్వం ఇంకెంత దిగజారుతుందో అర్థం కావడం లేదని వ్యాఖ్య

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిశీ ఆరోపించారు. ఢిల్లీలో ఎండ వేడి ఎక్కువగా ఉందని, కనీసం జైల్లో ఆయనకు కూలర్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడానికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. జైల్లో ఆయనను హింసిస్తున్నారన్నారు.

జైల్లో ఇబ్బందులు పెట్టేందుకు సిబ్బందితో కలిసి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆయన ఆరోగ్యంతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం ఇంకెంత దిగజారుతుందో అర్థం కావడం లేదన్నారు. కోపానికి హద్దు లేదా? అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లాక బరువు తగ్గిపోయారన్నారు. ముందు రికార్డ్ చేసిన బరువును తారుమారు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్ ఆరోగ్యం విషయంలో కేంద్రం డ్రామాలు ఆడుతోందన్నారు.

# నిఘా నీడలో ఆంధ్రప్రదేశ్

● ఏపీలో కౌటింగ్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ ● కొన్ని గంటల్లో తేలిపోనున్న పార్టీల, నాయకుల భవిష్యత్ ● ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ పటిష్ఠ చర్యలు ● గంట గడుస్తున్న కొద్దీ పెరిగిపోతున్న టెన్షన్



అమరావతి.. కేవలం కొన్ని గంటలే... ఎవరి భవిష్యత్ ఏంటో తేలిపోనుంది. మరో ఐదేళ్లు ఎవరి పాలించనున్నారో స్పష్టం కానుంది. ఇప్పటికే ప్రజలు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఇప్పుడు ఆ రహస్యాన్ని బహిర్గతం కానుంది. ఏ గట్టున ఎవరో మంగళవారం తెలిసిపోనుంది. ప్రజల మనసులు గెలుచుకుంది ఎవరు... అధికారాన్ని స్థాపించేది ఎవరనే విషయంలో క్లారిటీ రానుంది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల క్రతువు ఒక ఎత్తు అయితే మంగళవారం జరిగే ప్రక్రియ మరో ఎత్తు. ఇది చాలా కీలకం అందుకే ఎన్నికల సంఘం చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. కనురెప్ప వేయకుండా పహారా కాస్తోంది. ఇప్పటికే పోలింగ్ తర్వాత రోజు ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాల్లో విధ్వంసాలు జరిగాయి. దీంతో మరింత అప్రమత్తమైంది. అసలు అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. నిఘా నీడలో ఆంధ్రప్రదేశ్ ఉంది. అడుగడుగడునా బారికేడ్లు దర్శనమిస్తున్నాయి. ఖాకీలు దర్శనమిస్తున్నాయి. పది మంది కలిసి తిరుగుతున్నా ప్రశ్నిస్తున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతాల్లో భద్రత మరింత కట్టుదిట్టంగా ఉంది. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో మరింత సెక్యూరిటీ కల్పించారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు అంచెల భద్రతను పెట్టారు. అధికారిక అనుమతి లేని వ్యక్తులను ఆ పరిసరాల్లోకి రానివ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మంగళవారం 144 సెక్షన్ విధించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. ప్రయాణాలు పెట్టుకోవద్దని కూడా సలహా ఇస్తున్నారు. పార్టీలను కూడా రాష్ట్ర ఎన్నిక ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా హెచ్చరిస్తున్నారు. ఎవరైనా అనవసరమైన రచ్చ చేస్తే బాగోదని చెబుతున్నారు. పార్టీలు, పార్టీల నాయకులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలు కాపాడటం ఒక్క టాస్క్ అయితే... కౌంటింగ్ జరిగే కేంద్రాల్లో పరిస్థితి చేయిదాటిపోకుండా చూడటం కూడా పోలీసులకు, అధికారులకు బిగ్ టాస్క్, ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌పై వివాదం నెలకొంది. దీన్ని ఆసరాగా చేసుకొని కచ్చితంగా నిలదీస్తామంటూ అధికారి పార్టీ ప్రకటించేసింది. చిన్న మిస్టేక్ జరిగినా వదిలేయొద్దని తమ పార్టీ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చింది.

ఈసారి కౌంటింగ్ కేంద్రంలో భారీగా ఏజెంట్లు ఉండబోతున్నారు. గుర్తింపు పొందిన పార్టీల ఏజెంట్లతోపాటు స్వతంత్ర అభ్యర్థుల ఏజెంట్లు కూడా కౌంటింగ్ కేంద్రంలో ఉంటారు. ఒక్కో అభ్యర్థి తరవున ప్రతి టేబుల్‌కు ఒక ఏజెంటు ఉంటారు. ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న జిల్లాల్లో భారీగా ఏజెంట్లు గుర్తింపు పొందిన పార్టీ నుంచి హాజరవుతారు. అదే టైంలో స్వతంత్ర అభ్యర్థి తరవున కూడా ఏజెంట్లు లెక్కింపు ప్రక్రియలో పాల్గొంటారు. ఇలా అన్ని ప్రాంతాల్లో ఏజెంట్ల సంఖ్య భారీగా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈసారి భారీగా ఏజెంట్ పాస్‌లు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే మూడు వేలకుపైగా పాస్‌లు జారీ చేశారని తెలుస్తోంది. కౌంటింగ్ ఏజెంట్లతోపాటు అక్కడ విధులు కోసం వచ్చిన ఉద్యోగుల సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. అందుకే ప్రతి కౌంటింగ్ కేంద్రం కూడా జాతరను తలపించడం ఖాయంగా కనిపిస్తోంది. ఎక్కువ మంది కౌంటింగ్ కేంద్రాల్లో ఉండటం వల్ల గొడవలకు ఆస్కారం ఉందని అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనికి తోడు కొందరు స్వతంత్రుల తరవున అధికార, ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులు ఏజెంట్లుగా వెళ్తున్నారని కూడా టాక్ నడుస్తోంది. ఇది కూడా వివాదానికి కారణమయ్యే ఛాన్స్ ఉందని.... అక్కడ ఏదైనా ఘర్షణపూరిత వాతావరణం జరిగితే వాళ్లంతా ఆయా పార్టీల నేతలు సపోర్ట్ చేసి గొందరగోళం సృష్టించేందుకు ఆస్కారం ఉంది. ఇలాంటివి లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. కౌటింగ్ కేంద్రం బయటే కాదు... లోపల కూడా ఎలాంటి గొడవలు జరక్కుండా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్రాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించింది. చాలా కౌటింగ్ కేంద్రాల్లో రాష్ట్ర పోలీసులను ఉంచడం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటికే రాష్ట్ర పోలీసులపై అధికార ప్రతిపక్షాలు ఫిర్యాదుల చేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. సమస్యాత్మంగా ఉన్న ప్రాంతాల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రం లోపలే కాకుండా బయట కూడా కొన్ని ప్రాంతాల్లో మూడు అంచెల భద్రత మరికొన్ని ప్రాంతాల్లో ఐదు అంచెల భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు రెండు కిలోమీటర్ల వరకు భద్రతాబలగాలు మోహరించారు. బయట వాహనాలను అనుమతివ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాకపోకలపై పూర్తిగా ఆంక్షలు విధిస్తున్నారు. హైవేలు ఉంటే తప్ప నార్మల్ రోడ్లు ఉంటే మాత్రం వాహనాలను వేరే మార్గాల్లో పంపిస్తున్నారు. అనుమతి లేని వ్యక్తులు, రౌడీ మూకలు ఆ ప్రాంతాలకు వస్తే గుర్తించేందుకు వీలుగా ఫేషియల్ రికగ్నేషన్ కెమెరాలు అన్ని కేంద్రాల్లో అమర్చారు. ప్రతి బ్లాక్‌కు ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి వివాదం తలెత్తిన వెంటనే బలగాలు అప్రమత్తమై వారిని అక్కడి నుంచి లిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉంటాయి.

**ఆ గ్రామాలపై నిఘా**

ప్రతి నియోజకవ్గంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించిన పోలీసులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అక్కడ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. జనాలు గుంపుగుంపులుగా తిరగకుండా చర్యలు తీసుకున్నారు. ర్యాలీలు, ఊరేగింపులు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే నిషేధించిన విషయం తెలిసిందే. బాణసంచా కాల్పులపై కూడా ఆంక్షలు పెట్టారు. ప్రజలు, రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడే వెల్లడి కానున్న ప్రజా తీర్పు

● ఏపీలో కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ ● గెలిచేదెవరు? ఓడేదెవరన్న సర్వత్రా ఉత్కంఠ ● ఆంధ్రప్రదేశ్ ఫలితాల పట్ల దేశం యావత్ చూపు ● ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కూటమి ఫుల్ జోష్ ● ఏది ఏమైనా జూన్ 9న వైజాగ్‌లో జగన్ ప్రమాణస్వీకారం చేస్తారంటున్న వైసీపీ నేతలు



అమరావతి : ఏపీలో గెలిచేదెవరు? ఓడేదెవరు? ఇప్పుడిదే.. హాట్ హాట్ డిస్కషన్‌ఎన్నికల ఫలితాలు రావడానికి ఇంకా కొన్నిగంటల సమయం మాత్రమే ఉంది. ఏ పార్టీ గెలుస్తోందన్న ఆసక్తి ప్రజల్లో సర్వత్రా నెలకొంది. ముఖ్యంగా ఏపీలో ఈ సారి ఎన్నికల ఫలితాల పట్ల దేశం యావత్తూ ఎదురుచూస్తోంది. రాజకీయ పార్టీల భవితవ్యం తేలనుంది. ఈక్రమంలో కౌంటింగ్‌కు కౌండ్‌డౌన్ మొదలైంది. ఇక.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కూటమి ఫుల్ జోష్‌లో ఉంది. కూటమి గెలువు కోసం మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారన్నారు చంద్రబాబు. పూర్తి స్థాయి ఫలితాలొచ్చే వరకు అశ్రద్ధ వద్దని చంద్రబాబు సూచించారు. ఇక.. ఎగ్జిట్ పోల్స్ తర్వాత వైసీపీలో ఆందోళన మొదలైంది. ఏ ఒక్క వైసీపీ నేత ఎగ్జిట్ పోల్స్‌పై మాట్లాడేందుకు ముందుకు రాని పరిస్థితి. మరోవైపు పోస్టల్ బ్యాలెట్ వివాదంలోనూ ఎదురుదెబ్బ తగలడంతో మరింత అయోమయంలో పడింది వైసీపీ. కౌంటింగ్ హాల్‌కి ఏజెంట్లకు తెచ్చేందుకు వైసీపీ అష్టకష్టాలు పడుతోంది. జూన్ 9న వైజాగ్‌లో జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని వైసీపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రమాణస్వీకారం చేయబోతున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు తెలుగుతమ్ముళ్లు. ఎవరెన్ని చెప్పిన ఎన్ని సర్వేలు చేసిన సీఎం అయ్యేది ఒకరే.. ఇప్పుడు ఆ ఒక్కరు ఎవరనేది ఏపీ ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారం కైవసం చేసుకోబోతోందని కీలక సర్వేలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మై యాక్సిస్ ఇండియా టుడే సర్వే ఈ జాబితాలోకి చేరింది. టీడీపీ సొంతంగా 78 నుంచి 96 స్థానాల్లో విజయం వరిస్తుందని, మిత్రపక్షం జనసేన పార్టీ..16 నుంచి 18 స్థానాలు.. బీజేపీ నాలుగు నుంచి ఆరు స్థానాల్లో గెలుపొందుతాయని అంచనా వేసింది. ఇక అధికార వైసీపీ పార్టీ మాత్రం 55 నుంచి 77 స్థానాలకే సర్వేలో వెల్లడైంది. ఇక కాంగ్రెస్ పార్టీకి సున్నా నుంచి రెండు స్థానాలు వచ్చే అవకాశం ఉన్నట్లు ఆ సంస్థ సర్వే వెల్లడించింది. మరోవైపు..ఇండియా టుడే సర్వే ప్రకారం కూటమికి 98 నుంచి 120 స్థానాలు వచ్చే అవకాశం ఉందని చెప్పగా..వైసీపీకి 55 నుంచి 77, కాంగ్రెస్‌కు సున్నా నుంచి రెండు స్థానాల్లో విజయం సాధించే అవకాశముందని సర్వే వెల్లడించింది. పార్టీల వారీగా ఓటు షేర్ చూస్తే.. తెలుగుదేశానికి 42శాతం, వైసీపీకి 44 శాతం, జనసేనకు 7 శాతం ఓటింగ్ ఉండగా.. బీజేపీ, కాంగ్రెస్ చెరో 2 2 శాతం, ఇతరులు 3శాతం ఓట్లను షేర్ చేసుకునే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తుంది.. లోక్‌సభకు సంబంధించి టీడీపీ 13 నుంచి 15 సీట్లు గెలుచుకునే అవకాశం ఉండగా.. జనసేన 2, బీజేపీ 4 నుంచి 6 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని సర్వేలో ప్రకటించింది. అధికార వైసీపీ 2 నుంచి 4 స్థానాలు గెలిచే అవకాశం మాత్రమే తాజా సర్వేలో నివేదించబడింది.

## రఫా నగరంపై ఇజ్రాయెల్ దాడులు ఖండిస్తూ

# వామపక్షాల సదస్సు..




విజయవాడ: పాలస్తీనా రఫా నగరం పై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా విజయవాడలో సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు సదస్సు నిర్వహించారు. ఇజ్రాయెల్ మారణకాండపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మండిపడ్డారు. అంతర్జాతీయ న్యాయస్థానం, ఐక్యరాజ్యసమితి యుద్ధం నిలిపివేయాలంటూ ఇరు దేశాలను ఆదేశించినప్పటికీ మే26, 27, 28తేదీల్లో రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రఫా నగరంలోని గుడారాలపై దాడులు చేసి వందలాది మంది ప్రాణాలు పోవడానికి కారణమయ్యారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు దుమ్మెత్తి పోశారు. ఇజ్రాయెల్ మారణకాండను మోడీ ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ మోడీ పబ్బం గడువుకుంటున్నారని మండిపడ్డారు. పాలస్తీనా పోరాటాన్ని బీజేపీ టెర్రరిజంగా చిత్రీకరిస్తోందని దుయ్యబట్టారు. శాంతి కోరే వారంతా వామపక్ష పార్టీలు చేపట్టే ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని, సోషల్ మీడియా ద్వారా దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని శ్రీనివాసరావు పిలువునిచ్చారు. ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ప్రకటించాలని, పాలస్తీనాను స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నట్లు శ్రీనివాసరావు పేర్కొన్నారు.



యుద్ధం అంటే రెండు దేశాల సైన్యం మధ్య జరగాలని, బలం, బలగం ఉందని ఏకపక్షంగా మరో దేశంపై దాడి చేయడం సబబు కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. భారత్ ప్రభుత్వం నుంచి ఇజ్రాయెల్‌కు సహకారం ఆపేయాలని డిమాండ్ చేశారు. మోడీ తీరు వల్ల అనేక దేశాల మధ్య సత్సంబంధాలు తగ్గిపోయాయని ఆరోపించారు. ఇజ్రాయెల్ మారణకాండతో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రఫా నగరంలోని శరనార్థుల శిబిరాలపై మే 26న ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో 45మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్లో ఎక్కువ శాతం మహిళలు, పిల్లలు ఉన్నారనే విషయం ప్రసార మాధ్యమాల్లో చూసి తీవ్ర కలత చెందినట్లు తెలిపారు. ఈ దాడులు, దారుణాలపై ప్రపంచ వ్యాప్తంగా స్పందన వస్తోందని.. రాష్ట్రం, దేశవ్యాప్తంగా దీనిపై చర్చ జరగాలన్నారు. ఇజ్రాయెల్‌కు భారత్ నుంచి అందుతున్న సహకారం నిలిపివేసేలా మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలువునిచ్చారు.

# వైసీపీ హింసకు పాల్పడొచ్చు



మంగళగిరి: కౌంటింగ్ కేంద్రాల్లో తెదేపా, జనసేన, భాజపా కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. జూన్ 4న ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏజెంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ప్రతి ఓటూ కీలకమేనన్న విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు.. ఆ తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని రౌండ్లు పూర్తయ్యే వరకు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నంబర్ ప్రకారం సీల్‌ను సరిచూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17–సీ ఫాం దగ్గర పెట్టుకొని పోలైన ఓట్లను, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరిచూసుకోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్‌లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్‌కు వెళ్లిన ఏజెంట్లు.. ఏ మాత్రం అనుమానం ఉన్నా ఆర్వోకు ఫిర్యాదు చేయొచ్చు. ఈ ఫిర్యాదుకు సంబంధించి ఎకనాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయాలి. అనారోగ్య కారణాలతో ఏజెంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దుఅని ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఎన్టీఆర్ ఫౌండేషన్‌కి రూ 2 కోట్లు

# భారీ విరాళం ఇచ్చిన మన్నవ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా రూ. 2 కోట్ల చెక్కుని తెదేపా నాయకుడు మన్నవ మోహన కృష్ణ సోమవారం అందజేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అనుబంధ విభాగమైన అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి నాట్స్ మాజీ అధ్యక్షుడు (యూఎస్ఏ), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ రూ. 2 కోట్ల చెక్కును విరాళంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి ఉండవల్లి నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ఎంతో మంది పేద విద్యార్థులను చదివిస్తోంది, ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు ద్వారా వేలాదిమందికి రక్తదానం చేస్తోంది, ఎన్టీఆర్ సుజల పథకంతో త్రాగు నీరు లేని ఎన్నో గ్రామాలకు త్రాగు నీరు అందిస్తుంది. ఉచిత మెడికల్ క్యాంప్ ల నిర్వహణ ఇలా పేదవారికీ అనేక సేవలు అందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ కి 2 కోట్ల రూపాయలనువిరాళంగా అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. మన్నవ మోహన కృష్ణ అమెరికాలో వున్న తెలుగు వారు కూడా అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి సహాయసహకారాలు అందిస్తే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మనం ఎంతో మంది పేదవారికి సహాయం చేసిన వాళ్ళం అవుతామని మన్నవ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎన్నారై అధ్యక్షుడు వేమూరి రవి ఎన్టీఆర్ ఫౌండేషన్(యు ఎస్ ఏ) బోర్డు చైర్మన్ గొట్టిపాటి శ్రీధర్ పాల్గొన్నారు. అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి మన్నవ మోహన కృష్ణ 2 కోట్ల రూపాయల చెక్కును అందచేసినందుకు నారా చంద్రబాబు నాయుడు మన్నవ మోహన కృష్ణ ని అభినందించారు.

## తాజ్ ఎక్స్‌ప్రెస్ ప్యాసింజర్

# రైల్లో చెలరేగిన మంటలు



ఢిల్లీ: తాజ్ ఎక్స్‌ప్రెస్ప్యాసింజర్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన తుగ్లకాబాద్–ఓక్లా మధ్య జరిగింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని ఢిల్లీ ఉత్తర రైల్వే అధికారులు వెల్లడించారు. 12280 నంబరు గల తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైనట్లు వారు తెలిపారు. సాయంత్రం 4:30గంటలకు సమయంలో ప్రమాదం జరిగినట్లు తమకు ఫోన్ కాల్ వచ్చినట్లు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారి తెలిపారు. 8ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పేరు మార్పుకు

# ముద్రగడ రెడీనా?

● నటుడు పృథ్వీరాజ్ వ్యంగ్య వ్యాఖ్యలు ● పిఠాపురం గెలుపు మాదే ● పవన్ మెజార్టీ ఎంతనే ఇప్పుడు హాట్ హాట్ చర్చ



పిఠాపురం : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్న నియోజకవర్గంపై అందరి దృష్టిపడింది. పవన్ గెలువు ఖాయమని సంకేతాలు చెబుతున్నాయి. కానీ మెజార్టీ ఎంతన్న దానిపై హాట్ హాట్‌గా చర్చ సాగుతోంది. తాజాగా పిఠాపురంలో పవన్ కల్యాణ్ మెజార్టీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు నటుడు పృథ్వీరాజ్. దాదాపు లక్ష మెజార్టీతో జనసేనాని గెలుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని తాను ముందే చెబుతున్నానని, ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిందేమీ లేదన్నారు. కూటమి 136 సీట్లు, 21 ఎంపీ సీట్లు గెలుస్తున్నారని వ్యాఖ్యానించారు. దీంతో జనసేన అభిమానులు ఫుల్‌ఖుషీ అవుతున్నారు. ఇదిలావుండగా పవన్ గెలువు ఖాయం కావడంతో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం రెడీగా ఉన్నారా అంటూ పవన్ అభిమానులు ప్రశ్నించారు. పిఠాపురం నుంచి పవన్ గెలిస్తే తన పేరును మార్చుకుంటానని ఓపెన్ ఛాలెంజ్ చేశారాయన. అన్నమాటకు కట్టుబడి ఉంటారా? రాజకీయాల్లో ఆరోపణలు సహజమేనని ఆయన సరిపెట్టుకుంటారా, లేక అన్నమాట ప్రకారం నిలబడి పేరు మార్చుకుంటారా అని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు జనసేన అభిమానులు. ఇదిలావుండగా కాసేపట్లో పవన్‌కల్యాణ్ అమరావతికి రానున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సమయం కొద్ది గంటలు మాత్రమే ఉన్నాయి. మంగళవారం పార్టీ కార్యాలయంలోనే జనసేనాని ఉండనున్నారు. నాగబాబు ఇప్పటికే పిఠాపురం చేరుకున్నారు. ఇంకోవైపు పిఠాపురం నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సెంట్రల్ పారా మిలటరీ ఫోర్స్, రబ్బరు బుల్లెట్ పార్టీలు రంగంలోకి దిగాయి. నియోజకవర్గంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఐదంచెల భద్రతను పెంచారు పోలీసులు. అంతేకాదు ప్రత్యేకంగా ఎస్పీ స్థాయి అధికారిని నియమించింది ఈసీ.



- ప్రమాణ స్వీకార వేదిక వద్ద భారీ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష
- కొత్త ప్రధానమంత్రి సెక్యూరిటీపైనా ఏజెన్సీలు దృష్టి సారింపు

# ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు షురూ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మంగళవారంనాడు వెలువడనున్న నేపథ్యంలో కొత్త ప్రధానమంత్రి ప్రమాణ స్వీకార వేదిక వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై సెక్యూరిటీ ఏజెన్సీలు దృష్టి సారిస్తున్నాయి. ఈ వారాంతంలోనే ప్రమాణస్వీకార కార్యక్రమం ఉండొచ్చని చెబుతున్నారు.
రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం..
సెక్యూరిటీ సన్నాహాలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు, కేంద్ర భద్రతా ఏజెన్సీలు సమావేశమైనట్టు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో భాగంగా బహుళ అంచెల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై భద్రతా ఏజెన్సీలు ప్లాన్ చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం ఉంటుందని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ప్రమాణస్వీకార వేదికలో మార్పు ఉంటే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ప్రధాని ప్రమాణస్వీకారం జూన్ 9 లేదా 10వ తేదీలో ఉండొచ్చని మరో అధికారి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 12 మంది విదేశీ ప్రముఖులు సహా 10,000 మంది ప్రజలు ఈ వేడుకలో పాల్గొంటారని తెలుస్తోంది.




# తాడిపత్రిలో పోలీసుల హై అలర్ట్

- తేడా వస్తే చచ్చేదాక స్టేషన్ల చుట్టూ తిరగాల్సిందే
- అన్ని పార్టీల నేతలకు అధికారుల హెచ్చరిక!
- ఫలితాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం
- ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- జిల్లాను అష్ట దిగ్బంధనం చేసిన పోలీసులు

తాడిపత్రి : రాయలసీమలో భాగమైన ఉమ్మడి అనంతపురం రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడ ఎక్కువ శాతం రాజకీయ పగలు, ప్రతీకారలతోనే జీవిస్తుంటారు. ఎన్నికలు వస్తే చాలు అనంతపురం రణరంగంగా మారుతుంది. పెనుగొండ, ధర్మవరం, రాప్తాడు, తాడిపత్రిలో ఈ తరహా రాజకీయం ఎక్కువగా ఉంటుంది. తాజా ఎన్నికల్లో సైతం అనంతపురం జిల్లా తాడిపత్రి జాతీయ స్థాయిలో చర్చకు కారణమైంది. జేసీ, పెద్దారెడ్డి వర్గాల ఘర్షణ అనంతపురం జిల్లాను మరో సారి ఉలిక్కిపడేలా చేసింది. ఎన్నికల ఫలితాలు మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా రాజకీయం మరోసారి వేడెక్కింది.

**పకడ్బందీ చర్యలు**

ఎన్నికల ఫలితాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. పోలింగ్ రోజు, ఆ తర్వాత తాడిపత్రి, ఇతర ప్రాంతాల్లో అల్లర్లు, గొడవలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లెక్కింపు రోజు, ఆ తర్వాత ఎక్కడా ఏ అవాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా పోలీసులు జిల్లాను అష్ట దిగ్బంధనం చేశారు. ఓట్ల లెక్కింపు సజావుగా, పారదర్శకంగా జరపడానికి కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ గౌతమి శాలి సంయుక్త కార్యాచరణతో సన్నాహాలు చేపట్టారు.

**జిల్లా వ్యాప్తంగా 315 ప్రాంతాలపై నిఘా**

జిల్లా వ్యాప్తంగా 315 సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచారు. ప్రతి నియోజకర్గ పరిధిలో ఒక డ్రోన్ తిరగనుంది. ఎక్కడికక్కడ వీడియోలను చిత్రీకరించనున్నారు. అలాగే అనంతపురం సిటీలో 275 అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎవరు గొడవలు చేసినా క్షణాల్లో అక్కడ వాలిపోయేలా పోలీసులు ఏర్పాటు చేశారు. ఫలితాల సందర్భంగా ఎవరైనా అల్లర్లు, హింస, ఆస్తుల ధ్వంసానికి పాల్పడితే నిర్దాక్షిణ్యంగా కేసులు నమోదు చేసి జైళ్లకు పంపాలని నిర్ణయించారు. బెయిల్ వచ్చినా చచ్చే వరకు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగేలా నిర్దేశిత సెక్షన్లు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**తాడిపత్రిలో అదనపు భద్రత**

పోలింగ్ సందర్భంగా తాడిపత్రిలో హింసా కాండ చెలరేగింది. వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిలో పోలీసులు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడం వివాదాస్పదంగా మారింది. అలాగే వైసీపీ, టీడీపీ వర్గాలు పరస్పర దాడులకు దిగాయి. ఆయా పార్టీల కార్యకర్తలు, నేతలు రోడ్లపైకి వచ్చి రాళ్లు రువ్వుకున్నారు. పోటా పోటీగా క్రాకర్స్ కాలుస్తూ హంగామా సృష్టించారు. ఈ క్రమంలో జేసీ, పెద్దారెడ్డిని రాష్ట్రం దాటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా కౌంటింగ్ సందర్భంగా నియోజకవర్గంలో మరోసారి అల్లర్లు జరుగుతాయనే సమాచారంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. నియోజకవర్గం వ్యాప్తంగా అదనపు బలగాలను మోహరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

**బయట వ్యక్తులకు నో పర్మిషన్**

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈనెల 4వ తేదీన నగరంలోకి బయటి వ్యక్తులు ఎవరూ ప్రవేశించడానికి అనుమతి లేదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు సోమవారం రాత్రి నగరానికి రావాలని సూచించారు. లాడ్జీలు, హోటళ్లు, కమ్యూనిటీ హాళ్లు, షాదీ ఖానాలు, కల్యాణ మండపాలను పరిశీలించే బాధ్యతలను వీఆర్‌ఓలకు అప్పగించారు. ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ.. జిల్లాలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎక్కడా గొడవలు



జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కౌంటింగ్ రోజు ఎవరైనా అల్లర్లు గొడవలు సృష్టిస్తే మాత్రం రౌడీషీట్ ఓపెన్ చేసి లోపల వేస్తానని హెచ్చరించారు.

**జేఎన్టీయూలో ఓట్ల లెక్కింపు**

అనంత జేఎన్‌టీయూలో మంగళవారం ఓట్ల లెక్కింపు జరగనుంది. కలెక్టర్ వినోద్‌కుమార్ సారథ్యంలో ఇప్పటికే ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇనుప బారికేడ్లు, సీసీ కెమెరాలు, ఫర్నీచర్, టేబుళ్లు, గ్యాలరీలు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎం ఓట్ల లెక్కింపుపై సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. అనంత లోక్‌సభ పరిధిలో 8 కేంద్రాల్లో 2236 ఈవీఎంలను లెక్కించాలి. అలాగే అసెంబ్లీ వారీగా లెక్కింపు జరగనుంది. ఈ మేరకు కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గానికి మాత్రమే 18 టేబుళ్ల ఏర్పాటు చేసి 15 రౌండ్లల్లో లెక్కింపు పూర్తి చేయనున్నారు. ఇతర అన్ని నియోజకవర్గాల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు.

# పిన్నెల్లికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆగ్రహం
- నంబూరి శేషగిరిరావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ
- ముందస్తు బెయిల్ ఇవ్వటం సరికాదని వాదనలు
- ఏకీభవించిన సుప్రీం ధర్మాసనం
- కౌంటింగ్ కేంద్రాలు, ఆ పరిసరాలకు పోవద్దని పిన్నెల్లికి ఆదేశం
- తదుపరి విచారణలో వివరాలు పొందుపరచాలని ఆదేశాలు



న్యూఢిల్లీ : మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. పిన్నెల్లిపై అత్యున్నత న్యాయస్థానం ఆంక్షలు విధించింది. మాచర్ల లోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసంపై టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేయాలని నంబూరి పిటిషన్లు వేశారు.తాజాగా ఆ పిటిషన్లపై విచారణ చేసిన సుప్రీంకోర్టు.. రేపు కౌంటింగ్ కేంద్రానికి వెళ్లొద్దని ఆదేశించింది. కౌంటింగ్ పరిసర ప్రాంతాల్లో కూడా ఉండొద్దని ఆదేశాల్లో పేర్కొంది. ఈవీఎం ధ్వంసం కేసుతో పాటు మరో మూడు కేసుల్లో పిన్నెల్లి హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో జూన్ 6వ తేదీ వరకూ పిన్నెల్లిని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలివ్వడాన్ని సుప్రీం ధర్మాసనం తప్పుబట్టింది. పిన్నెల్లి కేసులో హైకోర్టు తీర్పు.. న్యాయాన్ని అపహాస్యం చేసేలా ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీనిపై హైకోర్టు జూన్ 6న సమగ్ర విచారణ జరిపి కేసును ముగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

మే 13న ఏపీలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అక్కడక్కడా ఘర్షణలు జరిగాయి. మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం ను ధ్వంసం చేసిన వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈవీఎం ధ్వంసం, ప్రశ్నించిన మహిళను దుర్భాషలాడటం, పోలింగ్ జరిగిన మర్నాడు కారంపూడిలో జరిగిన మరో ఘటన, సీఐ టీపీ నారాయణస్వామిపై దాడి.. ఇలా నాలుగు కేసుల్లో 10 సెక్షన్ల కేసులు నమోదయ్యాయి. ఈ నాలుగు కేసుల్లోనూ పిన్నెల్లిని అరెస్ట్ చేయతుండా హైకోర్టు ముందస్తు, మధ్యంతర బెయిల్స్ మంజూరు చేసింది. జూన్ 6వ తేదీ వరకూ పిన్నెల్లిని అరెస్ట్ చేయవద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది.

అప్పటి వరకూ మీడియాతో మాట్లాడవద్దని, నరసరావుపేట దాటి వెళ్లొద్దని, ప్రతిరోజూ ఎస్పీ ఎదుట హాజరై, ఎక్కడ ఉంటారో సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసిన వీడియో బయటికొచ్చినప్పటి నుంచి ఆయన ఎక్కడా కనిపించలేదు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరారవుతున్నారన్న సమాచారంతో.. ఆయన్ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు వెంబడించారు. సంగారెడ్డి వద్ద కార్లను వదిలి వెళ్లిన పిన్నెల్లి.. ఆ తర్వాత హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసి.. అరెస్ట్ అవ్వకుండా బెయిల్ ను పొందారు. జూన్ 6 విచారణ తర్వాత పిన్నెల్లి అరెస్ట్ అవుతారా ? సుప్రీంకోర్టు వేసిన మొట్టికాయలతో హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

# ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు

- సీఎం జగన్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నిప్పులు
- ఎన్నికల నోఫికేషన్ తర్వాతే రూ.25 వేల కోట్ల అప్పులు

అమరావతి: సీఎం జగన్ మోహన్ రెడ్డి పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల నోఫికేషన్ తర్వాతే సీఎం జగన్ రానున్న రూ.4వేల కోట్లతో కలిపి దాదావు రూ.25వేల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. 66సంవత్సరాల రాష్ట్ర చరిత్రలో 18మంది సీఎంలు రూ.3,62,375 కోట్ల అప్పు చేస్తే జగన్ రెడ్డి ఒక్కడే ఐదేళ్ల పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేసి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని మండిపడ్డారు.

బినామీ, ఇష్టమైన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడానికి, కమీషన్లకు కక్కుర్తిపడే పరిమితికి మించి అప్పులు చేశారని వర్ల రామయ్య ఆరోపించారు. ఎన్నికల నోఫికేషన్ తర్వాత కూడా దాదావు రూ.25వేల కోట్ల అప్పులు చేశారని, దీంతో జూన్ 1 నాటికి కేంద్ర ప్రభుత్వ ఎఫ్‌ఆర్బీఎమ్ పరిమితి దాటిపోయిందన్నారు. ఎన్నికల ప్రకటన తర్వాత తెచ్చిన రూ.21వేల కోట్ల ఎవరికి ఇచ్చారో సీఎం జగన్ శ్వేతపత్రం విడుదల చేయగలరా?, ఆ ధైర్యం మీకు ఉందా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నచ్చిన కాంట్రాక్టర్లకు చెల్లించి కమీషన్లు దండుకునేందుకే విపరీతంగా అప్పులు చేశారని ధ్వజమెత్తారు. మంగళవారం ఉదయం 10గంటల కల్లా ఎవరి ప్రభుత్వం(టీడీపీ ప్రభుత్వం) వస్తుందో తెలిసిపోతుందని, అప్పుగా రానున్న రూ.4వేల కోట్లు ప్రజా సంక్షేమానికి ఎలా ఖర్చు పెట్టాలో ఆ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు.

నాలుగు వేల కోట్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడానికి వీల్లేదని.. కాంట్రాక్టర్లకు చెల్లిస్తే సీఎస్ జవహర్ రెడ్డే బాధ్యుడు అవుతారన్నారు. భూవివాదాలు సహా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డికి సీఎస్‌గా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. మంగళవారం ఉదయం 10.30కల్లా ఆయన తన పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవడం మేలని సలహా ఇచ్చారు. ఇంత చెప్పినా మీరు నిధులను కాంట్రాక్టర్లకు చెల్లిస్తే కమీషన్ల కోసం ఇచ్చినట్లు భావిస్తామన్నారు. చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ పెట్టి సమస్యలు పరిష్కరిస్తే.. మీరు ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్తారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇప్పటివరకు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని



తిరుగుతున్న జగన్.. ఇకపై కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకోలేరన్నారు. సజ్జల, పేర్ని నాని కదలికలు, వారి ఫోన్లపై డీజీపీ నిఘా పెట్టాలని కోరారు వర్ల రామయ్య. జూన్ 4న కౌంటింగ్ సక్రమంగా జరగకుండా అల్లర్లు సృష్టించాలని వారిద్దరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అల్లర్లకు తాడేపల్లిలో ఏ ప్రణాళికలు రచిస్తున్నారో తెలియదని, పోలీసులు దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీతారామాంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, మాజీ డీజీపీ కొల్లి రాజేందన్రాథ్ రెడ్డిల కదలికలపైనా ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ నిఘాపెట్టాలని డిమాండ్ చేశారు.



మంగళగిరి : పోలింగ్ తర్వాత తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబుకు సీనియర్ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో విజయం ఖాయమనే అంచనాలతో అధినేతను చూడగానే అభ్యర్థులు సీఎం, సీఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పోలింగ్ ముగిసిన తర్వాత చంద్రబాబు మొదటి సారి పార్టీ కార్యాలయానికి వచ్చారు. దీంతో టీడీపీ పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద చంద్రబాబుకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఎగ్జిట్ పోల్స్


# ఇప్పుడే సంబరాలు వద్దు

- ఇంకా సమయం ఉంది ఆగండి
- కేడర్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు సూచనలు

ఫలితాలు కూటమికి అనుకూలంగా రావడంతో చంద్రబాబుకు ముందస్తు అభినందనలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ భవన్‌కు తరలివచ్చారు. సీఎం, సీఎం అనే నినాదాలతో ఎన్టీఆర్ భవన్ మార్మోగింది.సంబరాలకు రేపటి వరకు శక్తిని కూడగట్టుకుని ఉండాలని టీడీపీ శ్రేణులకు చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో తన పర్యటనలను కోఆర్డినేట్ చేసిన బృందం సభ్యుల్ని చంద్రబాబు అభినందించారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారాన్నిపెందుర్తి వెంకటేష్, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు పరుచూరి కృష్ణ, రవియాదవ్ తో పాటు పలువురు కోఆర్డినేట్ చేశారు. ప్రచారంలో భాగంగా రోజుకు 3 నుంచి 5 కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనేలా సమన్వయం చేశారు. అయితే వారు బాగా పనిచేశారంటూ చంద్రబాబు వారిని అభినందించారు.

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయం సాధిస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల కార్యకర్తలు బాగా కష్టపడ్డారని తెలిపారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు.

అనంతరం సైకిల్ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కే ప్రతి ఒక్కరికీ చంద్రబాబు ప్రపంచ సైకిల్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగతంగానూ, సమాజానికీ మేలు చేసే ఉత్తమ వ్యాయామం సైకిల్ నడపడం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ వాడాలని పిలుపునిచ్చారు.



## వైసీపీకి ఝలక్



న్యూఢిల్లీ : ఏపీలో ఎన్నికల కౌంటింగ్ వేళ అధికార వైసీపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది సుప్రీంకోర్టు. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులపై వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు, ఆ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించి ఫాం-13ఏ పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చింది. ముఖ్యంగా వ్యక్తి పేరు, హోదా, అధికారిక ముద్ర లేకపోయినా ఓట్లు చెల్లు బాటు అవుతాయన్నది అందులోని సారాంశం.ఆయా ఉత్తర్వులపై అధికార వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేయాలని అందులో వైసీపీ ప్రస్తావించింది. ఈ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టంగా వెల్లడించింది.ఇదే అంశానికి సంబందించి సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు విశాఖ తూర్పు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు. దీనిపై న్యాయస్థానం ఏదైనా ఉత్తర్వులు జారీ చేసే ముందు తన వాదనలు కూడా వినాలని అందులో పేర్కొన్నారు.

## 123 సీట్లలో వైసీపీ గెలుస్తుంది



సత్యసాయిజిల్లా: కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానందస్వామి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై కీలక కామెంట్స్ చేశారు. ఏపీలో వైఎస్ఆర్ సీపీ 123 సీట్లు గెలుస్తుందని చెప్పారు. వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏపీకి మరోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. హిందూపురం నియోజకవర్గంలోనూ వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగరబోతోందన్నారు. నిబద్ధత గల వ్యక్తి ఆరా మస్తాన్ ఎగ్జిట్‌పోల్ ఫలితాల్లో చెప్పినట్లుగా ఏపీలో వైఎస్ఆర్‌సీపీ మరోసారి పగ్గాలు చేపడుతుందన్నారు. ప్రధానిగా మోదీ మూడోసారి, ఏపీలో సీఎంగా వైఎస్‌జగన్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని స్పష్టం చేశారు

## తొలి ఫలితం, చివరి ఫలితాలు అక్కడే




అమరావతి.. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు మంగళవారం ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటించనుంది ఈసీ. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారు. అది పూర్తయ్యేలోపే రెగ్యూలర్ ఓట్ల లెక్కింపు చేపడతామని ఎన్నికల అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో మరో ఏజెంట్‌కు నియమించుకునేందుకు రాజకీయ పార్టీలకు ఈసీ అనుమతి ఇచ్చింది. రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ దగ్గర మరో ఏజెంట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఏపీలో మొత్తం 3.33 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోగా, 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. పార్లమెంటు స్థానాలకు 2,443 ఈవీఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు సీఈవో ముకేష్ కుమార్ మీనా తెలిపారు. అసెంబ్లీ స్థానాలకు 2,446 ఈవీఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుల్స్ ఈసీ సిద్ధం చేసింది. ఓవరాల్‌గా కౌంటింగ్ కోసం 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశారు.ఏపీలో పార్లమెంట్ స్థానాల్లో అమలాపురం ఫలితాలు ఆలస్యం కానుండగా.. తొలి ఫలితం రాజమహేంద్రవరం, నరసాపురంలలో వస్తుంది. పార్లమెంట్ విషయానికొస్తే అమలాపురంలో అత్యధికంగా 27 రౌండ్స్ కౌంటింగ్ జరుగనున్నందున అక్కడ దాదావు 9 నుంచి 10 గంటలపాటు ఓట్ల లెక్కింపు జరగనుంది. నరసాపురం, రాజమండ్రలలో కేవలం 13 రౌండ్లలో దాదావు 5 నుంచి 6 గంటల్లో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. ఏపీలో భీమిలి, పాణ్యంలలో అత్యధిక రౌండ్లు అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే భీమిలి, పాణ్యంలలో ఫలితాలు ఆలస్యం కానుండగా, కొవ్వూరు, నరసాపురంలో త్వరగా తొలి ఫలితం వచ్చే అవకాశం ఉంది. పాణ్యం, భీమిలీలలో అత్యధికంగా 26 రౌండ్లలో కౌంటింగ్ జరగనుండగా.. దాదావు 9 నుంచి 10 గంటలలో లెక్కింపు పూర్తవుతుంది. అత్యల్పంగా నరసాపురం, కొవ్వూరులో అత్యల్పంగా 13 రౌండ్స్ ఉండగా, దాదావు 5 గంటల్లోనే తొలి ఫలితం రానుందని సీఈవో ముకేష్ కుమార్ మీనా తెలిపారు.

## మీ పోరాటం మరువలేను



తాడేపల్లి: ఏపీలో జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రేపు(మంగళవారం) జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సందేశాన్ని పంపారు. ఈ మేరకుఎక్స్ వేదికగా సీఎం జగన్ ట్వీట్ చేశారు. ఈ ఎన్నికల్లో మన పార్టీ కార్యకర్తలందరూ గొప్ప పోరాట స్ఫూర్తిని చాటారు. రేపు జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలో కూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలు మనకు వేసిన ప్రతి ఓటునూ మన పార్టీ ఖాతాలోకి వచ్చేలా అప్రమత్తంగా వ్యవహరించి మన పార్టీకి అఖండ విజయాన్ని చేకూరుస్తారని ఆశిస్తున్నాను అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

**సర్కిల్-2, ఉప్పల్**

**టెండర్ నోటీసు నిట్ నెం.01/EEC-2/UPL/GHMC/2024-25,** **తేదీ: 01-06-2024**

**పని పేరు:** 3 పనుల కోసం "వార్డ్ నెం.7, చిల్కానగర్, ఉప్పల్ సర్కిల్-2, GHMCలోని బ్యాంక్ కాలనీలోని దర్గా కాంపౌండ్ వాల్ కూల్చివేత మరియు పునర్నిర్మాణం ద్వారా బ్లైండ్ స్పాట్‌ను నివారించడానికి రహదారిని తిరిగి అమర్చడం. ఇం.నెం.2-18-114 ఇందిరావార్డు నెం.7, చిల్కానగర్, ఉప్పల్ సర్కిల్-2, GHMC." సమీపంలో దెబ్బతిన్న సిసి రోడ్డుకు మరమ్మతులు. **అంచనా వ్యయం : 62.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 12-06-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ ఎల్. నరేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-2, ఉప్పల్, GHMC**

**DIPR.RO.No.117-PP/CL/Advt/1/2024-25 , Dt : 03-06-2024**

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

**ఎల్.బి.నగర్ సర్కిల్ - 4, సంక్షిప్త టెండరు ప్రకటన**

**నిట్ నెం.02/EEC-4/LBNR/GHMC/2024-25,** **తేదీ: 01-06-2024**

**పని పేరు:** మెయింటెనెన్స్ పనుల సంఖ్య 2. **అంచనా వ్యయం : రూ.13.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 03-06-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 06-06-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ డి. కోటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్ - 4, GHMC, సెల్: 9989094468. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, GHMC**

**DIPR.RO.No.120-PP/CL/Advt/1/2024-25 , Dt : 03-06-2024**

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 జూన్ 2024


# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచవ్యాప్తంగా బాలలకు కొన్ని నిర్దిష్టమైన హక్కులు ఉన్నాయి. లేత చిన్నారుల స్వేచ్ఛ మరియు హక్కులను కాలరాస్తూ మానసిక, శారీరక, లైంగిక, హింసాత్మగ, భావోద్వేగ దురాక్రమణలకు వ్యతిరేకంగా ఐరాస ప్రతి ఏటా 04 జూన్ రోజున అంతర్జాతీయ దురాక్రమణ బాధిత బాలల దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్) నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో బాలల స్వేచ్ఛ మరియు హక్కులకు భంగం కలిగిస్తూ, అమాయక బాలల మనసుల్ని తీవ్రంగా గాయపరచడం జరుగుతున్నదని గమనించిన ఐరాస, ఈ సమస్యలకు తగు సమాధానాలు వెతకడం జరుగుతున్నది. 19 ఆగష్టు 1982న జరిగిన ఐరాస అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధ దూకుడుతనానికి పాలస్టీనియన్, లెబనీస్ అమాయక

## చిన్నారులపై వేధింపులు అమానవీయం !

బాలలు మానసిక, శారీరక మరియు భావోద్వేగ సంఘర్షణలకు లోనైనారని గుర్తించి, ప్రతి ఏటా 04 జూన్ రోజున ఈ దినాన్ని పాటించాలని నిర్ణయించారు. నేడు కొనసాగుతున్న ఇజ్రాయిల్ – హమాస్, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాలతో వేల బాలలు చనిపోవడం, నిరాశ్రయులు కావడం, దుర్భర పరిస్థితుల్లో బతుకులు ఈడ్చడం కొనసాగుతోంది.

యుద్ధాల్లో పిల్లలను చేర్చుకొనడం, లైంగిక వేదింపులు, బాలల అపహరణాలు, పాఠశాలలు / ఆసుపత్రుల వేదింపులు మరియు అమానవీయ చర్యలు లాంటి దురాక్రమణలు పిల్లల శారీరక మానసిక స్థితులపై చెరపలేని అపార వేదనలను మిగులుస్తున్నాయి. బాలల హక్కులను హరించడం అంటేనే భవిష్యత్ పౌరులను అణచి వేసినట్లుగా, భావి ప్రపంచ పౌరులను ప్రభావితం చేసినట్లుగా భావించాలి. యుద్ధాలు, స్థానిక సంఘర్షణలు లాంటివి ప్రపంచంలో ఏ మూలన జరిగినా బాలల హక్కులకు వ్యతిరేకంగా దురాక్రమణలకు లోనుకావడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల బాలలు దురాక్రమణలకు గురి అవుతున్నారని, వీరిలో 50 మిలియన్ల పిల్లలు ఇండ్లకు దూరంగా అనాధలుగా మారి పోయి పలు హింసాత్మక ఘటనల్ని అనుభవిస్తున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. వివిధ దేశాల్లో దాదావు 200 మిలియన్ల పిల్లలు లైంగిక వేదింపులకు గురికావడం జరుగుతున్నది. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, చైనా, అర్జెంటీన, రష్యా, నైజీరియా మరియు ఇండోనేషియా దేశాల్లో బాలల హక్కులకు విఘాతం అధికంగా కలుగుతున్నదని, పిల్లలకు కనీస భద్రత కరువైందని తేలింది. ఐరాస సమగ్రాభివృాఎద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 వరకు పిల్లలపై జరిగే దుర్వినియోగ క్రియలు, దోపిడి, అక్రమ రవాణ, లైంగిక వేదింపులు లాంటి అంశాలకు చరమగీతం పాడాలని ఐరాస నిర్ణయించింది. వివిధ రకాలైన దురాక్రమణలకు గురైన బాలలను పరిరక్షించే సంస్థలకు ప్రోత్సాహాన్నివ్వడం, అభాగ్య బాలల్ని అక్కున చేర్చుకోవడం, బాలల హక్కుల పరిరక్షణ సంస్థలకు ఆర్థిక చేయూత ఇవ్వడం, పిల్లల పట్ల జరిగే హింసాత్మక ఘటనలను వ్యతిరేకించడం, అనాథ పిల్లలకు ఆశ్రమం ఇవ్వడం లాంటి కార్యక్రమాలను ఈ రోజున చర్చించడం మరియు చేయూతనివ్వడం జరుగుతుంది. బాలలు అభాగ్య బలహీన బాధితులు కాదని, వారి సమగ్ర ఎదుగుదలకు ప్రేమ మరియు సంరక్షణ అవసరమని తెలుసుకోవాలి. స్వార్థ బుద్ధికి పరాకాష్ట బాలల హక్కులను ఉల్లంఘించడమే అని గుర్తుంచుకోవాలి. పిల్లలపై దురాక్రమణ ఘోర నేరమని గమనించాలి. శరీర గాయాలు కాలంతో మానవచ్చు, కాని మనసులపై పడిన గాయాలు బయటకు కనిపించకుండా దాగి ఉంటూ వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తాయని తెలుసుకోవాలి. బాలల హక్కులను హరించరాదని, అలాంటి ఘటనలు జరిగితే ప్రతిఘటించాలనే కనీస బాధ్యతగల పౌరులుగా ప్రవర్తిద్దాం. బాలల్ని భావి విశ్వ పౌరులుగా సంరక్షించుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రతిపక్షాల మదిలో కౌంటింగ్ కాక రేపుతుందా?

● ఎన్నికల సంఘం పైనే అనుమానం ● ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమని ఆరోపణలు
● ఎగ్జిట్ పోల్ ప్రకటనలపై సర్వత్రా ఆందోళనలు ● పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు సంగతేంటని నిలదీతలు
● ఎన్నికల తీరుపై విస్మయం చెందుతున్న పౌరసంఘాలు

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో, 9391618181**

రష్యా మాజీ పాలకుడు జోసెఫ్ స్టాలిన్ ఎన్నికల గురించి ఎప్పుడు ఒక మాట చెప్పేవారు. అది ఇప్పుడు సరిగ్గా ఢిల్లీకి సరిపోతుంది. ఆయన ఎమన్నారంటే ఓటు వేసిన వారు ఏమి నిర్ణయించరు. ఓట్లను లెక్కించే వారే ప్రతిదీ నిర్ణయిస్తారు ఏదో ఒక విధంగా.. ఇది నేటికీ రష్యాలో జరుగుతున్న వాస్తవం. అక్కడి ఎన్నికలు ఎలా జరుగుతున్నాయో దీని ద్వారా అర్థం చేసుకోవచ్చు. కౌంటింగ్ దగ్గర పడుతున్న కొలది ఇక్కడ కూడా హృాఎదయాలన్నీ బరువువెక్కుతున్నాయి. ఎందుకో మీకు తెలుసు..ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగిసిన ఏడు దశల ఎన్నికల ద్వారా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లలో (ఈవీఎంలు) పదిలక్షల ఓట్లను ట్యాంపరింగ్ జరిపి పోలయ్యే అవకాశం ఉందని ప్రతిపక్ష ఇండి కూటమి భయపడుతోంది.కానీ భారతదేశం రష్యా కాదు.. రష్యా కూడా భారత్ కాదు. దేశంలో బహుళ పార్టీ ప్రజాస్వామ్యం ఉంది. దీని మూలాలు చాలా లోతైనవి. ఇది దశాబ్దాల సామూహిక పోరాటం నుంచి ఉద్భవించింది. దాదావు 200 సంవత్సరాల వలస పాలనలో భారతీయులు అనేక హింసలకు గురైయ్యారు. దీనిపై పోరాటాలు చేసి 1947లో భారత్ స్వతంత్ర్యం సాధించుకుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో మినహా అన్ని సమయాల్లో దేశంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి శాసనసభలకు, లోక్ సభకు ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ఎమర్జెన్సీ ప్రజలు సమర్థిస్తున్నారని భావించిన ఇందిరా గాంధీని ప్రజల్లో ఎన్నికల్లో ఓడించారు. 1977 నాటి ఎన్నికల్లో పోటీ చేసిన విపక్షాలు అప్పట్లో ఇందిరాగాంధీ బ్యాలెట్ పత్రాలను మారుస్తుందనే అనుమాన పడ్డాయి. ఇప్పుడేలా ఈవీఎంలను బీజేపీ మారుస్తుందనే అనుమానంతో ఇండి కూటమి నేతలు ఉన్నారో .. అచ్చు అలాగే.. అప్పట్లో రాయ్ బరేలీలో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీపై పోటీ చేసిన రాజ్ నారాయణ్ పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులు ఉంచిన చోట కాపలా ఉన్న బృాఎందంలో తాను కూడా వ్యక్తిగతంగా చేరారు. ఆ ఎన్నికల్లో రాజ్ నారాయణ్ గెలిచారు. నలభై ఏడేళ్లు గడచిపోయినా ఎన్నికల గణన సిబ్బంది, ఉన్నతాధికారులు ప్రజల తీర్పును మారుస్తారనే భయం 1977లో లాగే 2024లో కూడా ఇప్పటికి ప్రతిపక్ష పార్టీల మదిలో ఉంది.దీనిపై చర్చించేందుకు కాంగ్రెస్ అగ్రనేతల కోర్ గ్రూప్ మే 31, శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. వారు జూన్ 2, ఆదివారం నాడు మళ్లీ సమావేశమయ్యారు. అనంతరం కూటమి నాయకులంతా కలిసి ఎన్నికల సంఘాన్ని కలిశారు. జూన్ 4 న దేశ వ్యాప్తంగా జరిగే కౌంటింగ్ పై నిఘా ఉంచాలని వారు తమ అభ్యర్థులకు సూచించారు. ఇండి కూటమికి 295 కంటే ఎక్కువ లోక్సభ స్థానాలు వస్తాయని, తద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. అయితే ప్రజా సంఘాలు ఎన్నికల కౌంటింగ్ పై సందేహాలు లెవనెత్తుతున్నాయి. ఈ బృా ఎందాలు మే 31న భెంగళూర్, ఢిల్లీలో సమావేశమయ్యాయి. 225-250 లోక్సభ నియోజకవర్గాల్లో ఈవీఎంల నిల్వ, ఓట్ల లెక్కింపుపై నిఘా ఉంచేందుకు వారు పౌరుల విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు.అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు న్యాయమైన కౌంటింగ్ ప్రక్రియను ఎలా నిర్వహించగలరో వారికి మార్గనిర్దేశం చేసేందుకు కమిటీ ప్రయత్నించింది. రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ అభ్యర్థులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ఈవిఎం నంబర్లు, తేదీ, సమయం ఓట్లను సరిగ్గా నమోదు చేయడానికి ఒక ఫారమ్ను విడుదల చేశారు, వీటిని ఈసీ అభ్యర్థులకు ఇచ్చిన ఫారం 17-సితో సరిపోల్చాలని సూచించారు.లాయర్లు, మాజీ బ్యూరోక్రాట్లు, రిటైర్డ్ జడ్జీలు, మేధావులు, విద్యార్థి, యువజన సంఘాల సభ్యులు, రైతు నాయకులు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ పార్టీల కార్యకర్తలు, ఈసీని జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు.ఏప్రిల్ 19న మొదటి రౌండ్ పోలింగ్ జరిగిన 11 రోజుల తర్వాత, మే 26న జరిగిన రెండో దశ తర్వాత కూడా పోలైన ఓట్ల శాతాన్ని ఈసీ పెంచిందని ప్రజాసంఘాలు ఆరోపించాయి. మే 28న ఢిల్లీలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో పాల్గొన్న వారిలో మాజీ ఐఏఎస్ అధికారి ఎంజీ దేవసహాయం కూడా ఉన్నారు. మరుసటి రోజు ప్రచురించబడిన ఒక ఇంటర్వ్యూలో, ఆయన ఇలా అన్నాడు: ఓటింగ్ పూర్తయిన తర్వాత వారు ఓటింగ్ శాతాన్ని మారుస్తున్నారు. అది కూడా 5-6 శాతం ఓట్లతో, ఇది స్పష్టమైన తారుమారు. విజయ మార్జిన్ గరిష్టంగా 0.5 శాతం, ఇక్కడ ఈసీ ఓట్ల గణనను 5-6 శాతం మారుస్తోంది.

మే 28న ఢిల్లీలో జరిగిన సివిల్ సొసైటీ నెట్వర్క్ సమావేశం ఇతర విషయాలతోపాటు ఒక తీర్మానాన్ని ఆమోదించింది, గణన ప్రక్రియలో అవకతవకలు, ఆ తర్వాత జరిగే పరివర్తన కాలంపై మేము తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాము. ఓట్ల లెక్కింపు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగాలి లేకపోతే దేశం ఈ పాలనా విధానాలకు విరుద్ధం అవుతుందని దేశంలోని ఓటర్ల తరవున మేము చెబుతున్నాం.భారత రిపబ్లిక్ చరిత్రలో ఏ సమయంలోనూ ప్రజాస్వామ్య వ్యవస్థలపై పౌరుల విశ్వాసం ఇంత తక్కువ స్థాయిలో లేదని మేము ఆందోళనతో చెప్పాలనుకుంటున్నాము. పాలనా సంస్థల స్వయం ప్రతిపత్తిని ప్రస్తుత ప్రభుత్వం దెబ్బతీస్తోంది. రాబోయే రోజులలో దీనిపై మేము పౌరులను అప్రమత్తం చేస్తాం అని తీర్మానం ప్రతిపాదించింది. ఇది జరిగి ఇన్ని రోజులు గడిచినా ఈసీ నుంచి ఎలాంటి స్పందన కానీ, విమర్శలను పరిష్కరించే ప్రయత్నాలు కానీ జరగలేదు.

ఈవీఎంలకు సంబంధించి ఇటీవల కాలంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆందోళనలు రేకిత్తిస్తున్నాయి. ఇది ఫలితాలపై ప్రభావం చూవుతుందని ప్రతిపక్షాలు భయపడుతున్నాయి. ఉదాహరణకు, చీలిక ఎన్సిపి బారామతి అభ్యర్థి సుప్రియా సూలే ఈసీకి ఫిర్యాదు చేసింది. మే 13న ఆమె తన నియోజకవర్గంలో ఓటు వేసిన తర్వాత 45 నిమిషాల పాటు ఈవీఎంలను భద్రపరిచే గదిలో అమర్చిన సీసీటీవీ కెమెరాలు పని చేయడం లేదని గుర్తించారు.45 నిమిషాల పాటు సిసిటివి లు ఆపివేయడం అనుమానాస్పదంగా ఉంది. మేము ఎన్నికల విభాగం అధికారులను సంప్రదించగా, మాకు సంతృాఎప్తికరమైన సమాధానం రాలేదు. సాంకేతిక నిపుణుడు ఎవరూ లేరు. మా పార్టీ కార్యకర్త ఈవిఎంలను సర్వే చేయడానికి అనుమతించరు. ఇది చాలా తీవ్రమైన అంశమని, ఎన్నికల సంఘం వెంటనే స్పందించి సీసీటీవీలు ఎందుకు ఆగిపోయాయో వెల్లడించాలని సూలే కోరినట్లు సమాచారం.ఉత్తరప్రదేశ్లోని జౌన్పూర్లో జరిగిన మరో సంఘటనలో, ఎన్నికలలో ఉపయోగించిన ఈవిఎం లను ఇప్పటికే ఉంచిన స్ట్రాంగ్రూమ్ సమీపంలో నిల్వ చేస్తుంటే సమాజ్ వాదీ పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. లారీలో ఉన్న ఈవీఎంలు కౌంటింగ్కు సంబంధించినవి కావని, లారీ డ్రైవర్, అతనికి సహకరించిన ప్రభుత్వ సిబ్బంది పర్యవేక్షణ కారణంగా స్టోరేజీ పాయింట్ వద్దకు వచ్చాయని చెప్పడంతో ఆందోళనకు గురైన ఎస్పీ కార్యకర్తలను శాంతింపజేసేందుకు జిల్లా మేజిస్ట్రేట్ రావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది.భారత ఎన్నికల సంఘంపై చాలా అనుమానాలు ఉన్నాయి అని దేవసహాయం అన్నారు. ఓటర్ల జాబితాలలో చాలా ట్యాంపరింగ్ జరుగుతోంది. ముఖ్యంగా మైనారిటీ ఓట్లు తొలగించబడుతున్నాయి. దీనిపై



ఎన్నికల సంఘం ఏమీ చేయట్లేదు. ఎన్నికల సంఘం లెక్కించని వివిపాట్ స్లిప్లో మీరు ఓటరుగా చూసిన వాటిని లెక్కించేటప్పుడు క్రాస్ వెరిఫికేషన్ జరగడం లేదు. ఈ విషయంలో ఎన్నికల సంఘం సుప్రీంకోర్టును తప్పుదారి పట్టించి తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారు. కాబట్టి, ఓటరుగా మీకు ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయో, ఎన్ని ఓట్లు లెక్కించబడ్డాయో తెలియదని అంటునారు.

అత్యంత బాధ్యతాయుతమైన వ్యక్తులచే ఇటువంటి తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఎగ్జిట్ పోల్స్ను లైవ్ మీడియా చర్చలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ మొదట నిర్ణయించింది. జూన్ 1 సాయంత్రం జరిగిన ఎగ్జిట్ పోల్స్ బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయేకు భారీ మెజారిటీనిచ్చాయి . కానీ కాంగ్రెస్ తన నిర్ణయాన్ని సవరించుకుంది. బిజెపిని ఎండగట్టడానికి దాని ప్రతినిధులు చర్చలలో పాల్గొంటారని చెప్పారు.

ఎగ్జిట్ పోల్లు వచ్చినట్లుగానే ఈసీ సాయంతోనే ఎన్నికల్లో గెలవాలని పాలక పార్టీ అనుకుంటోందని, ప్రజల తీర్పును తమకు అనుకూలంగా మార్చుకోవడానికే ఒక సెటప్ లా ఎగ్జిట్ పోల్స్ చూపించారని కాంగ్రెస్ పార్టీ భావనగా ఉంది.

జూన్ 1న వార్తాప్రతినిధులకు బ్రీఫింగ్ చేసిన ఖర్గే, ఓట్ల లెక్కింపు సమయంలో తగిన భద్రతను కోరేందుకు ఇండి కూటమి ఈసీని కలిసి తగిన భద్రతను కోరిందని వెల్లడించారు. ఈవిఎం ఓట్ల లెక్కింపుతో పాటు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఈసీ కొన్ని నిబంధనలను మార్చడాన్ని ఎత్తి చూపడానికి సిబల్ అదే సమయంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఆదివారం, ఇండి బ్లాక్ నాయకుల ప్రతినిధి బృాఎందం అనేక డిమాండ్లతో ని కలిసింది . ఈవీఎం ఓట్లను లెక్కించే ముందు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేయాలనే చట్టబద్ధమైన నిబంధనను తప్పనిసరిగా పాటించాలని కాంగ్రెస్ విన్నవించింది.కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింవుకు ముందు ఓట్ల లెక్కింవును ప్రారంభించడాన్ని తప్పుపట్టారు. ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని చట్టబద్ధంగా సమర్థించలేము అని ఆయన పేర్కొన్నారు.ఇంతలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్కు రైతు సంఘాల గొడుగు సంస్థ సంయుక్త కిసాన్ మోర్చా లేఖ రాసింది. పారదర్శకంగా ఓట్ల లెక్కింవు జరగాలని, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలతో పంచుకోవాలని కోరింది. పటిష్ట చర్యలు తీసుకుని, ఎన్నికల సంఘాల నిబంధనలు సరిగా అమలు చేయని అధికారులపై కఠిన చర్య తీసుకోవాలని కోరింది.ఎస్మెఎం (ప్రచారానికి సంబంధించిన నియమాలు) చట్టాన్ని ఉల్లంఘించిన నరేంద్ర మోదీతో సహ శిక్షార్హమైన చర్య తీసుకోవాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆరేళ్ల నిషేధం విధించాలని రెండుసార్లు బహిరంగంగా ఈసీని అభ్యర్థించింది. అయితే, ఈసీ దీనిని పట్టించుకోలేదు. చివరకు పోలింగ్ ముగించింది. ఈ విధంగా, రాజ్యాంగ బాధ్యతను సమర్థించడంలో ఈసీ వైఫల్యం, బిజెపి విభజన సిద్ధాంతం ప్రబలడానికి ఎన్నికల సమయంలో ప్రజలను విస్తృాఎతంగా ప్రభావితం చేయడానికి అనుమతించింది, అని లేఖలో పేర్కొన్నారు.

# అతి పెద్ద ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన ఈసిఐ!

● భారీ ఏర్పాట్లు నడుమ అతి పెద్ద ఎన్నికల నిర్వహణ ● ఏడు దఫాలుగా అసాధారణంగా జరిగిన సాధారణ ఎన్నికలు
● సరికొత్త హామీల మోతలతో పార్టీల ఎన్నికల ప్రచారాలు ● ఏడు దఫాల్లో జరిగిన పోలింగ్లో పెరిగిన ఓటింగ్ శాతాలు ● మోడీ గ్యారంటీ అంటున్న ఎగ్జిట్ పోల్స్

డాక్టర్. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

డా: వైవిధ్యభరితం నా సువిశాల భారతం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 83 ప్రకారం ప్రతి ఐదేళ్లు ఒకసారు లోకసభ సాధారణ ఎన్నికలు జరగాలి. నేడు ప్రభుత్వంలో ఉన్న నరేంద్ర మోదీ నాయకత్వ 17వ లోకసభ గడువు 16 జూన్ 2024న ముగియనుంది. భారతీయులు పర్వదినాలుగా భావించబడుతున్న సాధారణ ఎన్నికలు – 2024 జరుగుతున్న వేళలు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి వుట్టం కడుతున్న కాలం. భారత లోకసభకు 543 మంది ఎంపీలను ఎన్నిక చేయడంలో 19 ఏప్రిల్ నుంచి 01 జూన్ 2024 వరకు ఏడు దఫాలుగా జరిగిన సాధారణ ఎన్నికల ఫలితాలు 04 జూన్ 2024న వెలువడి 18 లోకసభ ఏర్పడనుంది. ఈ సాధారణ ఎన్నికల్లో భాజపా నేతృాఎత్వంలో దాదావు 40 పార్టీల ఎన్డిఏ కూటమి, కాంగ్రెస్ నేతృాఎత్వంలో 26 పార్టీల ఇండియా కూటమి ప్రధానంగా పోటీ పడినప్పటికీ 6 జాతీయ పార్టీలతో పాటు 57 రాష్ట్ర పార్టీలు, 2,764 అధికార గుర్తింవులేని పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నాయి. భారత్లో ఎన్నికలను నిర్వహించడానికి స్వయంప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) నడుం బిగిస్తుంది. 2024 సాధారణ ఎన్నికల్లో దాదావు 70 శాతం భారత జనాభా, అనగా 18 ఏండ్ల వయస్సు దాటిన 96.8 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అర్హతను కలిగి ఉన్నారు. 2019లో నిర్వహించిన ఎన్నికలతో పోల్చితే నేడు 15 కోట్ల మంది ఓటర్లు అదనంగా ఓటు వేయనున్నారు. ఈ సాధారణ ఎన్నికలతో పాటు ఏపీ, అరుణాచల్, ఒడిసా, సిక్కిమ్ రాష్ట్రాల శాసన సభలకు, 25 ఎంఎల్ఏ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా ఎన్నికలు జరుతున్న సందర్భం. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి 2 కిమీ లోవు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి. ఈ నిబంధన ప్రకారం ఒకే ఓటరు ఉన్న అరుణాచల్ మలోగామ్, ఒకే గుడి వూజారి ఓటరు ఉన్న గుజరాత్ గిర్ ఫారెస్టుల్లో కూడాపోలింగ్ బూత్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా కేరళ వన్యప్రాణ అభయారణ్యం, గుజరాత్లోకి షిప్పింగ్ కంటేనర్, మణిపూర్ అల్లరులలో స్థానభ్రంశం చెందిన 59,000 మందికి చెందిన 320 శరణార్థుల శిబిరాల్లో కూడా పోలింగ్ బూత్లు ఏర్పాటు చేసింది భారత ఎన్నికల కమీషన్. ఈ ఎన్నికల్లో దాదావు 5.5 మిలియన్ల ఓటింగ్ మిషన్లు, ఒక మిలియన్ పోలింగ్ స్టేషన్లు, 15 మిలియన్ల ఎన్నికల సిబ్బంది ఈ సాధారణ ఎన్నికల యజ్ఞంలో పని చేసారు. ఈ ఎన్నికల్లో 85 ఏండ్లు దాటిన వృాఎద్ధులు, అంగవైకల్య ఓటర్లకు తమ ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కూడా కల్పించారు. భారత ప్రభుత్వ సాధారణ ఎన్నికలు 19 ఏప్రిల్ నుంచి 01 జూన్ 2024 వరకు 7 దఫాలుగా నిర్వహించబడ్డాయి. తొలి దఫా 19 ఏప్రిల్న 101.5 స్థానాలకు, 2వ ఫేజ్ 26 ఏప్రిల్న 87.5 స్థానాలకు, 3వ ఫేజ్ 07 మేన 94 స్థానాలకు, 4వ ఫేజ్ 13 మేన 96 స్థానాలకు, 5వ ఫేజ్ 20 మేన 49 స్థానాలకు, 6వ ఫేజ్ 25 మేన 58 స్థానాలకు, 7వ చివరి ఫేజ్ 01 జూన్ 2024న 57 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ సాధారణ ఎన్నికల్లో అత్యధికంగా 441 స్థానాలకు భాజపా, 285 స్థానాలకు కాంగ్రెస్, 62 స్థానాలకు సమాజ్వాదీ, 47 స్థానాలకు సిపిఎం, 47 స్థానాలకు తృాఎణముల్ కాంగ్రెస్ పార్టీలు ప్రధానంగా ఎన్నికల క్షేత్రంలో తమ అదృాఎష్టాలను, ఆదరణను పరిక్షించుకోనున్నాయి. గత దశాబ్ద కాలంగా భాజపా నేతృాఎత్వ ఎన్డిఏ ప్రభుత్వం దాదావు 300 సంక్షేమ పథకాలతో 90 కోట్ల జనాలకు రూ 34 ట్రిలియన్లు వెచ్చించడా చూసాం. ఇంత జరిగినా నిరుద్యోగం రికార్డు స్థాయిలో 23.2 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం 42.3 శాతంగా నమోదు అయ్యింది. ఫిబ్రవరి 2024లో సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో పార్టీలు నిధులను సమీకరించడాన్ని రద్దు చేసింది. దేశంలో భాజపా రూ 6,060 కోట్లు, తృాఎణముల్ రూ 1,609 కోట్లు, కాంగ్రెస్ రూ 1,412 కోట్లు, బిఆర్ఎస్ రూ 1,215 కోట్లు, బిజెడీ రూ 776 కోట్లను బాండ్స్ రూపంలో పొందడం జరిగింది. అబ్కీ బార్ 400 పార్ అనే నినాదంతో భాజపా మోదీ నేతృాఎత్వంలో మోదీ కీ గ్యారంటీ అంటూ ఈ ఎన్నికల్లో విస్తృాఎత ప్రచారం చేసింది. నారీ శక్తి, లక్పతి దీదీ, ఉచిత రేషన్, మత్తుత్తు ధరలు పెంచడం, ఉచిత విద్యుత్తు, 3 కోట్ల గృాఎహాల నిర్మాణం, వన్ నేషన్ వన్ ఎలక్షన్, యూనిఫాం సివిల్ కోడ్, 5 ట్రిలియన్ల ఎకానమీకి చేరడం, యూఎన్ భద్రతా మండలిలో సభ్యత్వం లాంటి పార్టీ మానిఫెస్టోతో భాజపా ఎన్నికల కదన రంగంలోకి దూకింది. భారత్ జోడో న్యాయ యాత్రతో జనవరి 2024లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రచారానికి తెర లేపారు. ఏడాదికి 30 లక్షల యువతకు ఉద్యోగాల కల్పన, పేద మహిళలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక




సహాయం, మద్దత్తు ధరను చట్టబద్ధమైన చేయడం, పేదలకు ఉచిత వైద్యం, కులగణన చేపట్టడం లాంటి ఎన్నికల హామీలతో న్యాయ పత్ర విడుదల చేసి ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నించారు. ఒపినియన్ పోల్స్ అంచనాల ప్రకారం ఎన్నికల ఫలితాలు ఎన్డిఏ పక్షాలకు మెజారిటీ స్థానాలు కనిష్టంగా 306 నుంచి గరిష్టంగా 411 వరకు రావచ్చని తెలిపారు.

తొలి ఫేజ్లో 66.14 శాతం, 2వ ఫేజ్లో 66.71 శాతం, 3వ ఫేజ్లో 65.68 శాతం, 4వ ఫేజ్లో 69.16 శాతం, 5వ ఫేజ్లో 62.20 శాతం, 6వ ఫేజ్లో 63.36 శాతం, 7వ ఫేజ్లో 61.23 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు దఫాలుగా జరిగిన ఈ సాధారణ ఎన్నికల్లో దాదావు 65 శాతం వరకు, అనగా దాదావు 63 కోట్ల భారత ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అర్థం అవుతున్నది.

తాజాగా విడుదలైన పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం 350 సీట్ల వరకు నెగ్గి మోదీ నేతృాఎత్వంలో తీన్మార్ అంటూ ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడనున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ సాధారణ ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లో భాజపా తన ఆదరణను పెంచుకోవడం ఖాయంగా తోస్తున్నది. నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి గ్యారంటీగా హామీలను అమలు పరచాలని, విశ్వవ్యాప్తంగా భారత ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని కోరుకుందాం. ఏపీ శాసనసభ ఎన్నికల ఫలితాల్లో స్పష్టత రాలేదని, కొద్ది మెజారిటీతో ఎన్డిఏ లేదా వైసిపీ గెలవవచ్చని సర్వేలు అస్పష్టమైన తీర్పును ఇచ్చాయి. అతి పెద్ద ప్రజాస్వామ్య భారతానికి విజయవంతంగా ఎన్నికలను నిర్వహించిన భారత ఎన్నికల కమీషన్ (ఈసిఐ) బాధ్యులకు, ఎన్నికల సిబ్బందికి ప్రతి దేశ పౌరుడు కృాఎతజ్ఞతలు సమర్పించాల్సిందే. ఎన్నికల్లో ఎవరు ఓడినా ఎవరు గెలిచినా ప్రజాస్వామ్య విలువలు, ఓటరు మహాశయులు గెలిచారనే ఒక్క మాట మాత్రం వాస్తవం.

జై భారత్ : జై డెమక్రసీ : జై ఈసిఐ

# మోడీ గారూ మా రాష్ట్రానికి ఏమి వరాలు కురిపిస్తున్నారు?

నార్నెవెంకటసుబ్బయ్య,
9290617819

మోడీగారు మీకు మారాష్ట్రంలో ఒక్క శాతం ఓటర్లు లేకపోయినా , ఆరు పార్లమెంటుసీట్లు , పది అసెంబ్లీ సీట్లు కొట్టెయ్యబోతున్నారు. ముందుగా మీకు అభినందనలు . గత ఐదు సంవత్సరాల నుండి మారాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని అరాచకపాలన సాగుతుంది. అరికట్టడానికి మీకు చేతనైనా కూడా వాళ్ళచావువాళ్ళు చస్తారులే అన్నట్లుగా చూస్తుండిపోయారు . చిలిపి నవ్వులు నవ్వుకుంటూ మౌనంగాఉన్నారు . 1992 లోబాబ్రీమసీదును బీజేపీ సేన కూలుస్తుంటే అప్పటిప్రధాని పివి నరసింహారావు ,రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మలు కూడాఇలాగేముసిముసినవ్వులు నవ్వుకుంటూకూర్చున్నారు.. పరిమితులుదాటి అప్పులు కుప్పలుగా ఇచ్చారు . అది ఏమి అయిందో , ఎటుపోయిందో తెలియని ప్రశ్నగానే ఉండిపోయింది. రాష్ట్రప్రజలకు ఇష్టంలేకపోయినా కొన్ని కారణాలవలన ( అవిఏమిటో మీకు తెలుసు ) ఇక్కడి పార్టీలు మీతో పొత్తు పెట్టుకున్నాయి. మీతో పొత్తు దృాఎతరాష్ట్ర కౌగిలి కాకూడదు . గతంలోకూడా టిడిపి తో పొత్తు పెట్టుకుని మధ్యలో వదిలేశారు. అందుకుకారణాలు కూడా ఇక్కడి ప్రజలకు తెలుసు. ఈసారి అలా వదిలెయ్యకండి. మీరు 2014 లో విదేశాలలోని భారతీయుల నల్లడబ్బు తెచ్చి ఇక్కడ మనిషికి 15 లక్షలు పంచుతామని మీరే స్వయంగా చెప్పారు. దాని సంగతి ఏమయింది ?

మీఅండదండలు చూసుకొని ఈ ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఒక ఆర్థికనేరస్తుడు 3 వేల సార్లుకిపైగా కోర్టు వాయిదాలు కి హాజరుకాలేదు . ఆదేసామాన్యుడు అలాచేస్తే గమ్మున ఉండేవారో కాదో చెప్పండి. అలాగె చాలా జరిగాయి. వాటిసంగతి చెప్పండి. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటు వ్యక్తులకు అమ్మటాన్ని గురించి చెప్పండి. టెలీఫోన్స్ , బ్యాంకులు , నౌకాయానాలు ,రోడ్డులు , రయిల్వే స్టేషన్లు అదీఇదీ అనిలేకుండా అన్నింటిని ప్రవేటుపరం చేస్తున్నారు .చివరికి రైల్వేలో టికెట్ ధరలో వృాఎద్ధులకు ఇచ్చే రాయితీకూడా తొలగించారు. వందే భారత్ రైళ్ళు , వందే మాతరం రైళ్లు అంటు అన్నీ ఎసి రైలువేసి , సామన్యుడు రైళ్ళు ఎక్కకుండా చేస్తున్నారు .

రాజ్యంగములో వ్రాసుకున్న లౌకిక వాదాన్ని తొలగించాలని చూస్తున్నారు ..విద్యార్థులకు పాఠ్యాంశాలలో చరిత్రపాఠాలు తొలగించి , వాటిస్థానంలో వుక్కిటి వురాణాలను ప్రవేశపెడుతున్నారు . సైన్సు కాంగ్రెసు సభలను నాన్సెన్స్ సభలులాగా తయారుచేస్తున్నారు . మనుషుల స్థానంలో పశువులకు (ఆవులకు ) ప్రాముఖ్యత ఇస్తున్నారు .అశాస్త్రీయమైన యోగా , ధ్యానం అంటూ ఆటవికానికి దారులువేస్తున్నారు. ఒకప్రక్క ఇతరగ్రహాలలో



కాపురంపెట్టెందుకు వెరే దేశంవారు ఉరకలువేస్తున్నారు. మనం మాత్రం రామాలయాల పేరుతొ ఓట్లు అడుగుతున్నాం. ఇకనయినా సైన్సు కు ప్రాముఖ్యత ఇవ్వాలి.విద్యార్థులలో ప్రశ్నించేతత్వాన్ని పెంచాలి. పాట్యంశాలలో పుక్కిటిపురాణాలను తొలగించి శాస్త్రీయ అలోచన పెంచాలి.

# బిజినెస్

## ఫస్ట్‌ప్లేస్‌లోకి కొత్త స్విఫ్ట్




2024 ఫోర్త్ జనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ గత నెల మే 9న ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయినప్పటి నుండి ప్రకంపనలు సృష్టిస్తోంది. మారుతి స్విఫ్ట్ ఫేస్లిఫ్ట్ పావులారిటీ దాని లాంచ్ అయిన ఒక నెలలోనే ఈ కారు 40,000 కంటే ఎక్కువ యూనిట్ల బుకింగ్లను సొంతం చేసుకుంది. ఇది కాకుండా మారుతి సుజుకి స్విఫ్ట్ ఫేస్లిఫ్ట్ గత నెలలో 19,339 యూనిట్ల కారును సేల్ చేయడం ద్వారా మొదటి స్థానానికి చేరుకుంది. కొత్త మారుతి సుజుకి స్విఫ్ట్ అవుట్ లుక్, ఇంటీరియర్లో పెద్ద మార్పులు చేశారు. ప్రస్తుతం అప్డేట్ చేయబడినవ మారుతి సుజుకి స్విఫ్ట్ మాన్యువల్ వేరియంట్ అత్యధికంగా 83 శాతం బుకింగ్స్ను సంపాదించుకుంది. ఇది కాకుండా 17 శాతం మంది వినియోగదారులు మారుతి సుజుకి స్విఫ్ట్ ఆటోమేటిక్ వేరియంట్లను కొనుగోలు చేశారు. మరోవైపు అప్డేటెడ్ మారుతి సుజుకి స్విఫ్ట్ మిడ్-స్పెక్ 511 వేరియంట్ 50 శాతం బుకింగ్స్ను పొందిందని కంపెనీ తెలిపింది. ఇప్పుడు కంపెనీ రాబోయే నెలల్లో కొత్త మారుతి స్విఫ్ట్ సిఎన్జి వేరియంట్లను కూడా విడుదల చేయబోతోంది. ఇది కాకుండా ఇటీవల కంపెనీ కొత్త మారుతి స్విఫ్ట్ ఆటోమేటిక్ వేరియంట్ల ధరలను రూ. 5,000 తగ్గించింది. అప్డేట్ చేయబడిన మారుతి సుజుకి స్విఫ్ట్ పవర్ట్రెయిన్ గురించి మాట్లాడితే.. ఇది 1.2-లీటర్ 3-సిలిండర్ జెడ్ -సిరీస్ పెట్రోల్ ఇంజన్ను కలిగి ఉంది. ఇది మాక్సిమమ్ 82 బిహెచ్పి పవర్ను, 112 ఎన్ఎం గరిష్ట టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. కారు ఇంజన్ 5-స్పీడ్ మ్యాన్యువల్, ఆటోమేటిక్ గేర్బాక్స్తో అటాచ్ చేశారు. స్విఫ్ట్ పెట్రోల్ మాన్యువల్ వేరియంట్లో లీటరుకు 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుందని కంపెనీ పేర్కొంది.

## మహీంద్రా బొలెరో పిక్-అప్‌కు 25 ఏళ్లు




ముంబై : దేశంలో చిన్న వాణిజ్య వాహనాల లో అగ్రగామిగా ఉన్న మహీంద్రా మహీంద్రా లిమిటెడ్ ఉన్న తన బొలెరో పిక్-అప్ శ్రేణి కి పావు శతాబ్దం వేడుక జరిపింది. ఈ బొలెరో పిక్-అప్ విశ్వసనీయత, మన్నిక మరియు కఠినమైన పనితీరుకు పర్యాయపదంగా మారింది, భారతదేశం అంతటా వ్యాపారాలు, వ్యవస్థాపకులు మరియు ఫ్లీట్ ఆపరేటర్లకు విశ్వసనీయ భాగస్వామిగా దాని స్థానాన్ని సుస్థిరం చేసిందనే చెప్పాలి. ఈ విశేషమైన ప్రయాణానికి గుర్తుగా, మహీంద్రా 'మాక్స్ కా వడ'★★ ఆఫర్ను ప్రవేశపెట్టింది. పరిమిత సమయం వరకు అందుబాటులో ఉంటుంది, ఈ ప్రత్యేక ఆఫర్ మ్యక్స్ పికప్ కస్టమర్లకు యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. ఇది కాంప్లిమెంటరీ రోడ్సైడ్ అసిస్టెన్స్, అన్ని షెడ్యూల్డ్ సర్వీస్లు మరియు 5 సంవత్సరాలు లేదా 1 లక్ష కిలోమీటర్ల వరకు పొడిగించిన వారంటీ వంటి సమగ్ర ప్రయోజనాలను కలిగి ఉంటుంది, ఇది దీర్ఘకాలిక సమయానికి మరియు మనశ్శాంతికి భరోసా ఇస్తుంది. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్ సెక్టార్, సిఈఓ - నళినీకాంత్ గొల్లగుంట, మహీంద్రాలో, 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు మా నిబద్ధతను ప్రతిబింబించే కస్టమర్-సెంట్రిక్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నందుకు మేము గర్విస్తున్నాము. బొలెరో పికప్ శ్రేణి 25 సంవత్సరాల పాటు విశ్వసనీయత మరియు మన్నికను కలిగి ఉంది, దేశవ్యాప్తంగా కస్టమర్ల నమ్మకాన్ని సంపాదించిపెట్టింది అదనంగా, మహీంద్రా 5 సంవత్సరాల తర్వాత కనీస పునఃవిక్రయం విలువ ఛ5 లక్షలకు హామీ ఇస్తుంది, ఇది కస్టమర్లకు వారి వాహనం యొక్క భవిష్యత్తు విలువపై విశ్వాసాన్ని అందిస్తుందన్నారు.

### మే 2024లో మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్

## 35237 యూనిట్ల విక్రయం



ముంబై : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ యొక్క ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్ మే 2024 కోసం తన ట్రాక్టర్ అమ్మకాల సంఖ్యలను ప్రకటించింది. మే 2023లో 33113 యూనిట్ల నుండి మే 2024లో దేశీయ విక్రయాలు 35237 యూనిట్లుగా ఉన్నాయి. మే 2024లో మొత్తం ట్రాక్టర్ అమ్మకాలు (డొమెస్టిక్ + ఎగుమతులు) 37109 యూనిట్లుగా ఉన్నాయి, గత ఏడాది ఇదే కాలానికి 34126 యూనిట్లు ఉన్నాయి. ఈ నెలలో ఎగుమతులు 1872 యూనిట్లుగా ఉన్నాయి.

మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ప్రెసిడెంట్ - ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్ హేమంత్ సిక్కా మాట్లాడుతూ, మే 24లో దేశీయ మార్కెట్లో 35237 ట్రాక్టర్లను విక్రయించామని, గత ఏడాదితో పోలిస్తే ఇది 6% వృద్ధి చెందిందని అన్నారు. కేరళ మరియు ఈశాన్య రాష్ట్రాలలో నైరుతి రుతుపవనాలు సకాలంలో రావడం మరియు సాధారణ రుతుపవనాల అంచనాలతో కలిసి రైతుల మనోభావాలను మెరుగుపరిచింది. ఖరీఫ్ పంటల కోసం భూమిని సిద్ధం చేసే చర్యలు సకాలంలో ప్రారంభమవుతాయని భావిస్తున్నారు, ఇది రాబోయే నెలల్లో ట్రాక్టర్ డిమాండ్ను పెంచే అవకాశం ఉంది. ఎగుమతుల మార్కెట్లో, ఎగుమతుల నేపథ్యంలో, మేము 1872 ట్రాక్టర్లను విక్రయించాము, ఇది గత సంవత్సరం కంటే 85% వృద్ధిని సాధించింది. అన్నారు.

### ఎస్బీఐ రూ 8 లక్షల కోట్లు..

## తొలి ప్రభుత్వరంగ సంస్థగా అవతరణ




డిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అరుదైన మైలురాయి సాధించింది. సోమవారం ఎస్బీఐ షేర్లు రాణించడంతో బ్యాంక్ మార్కెట్ విలువ ఒక్కసారిగా రూ.8 లక్షల కోట్లు దాటింది. ఈ ఘనత సాధించిన తొలి ప్రభుత్వరంగ సంస్థ ఎస్బీఐనే కావడం విశేషం. ఇంతకుముందు రిలయన్స్ ఇండ్రస్టీస్, టాటా కన్సల్టెన్సీ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్టెల్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్ ఈ మైలురాయిని అందుకున్నాయి. దేశంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం రాబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో సోమవారం మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే ఎస్బీఐ షేర్లు కూడా రాణించాయి. ఓ దశలో షేరు విలువ రూ.912 చేరగా.. చివరికి 9.48 శాతం లాభంతో 909.05 వద్ద ముగిసింది. ఈ క్రమంలోనే రూ.8 లక్షల కోట్ల మార్కెట్ విలువను ఎస్బీఐ అందుకుంది. 2021 సెప్టెంబర్ తర్వాత ఎస్బీఐకిదే అత్యధిక ఒక్కరోజు లాభం కావడం గమనార్హం. గత ఏడాదిలో షేరు విలువ 40 శాతం మేర పెరిగింది.

## ఆధార్ అప్‌డేట్.. జూన్ 14న లాస్ట్

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్ కార్డును ఆన్లైన్లో ఉచితంగా అప్డేట్ చేయడానికి గడువును పొడిగించింది. ఈ కొత్త గడువు ప్రకారం వినియోగదారులు ఇప్పుడు జూన్ 14, 2024 వరకు తమ ఆధార్ కార్డ్ని ఆన్లైన్లో ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చు. ఇప్పుడు జూన్ నెల ప్రారంభమై రోజులు కూడా దగ్గరపడుతున్నాయి. భారతీయలు తమ ఐడెంటి ప్రూఫ్ ,ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ పత్రాలను ఉచితంగా అప్డేట్ చేయడానికి ఇప్పుడు దాదావు 10 రోజులు మిగిలి ఉన్నాయి.

ఇప్పుడు ఆధార్ ఉన్నవారు జూన్ 14 వరకు ఆన్లైన్లో తమ ఆధార్ కార్డ్లోని ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ లను ఆన్లైన్లో ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చు. ఆధార్ ఎన్రోల్మెంట్, అప్డేట్ రెగ్యులేషన్స్ 2016 ప్రకారం వ్యక్తులు తమ ఆధార్ ఎన్రోల్మెంట్ తేదీ నుండి ప్రతి 10 సంవత్సరాలకు వారి డాక్యుమెంట్లను తప్పనిసరిగా అప్డేట్ చేయాలి. 5-15 సంవత్సరాల వయస్సులో తన బ్లూ ఆధార్ కార్డ్లో పిల్లల బయోమెట్రిక్ వివరాలను కూడా అప్డేట్ చేయాలి.

ఆధార్లో మీరు మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ/వయస్సు, జెండర్, మొబైల్ నంబర్, ఇమెయిల్ అడ్రెస్, రిలేషిప్ స్టేటస్ని ఆన్లైన్లో అప్డేట్ చేయవచ్చు. ఆధార్ అనేది భారతీయ నివాసులందరికీ జారీ చేయబడిన 12-అంకెల ప్రత్యేక గుర్తింపు నంబర్. ఇది ప్రభుత్వ సేవలను యాక్సెస్ చేయడానికి, ఆర్థిక లావాదేవీలను సేఫ్గా చేయడానికి అవసరం. ఆధార్ను అప్డేట్గా ఉంచుకోవడం మోసపూరిత కార్యకలాపాలకు దూరంగా ఉండొచ్చు.

### అయోధ్య వెలుగులు ప్రపంచానికి చాటిన

# హౌస్ ఆఫ్ అభినందన్ లోధా




దుబాయ్, న్యూయార్క్ మరియు ఢిల్లీ ఎన్సిఆర్లోని ఐకానిక్ ప్రాంతాలలో భారీ ఈవెంట్ల శ్రేణితో, హౌస్ ఆఫ్ అభినందన్ లోధా జాతీయ గర్వానికి చిహ్నం- అయోధ్యకు సంబంధించిన అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అయోధ్యకు సంబంధించి ఆశాజనక భవిష్యత్తులో ప్రపంచ భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తోంది. ఈ సంఘటనలు భారతీయ ప్రవాసులను వారి వారసత్వంతో అనుసంధానించడం, ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా అయోధ్య ఎదుగుదలను సుస్థిరం చేసే ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చాటి చెప్పాయి.

ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా మార్చేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికకు అనుగుణంగా ఉంది. ఐకానిక్ ప్రదేశాలలో అయోధ్యకు సంబంధించిన ఘన వారసత్వాన్ని ప్రదర్శించడం ద్వారా, హౌస్ ఆఫ్ అభినందన్ లోధా నగరం ప్రాముఖ్యతను, వృద్ధి సామర్థ్యాన్ని నొక్కి చెప్పింది.

కార్యక్రమంలో ప్రధానంగా చెప్పుకోదగిన, ప్రపంచంలోనే అతి పెద్ద ఫ్రేమ్, దుబాయ్ ఫ్రేమ్లో 150 మీటర్ల ఎత్తులో నిలిపిన డిస్ప్లే ఉంది. దుబాయ్ ఫ్రేమ్ అనేది దుబాయ్లో అత్యంత ప్రసిద్ధ నిర్మాణాలలో ఒకటి మరియు ఇది గతం మరియు వర్తమానాల మధ్య వారధిని సూచిస్తుంది. అలాగే, ఇది టైమ్స్ స్క్వేర్ వద్ద న్యూయార్క్ నగరంలో లీనమయ్యే ఆగ్మెంటెడ్ రియాలిటీ డిస్ప్లే ద్వారా తన భవిష్యత్తును తెలియజేస్తూ అయోధ్య సంప్రదాయాన్ని అక్కడి ప్రజలను ప్రేరేపించి, గౌరవించేలా చేసింది. ఒక వీడియో ప్రదర్శన, ఆన్-గ్రౌండ్ యాక్టివేషన్ అయోధ్య వారసత్వాన్ని న్యూయార్క్ నడిబొడ్డుకు తీసుకువచ్చి, ఇది ప్రపంచ ప్రేక్షకులను అయోధ్య వైభవానికి అనుసంధానం చేసింది. అదనంగా, అద్భుతమైన డ్రోన్-షో ఢిల్లీ ఎన్సీఆర్ విభాగంలో ఆకాశాన్ని ప్రకాశవంతం చేసింది. అయోధ్య చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వేడుకగా ఆచరిస్తూ, పురోగతి ఆవిష్కరణ మరియు సంప్రదాయాన్ని ప్రదర్శిస్తుంది.

అభినందన్ లోధా హౌస్ చైర్మన్ అభినందన్ లోధా మాట్లాడుతూ, అయోధ్యాజీ వైభవాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడం మాకు దక్కిన గౌరవం. ప్రపంచ ల్యాండ్మార్క్లలో అయోధ్యాజీకి సంబంధించిన వారసత్వం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ప్రదర్శించడం ద్వారా మేము భారతీయ ప్రవాసులను అనుసంధానం చేస్తున్నాము. ఈ గ్లోబల్ లాంచ్ అనేది భారతీయ ప్రవాసులు 2024 జనవరిలో కోల్పోయిన అవకాశాన్ని తిరిగి అందిస్తుంది. ఎందుకంటే అప్పుడు 1.6 మిలియన్ చ.అ.ల భూమిని వినియోగదారులు 48 గంటల్లోనే సొంతం చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అయోధ్యలో భూమిపై పెట్టుబడి పెట్టడం, మన గతాన్ని గౌరవించే వారసత్వాన్ని సృష్టించడం, ఆశాజనక భవిష్యత్తును నిర్మించడం మా లక్ష్యం అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా దాని సరైన స్థానానికి ఎదగడం, నేడు మేము ఆ దిశలో ఒక ముఖ్యమైన అడుగు వేశాము అని వివరించారు.

ఈ ఏడాది జనవరి 2024లో అమితాబ్ బచ్చన్ ది హౌస్ ఆఫ్ అభినందన్ లోధాకు చెందిన 7-స్టార్ బ్రాండెడ్ ల్యాండ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అయిన సరయు వద్ద భూమిని కొనుగోలు చేసారు. ది సరయులో తన పెట్టుబడి గురించి అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ, అయోధ్యలోని సరయు కోసం అభినందన్ లోధా హౌస్తో కలిసి ఈ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు నేను వేచి చూస్తున్నాను.

ఇది నా హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. అయోధ్య ఆధ్యాత్మికత మరియు సాంస్కృతిక సంపద భౌగోళిక సరిహద్దులను అధిగమించే ఒక భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచాయి అని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో క్యాష్‌ఈ కొత్త టెక్నాలజీ సెంటర్

హైదరాబాద్: భారతదేశవు ప్రముఖ క్రెడిట్-ఆధారిత, ఏఐ-ఆధారిత ఫైనాన్షియల్ ప్లాట్ఫాం క్యాష్ఈ తమ ఇన్-హౌస్ డిజిటల్ ఇంజినీరింగ్ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్లో కొత్త టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసే ప్రణాళికలను ప్రకటించింది. ఈ కొత్త కార్యాలయం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్గా ఉపయోగపడనుంది. రుణాలు, బీమా, వెల్త్ మేనేజ్మెంట్ విభాగాల్లో కార్యకలాపాలకు సంబంధించి ఫిన్టెక్ కంపెనీ సాంకేతికత అవసరాల కోసం ఇది తోడ్పాటు అందించనుంది. అలాగే, టెక్నాలజీ, డేటా సైన్సెస్, మెషిన్ లెర్నింగ్, ప్రోడక్ట్ డెవలప్మెంట్, క్రెడిట్, వసూళ్లు వంటి విభాగాల్లో వివిధ స్థాయుల్లో అనుభవమున్న వారిని నియమించుకునే ప్రణాళికలు కూడా ఉన్నట్లు కంపెనీ తెలిపింది.

భారతదేశ ఫిన్టెక్ రంగంలో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంపై కంపెనీ ప్రధానంగా దృష్టి పెడుతోంది. కంపెనీకి ప్రస్తుతం హైదరాబాద్, ముంబై సెంటర్లలో 50 మంది సిబ్బంది ఉన్నారు. ఈ క్యాలెండర్ సంవత్సరం ఆఖరు నాటికి 300 మంది వరకు ఉద్యోగులను నియమించుకునే యోచనలో సంస్థ ఉంది. ప్రతిభావంతులను నియమించుకునే వ్యూహానికి అనుగుణంగా వీరిలో 150 మందిని కొత్త సెంటర్ కోసం తీసుకోనుంది.



క్యాష్ఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యషోరాజ్ త్యాగి ఈ ప్రణాళికలను ధృవీకరించారు. ఫిన్టెక్ రంగం ప్రస్తుతం గణనీయంగా పరివర్తన చెందుతోంది. రుణాలు, బీమా, వెల్త్టెక్ విభాగాల్లో మా ఫిన్టెక్ సొల్యూషన్స్కి నెలకొన్న డిమాండ్కు అనుగుణంగా మా బృందాలు మరియు మౌలిక సదుపాయాలను మేము వేగవంతంగా పెంచుకుంటున్నాం. దేశంలోనే ప్రీమియర్ బిజినెస్ హబ్లలో ఒకటైన వ్యూహాత్మక ప్రాంతంలో కొత్త సెంటర్ను ఏర్పాటు చేస్తున్నాం. విస్తరిస్తున్న మా వ్యాపారాలు, కస్టమర్ల అవసరాలను తీర్చే దిశగా గణనీయంగా సిబ్బందిని పెంచుకునేందుకు ఇది తోడ్పడగలదు. ప్రతిపాదిత హైరింగ్తో దేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫిన్టెక్ స్టార్టప్లలో ఒకటైన మా సంస్థలో చేరేందుకు వివిధ విభాగాల్లో ప్రతిభావంతులైన నిపుణులకు అవకాశం లభించగలదు అని ఆయన పేర్కొన్నారు.

క్యాష్ఈకి దేశవ్యాప్తంగా 18,000 పైచిలుకు పిన్ కోడ్లలో యూజర్లు ఉన్నారు. కొలేటరల్-ఫ్రీ వ్యక్తిగత రుణాలు, ప్రీ-అప్రూవ్డ్ క్రెడిట్ లిమిట్, బీఎస్పీఎల్ సేవలను అందిస్తుండటంతో పాటు కంపెనీ ఇటీవలే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రుణాలు, విద్యా రుణాలను కూడా ఆవిష్కరించింది. భారత్ కా మనీ యాప్ ట్యాగ్లైన్తో క్యాష్ఈ ఇటీవలే తమ సూపర్ యాప్ను సైతం ప్రవేశపెట్టింది. ప్రీమియర్ రుణ ఆధారిత ఫైనాన్షియల్ ప్లాట్ఫాంగా ఎదగాలన్న బ్రాండ్ లక్ష్యానికి ఇది దోహదపడనుంది. సమగ్రమైన ఆర్థిక సేవలు అందించడం ద్వారా పట్టణ హబ్లలో, ద్వితీయ శ్రేణి+ + ) నగరాల్లోని యువ వర్కింగ్ మిలీనియల్స్ ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఈ సూపర్ యాప్ ఉపయోగపడుతుంది. దీనితో యూజర్లు తమ వైవిధ్యమైన ఆర్థిక అవసరాలకు అనుగుణంగా రుణాలు, పెట్టుబడులు, బీమా సేవలన్నింటినీ ఒకే ప్లాట్ఫాంపై పొందవచ్చు.

## అమెజాన్ క్రియేటర్ యూనివర్సిటీ క్రియేటర్ కనెక్ట్

హైదరాబాద్... క్రియేటర్ యూనివర్సిటీ మరియు క్రియేటర్ కనెక్ట్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. క్రియేటర్ యూనివర్శిటీ అనేది డైనమిక్ క్రియేటర్ ఎకానమీలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు మరియు జ్ఞానంతో కంటెంట్ సృష్టికర్తలను సన్నద్ధం చేయడానికి రూపొందించబడిన విద్యా కార్యక్రమం. ప్రోగ్రామ్ కంటెంట్ సృష్టికర్తల యొక్క విస్తృత స్పెక్ట్రమ్ను అందిస్తుంది, ఇది స్థాపించబడిన మరియు ఔత్సాహిక ప్రభావశీలులను కలిగి ఉంటుంది. వనరుల యొక్క క్యూరేటెడ్ ఎంపిక ద్వారా, అమెజాన్ మార్కెట్ప్లేస్లో స్థిరమైన వ్యాపారాన్ని పెంపొందించడానికి ఈ ప్రోగ్రామ్ పాల్గొనేవారికి పునాది జ్ఞానం మరియు ఆచరణాత్మక వ్యూహాలను అందిస్తుంది.

క్రియేటర్ కనెక్ట్ అనేది అమెజాన్ పర్యావరణ వ్యవస్థలోని సృష్టికర్తల కోసం కనెక్షన్లు, అభ్యాసం మరియు వృద్ధిని ప్రోత్సహించడానికి రూపొందించబడిన వ్యక్తిగత ఈవెంట్ల శ్రేణి. ఈ ఈవెంట్లు రెండు లక్ష్యాలను సాధించడానికి ప్రధాన విక్రయాలు మరియు అమెజాన్ కార్యక్రమాల చుట్టూ వ్యూహాత్మకంగా సమయం నిర్ణయించబడ్డాయి: రాబోయే ప్రమోషన్ల కోసం ఉత్సాహాన్ని సృష్టించడం మరియు అమెజాన్ ఇన్ఫ్లుయెన్సర్ ప్రోగ్రామ్కి కొత్త సృష్టికర్తలను ఆకర్షించడం. క్రియేటర్ కనెక్ట్ ఇన్ఫ్లుయెన్సర్ల నేతృత్వంలోని వర్క్షాప్లు, అమెజాన్ లీడర్లు మరియు స్థాపించబడిన క్రియేటర్లను కలిసే అవకాశాలు, ఉత్పత్తి ప్రదర్శనలు, ట్రెండ్ చర్చలు మరియు మరిన్నింటితో సహా విభిన్న ఇంటరాక్టివ్ అనుభవాలను అందిస్తుంది. మొదటి క్రియేటర్ కనెక్ట్ ఈవెంట్, ఏ సమ్మర్ ఎస్కేప్ జూన్ 3, 2024న ముంబైలో ప్రారంభమవుతుంది మరియు అమెజాన్ ఫ్యాషన్ వార్డ్రోబ్ రిఫ్రెష్ సేల్తో సమానంగా ఫ్యాషన్ మరియు జీవనశైలి సృష్టికర్తల సంఘాన్ని నిర్మించడంపై దృష్టి సారిస్తుంది.

అమెజాన్లో, నేటి వినియోగదారులపై కంటెంట్ సృష్టికర్తలు అపారమైన ప్రభావాన్ని కలిగి ఉన్నారని మేము గుర్తించాము. క్రియేటర్ యూనివర్సిటీ మరియు క్రియేటర్ కనెక్ట్ అనేది ఈ సృష్టికర్తలు,




స్థాపించబడిన మరియు ఔత్సాహిక రెండింటిలోనూ, వారు అమెజాన్ పర్యావరణ వ్యవస్థలో వృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు మరియు జ్ఞానంతో శక్తివంతం చేసే మా మార్గం. వీటి ద్వారా ప్రోగ్రామ్లు, క్రియేటర్లు విలువైన వనరులను పొందుతారు, పరిశ్రమ నాయకులతో కనెక్ట్ అవుతారు మరియు మా ప్లాట్ఫారమ్లో స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము, ఇక్కడ సృష్టికర్తలు ఒకరి నుండి మరొకరు నేర్చుకుంటారు మరియు మా కస్టమర్ల కోసం సమాచారాన్ని కొనుగోలు చేయవచ్చు.

## ప్లే బుక్ మెన్ ఆఫ్ ప్లాటినం కలెక్షన్

విజయవాడ/విశాఖపట్నం : కొత్త క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. మీరు మీకు ఇష్టమైన జట్టుకు మద్దతు తెలుపుతున్న వేళ, తాజా మెన్ ఆఫ్ ప్లాటినం కలెక్షన్ నుండి స్టేట్మెంట్ పీస్ లతో మీ గేమ్-డే రూపాన్ని అప్గ్రేడ్ చేయండి. ప్రపంచంలోని అత్యంత విలువైన మరియు అరుదైన లోహాలలో ఒకటైన ప్లాటినం నుండి రూపొందించబడినది. ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రదేశాలలో మాత్రమే ప్లాటినం లభిస్తుంది, ఇది నిజంగా ప్రత్యేకమైన ఎంపికగా నిలవడం తో పాటుగా దీని సొగసైన మరియు మన్నిక అధిక-శక్తి శైలికి సరైన జోడిగా చేస్తుంది.

మీరు స్టాండ్ల నుండి ఉత్సాహంగా మీ జట్టును ప్రోత్సహిస్తున్నా , స్నేహితులతో కలిసి గేమ్ని వీక్షించినా లేదా మీ సమీపంలోని స్పోర్ట్స్ బార్లో మ్యాచ్ని స్క్రీనింగ్లో చూసినా, ప్లాటినం ఆభరణాలు



మీ బృందానికి అధునాతనతను జోడించగలవు. సొగసైన చైన్లు మరియు బోల్డ్ రిస్ట్వేర్ నుండి స్టేట్మెంట్ రింగ్ల వరకు, ప్లాటినం జ్యువెలరీ పీస్ లు మీ రూపాన్ని ఆధునిక సొగసుతో , అండర్ స్టేటెడ్ ఆకర్షణతో పెంచుతాయి.

ప్లాటినం యొక్క సహజమైన తెలుపు రంగు , ఎలాంటి వస్త్రధారణను అయినా సంపూర్ణం చేస్తుంది, మెన్ ఆఫ్ ప్లాటినం నుండి స్టేట్మెంట్ పీస్ లతో గేమ్ రోజున ఒక స్టైలిష్ స్టేట్మెంట్ చేయండి, క్రికెట్ పట్ల మీకున్న అభిరుచిని మరియు నిష్కళంకమైన శైలిని ప్రతిబింబిస్తూ మెటల్ యొక్క అరుదైన మరియు విలువైనతను ప్రదర్శిస్తుంది.

# మోడీ 3.0 లోడింగ్..

● సూచీలు ఫుల్ స్వింగ్..! ● సెన్సెక్స్ 2,500 పాయింట్లు, నిఫ్టీ 733 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సోమవారం నాటి ట్రేడింగ్లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్దలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది.

సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదావు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది.

సెన్సెక్స్లో హెచ్సీఎల్ టెక్, సన్ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

భారీ లాభాల్లో అదానీ స్టాక్స్: సోమవారం నాటి ట్రేడింగ్లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయి. ఆ గ్రూప్నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషనస్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3-8 శాతం మధ్య లాభపడ్డాయి.

### ముథూట్ పప్పచన్ గ్రూప్

## కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా షారుఖ్ ఖాన్




ముథూట్ బ్లూగా పేరొందిన 137 ఏళ్ల భారతదేశ వ్యాపార దిగ్గజం ముథూట్ పప్పచన్ గ్రూప్ షారుఖ్ ఖాన్ను తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్గా ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యమనేది ఎంపిజికి ఒక కీలక మైలురాయిగా నిలవగలదు. సంస్థ ఉనికిని బలోపేతం చేసుకునేందుకు, భారతదేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు కనెక్ట్ అయ్యేందుకు ఒక కొత్త మార్గంగా ఉపయోగపడగలదు. దేశీయంగా ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ (గ్రూప్ ఫ్లాగ్ షిప్ కంపెనీ), ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, ముథూట్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, ముథూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వంటి ప్రముఖ ఎన్బీఎఫ్సీలకు ముథూట్ పప్పచన్ గ్రూప్ ప్రమోటరుగా ఉంది. దేశ ఆర్థిక వృద్ధి మరియు ఆకాంక్షలను సాకారం చేసేందుకు కి గల నిబద్ధతను, దృఢమైన అంకితభావానికి ఈ భాగస్వామ్యం నిదర్శనంగా నిలవగలదు.

షారుఖ్ ఖాన్కి గల ఐకానిక్ స్టేటస్ దీనికి మరింతగా తోడ్పడుతుంది. పెద్ద కలలు కనేలా ప్రేరేపించడంతో పాటు వివిధ వయస్సుల కస్టమర్ల ఆకాంక్షలను ప్రతిబింబించేదిగా ఉంటుంది. షారుఖ్ ఖాన్తో భాగస్వామ్యంపై ముథూట్ పప్పచన్ గ్రూప్ చైర్మన్ శ్రీ థామస్ జాన్ ముథూట్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది మాకు ఒక కీలకమైన మైలురాయి అని ఆయన చెప్పారు. షారుఖ్ మా బ్రాండ్కి స్టార్ పవర్ని జత చేస్తారు. అణకువ కలిగి, స్వయం శక్తితో ఆయన ఎదిగిన తీరు మేము పాటించే ప్రధాన విలువలను ప్రతిబింబిస్తుంది. మా కంపెనీలవ్యాప్తంగా వివిధ టచ్పాయింట్ల ద్వారా సర్వీసులను అందుబాటులోకి తేవాలన్న మా నిబద్ధతకు షారుఖ్ ఖాన్ ప్రస్థానం నిదర్శనంగా ఉంటుంది.

దేశవ్యాప్తంగా సామాన్యులకు సాధికారత కల్పించాలనే మా లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. పెద్ద కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునే శక్తి సామర్థ్యాలకు ఆయన జీవిత కథ ఆదర్శంగా ఉంటుంది అని తెలిపారు. షారుఖ్ ఖాన్ అంటే ఫేమ్ మాత్రమే కాదు. అణకువ, స్వయం శక్తితో ఆయన ఎదిగిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకం.

ఒక సామాన్యుడు పెద్ద కలలు కనడమే కాకుండా వాటిని సాకారం కూడా చేసుకోగలరని నిరూపించిన ఆయన మా టార్గెట్ ఆడియెన్స్కు ఎంతో చేరువైన వ్యక్తి. మా గ్రూప్ ప్రచారకర్తగా షారుఖ్ ఖాన్ ఎంపీజీకి చెందిన వివిధ ప్రచార కార్యక్రమాల్లో, వివిధ మాధ్యమాల ద్వారా మా సర్వీసులను ప్రమోట్ చేస్తారు. మా విస్తృతమైన ఆర్థిక సాధనాలు, సర్వీసుల శ్రేణిని వివరించేలా ఈ ప్రచార కార్యక్రమాలు ఉంటాయి.

అందరి సౌలభ్యం కోసం వాటిని అందుబాటులోకి తేవడం పట్ల మాకు గల నిబద్ధతను తెలియజేసేవిగా ఉంటాయి అని ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ సీఈవో శ్రీ షాజీ వర్గీస్ తెలిపారు. బ్రాండ్ అంబాసిడర్గా దిగ్గజ సంస్థ ముథూట్ పప్పచన్ గ్రూప్లో భాగం కావడం ఎంతో సంతోషకరమైన అంశం. శతాబ్దానికి పైగా ఘనమైన వారసత్వం కలిగిన ఎంపీజీ భారతదేశ ఆర్థిక రంగానికి ఎంతగానో తోడ్పాటు అందించింది. పెద్ద కలలు కనేలా అందరికీ స్ఫూర్తినిచ్చేందుకు నేను ఎదురుచూస్తున్నాను. సులభంగా అందుబాటులో ఉండే ప్రోడక్టుల శ్రేణితో ఎంపీజీ గ్రూప్ ఆ కలలు వాస్తవరూపం దాల్చేలా తోడ్పడగలదు అని షారుఖ్ ఖాన్ తెలిపారు.

## బీజేపీ నేతల కీలక భేటీ

### రాజకీయ పరిస్థితులపై వ్యూహాలు

డిల్లీ: సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మరికొన్ని గంటల్లో ఫలితాలు వెలువడనున్నాయి. మూడోసారి కూడా కేంద్రంలో భాజపా నే ప్రభుత్వం ఏర్పాటుచేయనుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలు సోమవారం కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఫలితాలు వెలువడనున్న తరుణంలో తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష జరిపేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు వ్యూహాలపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రధాని మోదీ నాయకత్వంలో కాషాయదళం గెలువు సాధిస్తుందని ధీమా వ్యక్తంచేస్తున్నారు. అయితే.. ఈ భేటీపై భాజపా అధికారికంగా ప్రకటన చేయాల్సిఉంది. మరోవైపు.. ఎన్నికల ఫలితాల విడుదలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈనేపథ్యంలో భాజపా, విపక్ష ఇండియా కూటమి నేతలు ఎన్నికల సంఘంతో ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని భాజపా ఫిర్యాదు చేసింది. ఓట్ల లెక్కింపు వేళ అన్ని మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని ఇండియా కూటమి ఈసీని కోరింది.

**మోడీతో నీతీశ్ భేటీ :** ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్కుమార్ ప్రధాని నరేంద్ర మోదీతో సోమవారం భేటీ అయ్యారు. అయితే, ఈ సమావేశానికి సంబంధించిన వివరాలపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



# ప్రపంచం చూపు భారత్ వైపు

## లోక్‌సభ ఫలితాలపై ఉత్కంఠ

- అంతర్జాతీయ మీడియా విస్తృత కవరేజీ
- మరికొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాలు



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా.. తాజా ఎన్నికలకు మాత్రం భారీ స్థాయిలో కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్లో దిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికలపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటివి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సీఎన్ఎన్ మొదలు బీబీసీ, ఫ్రాన్స్24, అల్జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

**సీఎన్ఎన్ మెగా కవరేజ్ :** సార్వత్రిక సమరంలో దాదావు 96 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఈయూ జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సీఎన్ఎన్ ఏప్రిల్లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ.. అసమానతలూ పెరిగాయని పేర్కొంది. చెరగని సిరా పేరుతో పోలింగ్ రోజున వేలిపై వేసే గుర్తు, దాని తయారీ రహస్యం వంటి అనేక అంశాలతో ప్రత్యేకంగా ఓ సుదీర్ఘ కథనం రాసింది. ఎన్నికల ప్రచారాల్లో మోదీ చేసిన ప్రసంగాలు.. ముస్లింలపై ఆయన చేసిన వ్యాఖ్యలు.. వాటిపై విపక్షాల స్పందనలను విశ్లేషించింది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోదీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది.

**వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ :** భారీ స్థాయిలో ఎన్నికల కసరత్తుతోపాటు నిర్వహణ ప్రక్రియలో సవాళ్లపై వాషింగ్టన్ పోస్టు వరుస కథనాలను ప్రచురించింది. ఆ తర్వాత పొలిటికల్ యాడ్స్పైనా స్టోరీలు ఇచ్చింది. దేశంలో మహిళలు, యువత సంప్రదాయవాదులు కారని.. వారు ఈసారి ఎటువైపు మొగ్గుచూపనున్నారనే కోణంలోనూ వార్తలు రాసింది. భారత్తోపాటు ఐరోపా ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో డీప్ఫేక్ ఫొటోల వ్యాప్తిపైనా కథనాలు ఇచ్చింది. మోదీ నేతృత్వం లోని కమలదళానికి పశ్చిమ బెంగాల్లో లభిస్తోన్న ఆదరణను విశ్లేషించింది. మోదీ బలాలు, విపక్షాల నుంచి అధికార పార్టీకి ఎదురవుతోన్న సవాళ్లు, ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీపై ప్రజల్లో అభిప్రాయం, ఎగ్జిట్ పోల్స్ వంటి వరుస కథనాలను న్యూయార్క్ టైమ్స్ కవర్ చేసింది.

**బ్రిటిష్ మీడియా :** లోక్సభ ఎన్నికలు భారత్కే కాకుండా ప్రపంచానికీ కీలకమని బీబీసీ తన కథనాల్లో పలు మార్లు పేర్కొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నట్లు పేర్కొంది. అరెస్టులు, ఆరోపణలు, కృత్రిమ మేధ ప్రభావాలు, ప్రచారం తీరుపై బ్రిటిష్ మీడియా అనేక కథనాలు ఇచ్చింది. మోదీ పాపులరిటీ వెనక అమిత్ షా నిశ్శబ్ద వ్యూహాలు.. సంక్షేమ పథకాలు, భారత ఆర్థిక వ్యవస్థ మంచీచెడులు, ఓటర్లపై ఇన్ఫ్లుయెన్సర్ల ప్రభావం వంటి కథనాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మహిళలు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చారని ది గార్డియన్ పేర్కొంది.

**హిందూవాదం - ఫ్రెంచ్24 :** దశాబ్ది పాటు అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ పాలనకు తాజా ఎన్నికలు రెఫరెండంగానే భావించవచ్చని ఫ్రెంచ్ మీడియా సంస్థ ఫ్రాన్స్24 తన కథనంలో అభివర్ణించింది. రామ మందిర నిర్మాణం, హిందుత్వ వాదం, ముస్లింలపై మోదీ వ్యాఖ్యలను ప్రస్తావించింది. ఎగ్జిట్ పోల్స్ను ఉటంకిస్తూ.. మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నట్లు పేర్కొంది.

**మోదీ మ్యాజిక్ - అల్జజీరా :** పెరుగుతోన్న అసమానతలు, రికార్డు స్థాయి నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలు ఉన్నప్పటికీ.. 2019 ఫలితాలతో పోలిస్తే ఈసారి భాజపా మరింత మెరుగైన పనితీరు కనబరచనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయని అల్జజీరా పేర్కొంది. అంతకుముందు.. దేశంలో ముస్లిమ్ల అణచివేతపై కథనాలు రాసింది. అయినప్పటికీ.. ప్రతిసారి సంఖ్యా బలాన్ని పెంచుకుంటూ హ్యాట్రిక్కు దగ్గరయ్యారని తెలిపింది. ఈ ఎన్నికల్లో భాజపా విజయానికి కారణాల వెనక మోదీ మ్యాజిక్ ఉందంటూ కథనాలు రాసింది.

**వివాదాల చైనా :**
సరిహద్దు వివాదాలు కొనసాగుతోన్న వేళ.. భారత్లో ఎన్నికలపై చైనా మీడియా ప్రధానంగా దృష్టి సారించింది. ప్రచారంలో బీజింగ్పై వ్యతిరేక ప్రకటనలకు దూరంగా ఉండాలంటూ హితవు పలికింది. భారత్ తమ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానం అంటూనే.. పొరుగు దేశ చర్యలు తమ సంస్థలను అసంతృప్తికి గురిచేశాయని పేర్కొంది. ప్రధాని మోదీ ఇటీవల అరుణాచల్లో పర్యటించడాన్ని తప్పుపట్టింది. దాన్ని ఎప్పటికీ భారత్ భూభాగంగా గుర్తించబోమని పాత పాటను పాడింది. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పక్షం అటువంటి చర్యలకు దిగుతోందని విమర్శించింది.

**పాకిస్థాన్ వ్యాఖ్యలు :** లోక్సభ ఎన్నికల వేళ పాకిస్థాన్ నేతల వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భాజపా-ఆర్ఎస్ఎస్ ఓడిపోవాలని ప్రతి పాకిస్థానీ అకాంక్షిస్తున్నట్లు అక్కడ మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. అంతకుముందు అధికార పార్టీని విమర్శిస్తూ రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని రీట్వీట్ చేయడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ను పాకిస్థాన్ నేతలు కీర్తిస్తున్నారంటూ భాజపా విరుచుకుపడింది.

**అమెరికా మీడియాపై రష్యా మండిపాటు :** భారత్లో ఎన్నికలపై అటు రష్యా కూడా పలు సందర్భాల్లో స్పందించింది. ఈ ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేసేందుకు అమెరికా ప్రయత్నం చేస్తోందంటూ ఆరోపించింది. భారత జాతీయ మనస్తత్వం, ఆ దేశ చరిత్రపై అమెరికాకు అవగాహన లేదంటూ మండిపడింది. ముఖ్యంగా ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూను హతమార్చేందుకు కుట్ర జరిగిందంటూ వాషింగ్టన్ పోస్ట్ రాసిన కథనంపై మాస్కో తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది.

**పాశ్చాత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్ :** భారత ఎన్నికలపై పాశ్చాత్య మీడియా నెగెటివ్ కవరేజీని విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పికొట్టారు. భారత్పై తమ ప్రభావం చూపాలని వారు అనుకుంటున్నారని, అది కొత్తేమీ కాదని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల కోసం కోర్టు మెట్లెక్కిన దేశాలు.. వాటిని ఎలా నిర్వహించాలనే జ్ఞానాన్ని తమకు నేర్పిస్తున్నాయంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అదో మైండ్ గేమ్ అన్నారు. ఇలా సార్వత్రిక ఎన్నికలు కొనసాగిన సమయంలో అంతర్జాతీయ మీడియా దృష్టి మొత్తం భారత్పైనా కొనసాగింది. మరికొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాల కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.




# భారతీయ ఓటర్ వరల్డ్ రికార్డ్

- సార్వత్రిక ఎన్నికల్లో ఓటు 64.2 కోట్ల మంది ఓటు వినియోగం
- ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాం
- భారతీయ కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి


డిల్లీ: మరికొద్ది గంటల్లో వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం. మన దేశంలో మొత్తం 96.88కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సమయంలో ఈసీ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది.

ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 87.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్ఫేక్ వీడియోలను నిలువరించాం. ఇక, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుపై ఈసీ స్పందించారు. కౌంటింగ్ ప్రక్రియ చాలా పటిష్ఠంగా జరగనున్నట్లు తెలిపారు.

# సాక్ష్యాలు సమర్పించండి

- జైరాం రమేష్‌కు ఈసీ హెచ్చరిక
- కేంద్రమంత్రి అమిత్ షాపై ఆరోపణలపై సీరియస్
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చేసిన అభ్యర్థన తిరస్కరణ

డిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పై చేసిన ఆరోపణలకు తగిన సాక్ష్యాలను చూపేందుకు మరికొన్ని రోజుల గడువు కావాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చేసిన విజ్ఞప్తిని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాలను చూపించి తీరాలని స్పష్టం చేసింది. అందుకు నేటి సాయంత్రం 7 గంటలకు వరకు డెడ్లైన్ విధించింది. లేదంటే తగు చర్యలు తప్పవని హెచ్చరించింది. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మీరు ఈ విధంగా ఆరోపణలు చేయడం ప్రజల్లో అనేక సందేహాలను రేకెత్తిస్తాయి. వాటిపై విచారణ జరిపేందుకు ఆదివారం వరకు తగిన ఆధారాలు సమర్పించాలి అని పేర్కొంటూ ఎన్నికల సంఘం జైరాం రమేశ్కు నోటీసులు పంపించింది. ఆదివారం సాయంత్రం లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, ఆధారాలను సమర్పించేందుకు తనకు వారం రోజుల వ్యవధి కావాలని జైరాం రమేశ్ ఈసీకి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నేత చేసిన అభ్యర్థనను తోసివుచ్చిన ఈసీ.. ఎట్టి పరిస్థితుల్లో అదనపు సమయం ఇచ్చేది లేదని తేల్చి చెప్పింది. నేటి సాయంత్రం 7 గంటలలోగా ఆధారాలను సమర్పించాలని ఆదేశించింది. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. లోక్సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముందు కేంద్రమంత్రి అమిత్ షా ఇప్పటివరకు 150 మంది కలెక్టర్లతో మాట్లాడారు. వారిపై నిఘా పెట్టి బెదిరింపులకు పాల్పడ్డారు. విజయం పట్ల కాషాయ పార్టీకి ఆందోళన పట్టుకుంది. ఆ పార్టీ నిరాశలో ఉందని దీని ద్వారా స్పష్టం అవుతుంది. ఏది ఏమైనా ఇండియా కూటమి విజయం సాధిస్తుంది అని ఎక్స్ (ట్విటర్) వేదికగా జైరాం రమేశ్ చేసిన పోస్టుపై ఈసీ తీవ్రంగా పరిగణించింది.




# ఉ.కొరియా వర్సెస్ ద.కొరియా.. మిలటరీ డీల్ రద్దుకు సై

- చెత్త, వ్యర్థాలతో వందల బెలూన్లను జారవేస్తున్న ఉత్తర కొరియా
- తీవ్రంగా పరిగణించిన దక్షిణ కొరియా తదుపరి చర్యలకు ఉపక్రమణ

న్యూఢిల్లీ : ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ భూభాగంలో చెత్త, వ్యర్థాలతో కూడిన వందల బెలూన్లను ఉత్తర కొరియా జారవిడవడాన్ని తీవ్రంగా పరిగణించిన దక్షిణ కొరియా ప్రతిచర్యలకు ఉపక్రమించింది. ఇందులోభాగంగా కిమ్ రాజ్యంతో చేసుకున్న మిలిటరీ ఒప్పందానికి మంగళం పాడనున్నట్లు పేర్కొంది. ఇరుదేశాల మధ్య పరస్పర విశ్వాసం పునరుద్ధరణ జరిగేవరకు సెప్టెంబర్ 19 మిలటరీ ఒప్పందంను నిలిపివేయాలని కేబినెట్కు చెప్పనున్నట్లు దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది. వారం రోజులుగా దక్షిణ కొరియా భూభాగంలోకి చెత్త, మురికితో కూడిన వందల సంఖ్యలో బెలూన్లను ఉత్తర కొరియా జారవిడిచింది. ఇప్పటివరకు మొత్తంగా వెయ్యికిపైగా బెలూన్లను వేసినట్లు అంచనా.

దక్షిణ కొరియా కార్యకర్తలు తమ భూభాగంలో కరపత్రాలు వెదజల్లినందుకు ప్రతిగా ఉత్తర కొరియా వీటిని పంపించినట్లు సమాచారం. వీటిని ప్రతిచర్యగా పేర్కొన్న కిమ్ సామ్రాజ్యం.. అవసరమైతే మరిన్ని పంపిస్తామని హెచ్చరించింది. పొరుగు దేశ చర్యలపై తీవ్రంగా మండిపడిన దక్షిణ కొరియా.. అవి అసంబద్ధమైన, దిగజారుడు చర్యలని పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 2018లో ఇరుదేశాలు ఓ సైనిక ఒప్పందం చేసుకున్నాయి. సరిహద్దులో కవ్వింపులు, శత్రుత్వాలు తీవ్రతరం కాకుండా నివారించడం, ఉద్రిక్తతలను తగ్గించడమే లక్ష్యంగా వీటిపై సంతకాలు చేశాయి. అయితే, గతేడాది ఉ.కొరియా నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సియోల్.. ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. తాజాగా దానికి పూర్తి ముగింపు పలికేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఉత్తర కొరియా కూడా ఆ ఒప్పందాన్ని తామూ గౌరవించడం లేదని పేర్కొనడం గమనార్హం.

# కౌంటింగ్ విషయంలో జాగ్రత్త

- ప్రతీ ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి
- ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి
- ప్రతీ అభ్యర్థి వీటన్నింటిపై అవగాహనతో ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిది: నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థులు, ఇన్చార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రెటరీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూమ్ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలు, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కౌంటింగ్ లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కీలక సూచనలు జారీ చేశారు. ముందుగా పోస్టల్ ఓట్లు లెక్కించాక ఈవీఎం ఓట్ల లెక్కించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్ గా పంపాలన్నారు. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూసుకోవాలని సూచించారు. ప్రతీ రౌండ్ లో కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతీ అభ్యర్థి వీటన్నింటిపై అవగాహనతో ఉండాలన్నారు.

## సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈడీ కేసులో జ్యుడీషియల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి కస్టడీని పొడిగించింది. ఈసారి వారం రోజులో పది రోజులో కాకుండా ఏకంగా జులై 3వ తేదీ వరకు నెల రోజుల పాటు రిమాండ్ను న్యాయస్థానం పొడిగించింది. మరోవైపు సీబీఐ కేసులో జూన్ 7 వరకు కస్టడీని పొడిగించింది న్యాయస్థానం. జూన్ 7న సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై ఈడీ మే 10న ఛార్జిషీట్ దాఖలు చేయగా.. తాజా ఛార్జిషీట్ను స్పెషల్ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ ఛార్జిషీట్లో కీలక అంశాలను అధికారులు కోర్టు ముందు ఉంచారు. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మొత్తంగా రూ.1100 కోట్ల నేరం జరిగిందని ఈడీ పేర్కొంది. అందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల ముడుపులు ఇచ్చినట్లు చెప్పింది. అంతేకాకుండా.. 292 కోట్ల నేరంలో కవిత పాత్ర ఉందని ఈడీ ఆరోపించింది. మరోవైపు కవిత డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేసిందని కూడా ఈడీ పేర్కొంది. అయితే మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత జై తెలంగాణా, జై భారత్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను న్యాయస్థానం ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3కి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

### బెంగళూరు రేవ్ పార్టీలో కీలక పాత్ర

## సినీ నటి హేమ అరెస్ట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత నెల 20న బెంగళూరులో రేవ్ పార్టీ విచారణకు హాజరు కావాలని మూడుసార్లు సీసీబీ నోటీసులు మూడోసారి నోటీసుతో ఈరోజు విచారణకు హాజరైన హేమ విచారణ అనంతరం అదువులోకి తీసుకున్న పోలీసులు. సినీ నటి హేమను సీసీబీ పోలీసులు సోమవారం బెంగళూరులో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రేపు ఆమెను కోర్టులో హాజరుపరచనున్నారు. బెంగళూరులో గత నెల 20న జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్నారు. ఆమె రక్త నమూనాలో డ్రగ్స్ పాజిటివ్ను గుర్తించారు. దీంతో విచారణకు రావాలని ఆమెకు సీసీబీ పోలీసులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆమె హాజరుకాలేదు. మూడోసారి నోటీసుతో విచారణకు హాజరయ్యారు. ఉదయం నుంచి ఆమెను సీసీబీ పోలీసులు విచారించారు. అనంతరం ఆమెను అరెస్ట్ చేశారు. రేవ్ పార్టీ నిర్వహణలో ఆమె కీలక పాత్ర వహించినట్లుగా పోలీసులు గుర్తించినట్లుగా తెలుస్తోంది.

**మీడియా కంటపడకుండా బుర్ఖాలో వచ్చిన హేమ :** హేమ మీడియా కంటపడకుండా ఉండేందుకు బుర్ఖాలో వచ్చారు. ఆమెకు ఆ బుర్ఖాలోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. హేమతో పాటు మరొకరిని సీసీబీ పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్ సప్లయర్ ఇమ్రాన్ షరీఫ్ను అరెస్ట్ చేశారు. బెంగళూరు రేవ్ పార్టీకి ఇమ్రాన్ డ్రగ్స్ సరఫరా చేశారు.

### తెలంగాణలో లోక్ సభ ఎన్నికల


## ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధమైంది. రేపు ఉదయ 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. తెలంగాణలో 17 లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా, 525 మంది బరిలో నిలిచారు. 2.20 కోట్లకు పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. 120 హాస్టళ్లలో 1855 టేబుళ్లపై ఓట్లను లెక్కిస్తారు. 2.18 లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను 19 హాళ్లలో 276 టేబుళ్లపై లెక్కిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశముంది. ఓట్ల లెక్కింపుకు 10వేల మంది సిబ్బందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రేపు మొత్తం మద్యం దుకాణాలు బంద్ ఉండనున్నాయి. అత్యధికంగా చొప్పదండి, దేవరకొండ, యాకుత్పురా అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లలో, అత్యల్పంగా ఆర్మూరు, భద్రాచలం, అశ్వారావుపేట సెగ్మెంట్లలో 13 రౌండ్లలో లెక్కిస్తారు. మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎం ఓట్లను లెక్కిస్తారు. గెలిచిన అభ్యర్థుల ర్యాలీలను నిషేధించారు.

## ఫలితాల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుంది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ నడిచిందని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. ఎన్టీవీ ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ ప్రకారమే ఫలితాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. అన్ని సర్వేలు కూడా బీజేపీ గెలుపునే చెబుతున్నాయని గుర్తు చేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి రావాలని ప్రజలు కోరుకున్నారన్నారు. తాము ఎన్నికలకు వెళ్లింది కూడా మోదీ పేరు మీదేనని వెల్లడించారు. ఇతర పార్టీలకు ప్రధాని అభ్యర్థి కరవయ్యారని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని కూడా వారు చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాని అభ్యర్థే కరవైనప్పుడు కూటమికి ప్రజలు ఎలా ఓటు వేస్తారని ప్రశ్నించారు.



## జూపల్లి కృష్ణారావుని మంత్రివర్గం నుంచి తొలగించాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః పల్లి కృష్ణారావుని మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలి. రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరపాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపల్లి గ్రామంలో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులు అవుతున్నా నేటికి హంతకులను పట్టు కోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం, దాడులు పెరిగిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా, ఇతర పార్టీ నాయకులను బొంద పెడుతా వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని హితవు పలికారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి గెలువు కోసం కృషి చేసిన జెట్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశార.



### తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కాపాడడమే

# మా ప్రభుత్వ లక్ష్యం

● హనుమకొండలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ● పాల్గొన్న మంత్రులు పొన్నం, సీతక్క పొంగులేటితో పాటు కోదండ రామ్, మధుయాష్కి, అంజన్‌కుమార్, టి.రాజయ్య

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి. హనుమకొండలోని డీ కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ ఉద్యమ కారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీలు మధు యాష్కీ గౌడ్, సిరిసిల్ల రాజయ్య, సీతారాం నాయక్, పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఆకాంక్షలు అమలుచేయడమే సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆనాడు 12 మంది ఎంపీ లు పార్లమెంట్ ను పుట్ ఆడుకోకపోతే తెలంగాణ వచ్చేది కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కాపడడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. పదేళ్ళలో అమరవీరుల కుటుంబాలకు వంచించ బడ్డాయని, భవిష్యత్ తెలంగాణ అభివృద్ధి సాధనలో వారందరినీ భాగస్వామ్యం చేస్తామని ఆయన తెలిపారు. గత పదేళ్ల లో కాకతీయ ఉత్సవాల వూసేలేదని, మా ప్రభుత్వం ఈ సంవత్సరం గౌరవంగా కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. మాది నియంతపాలన కాదని, ప్రజల అభీష్టం మేరకే నిర్ణయాలు అని ఆయన అన్నారు. పొడుగు ఎంత అనేది లెక్క కాదు దమ్ముతో పోరాడి సాధించాం.. ఇవ్వాళ పాలిస్తామన్నారు. భారత ప్రధాని తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఓ చరిత్ర అని ఆయన అన్నారు. ఇప్పుడు ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఉద్యమకారులకు సముచిత స్థానం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కాంగ్రెస్ ఎంపీ లుగా పార్లమెంట్లో పోరాటం చేశామని, ఉద్యమ సమయంలో మీడియా మొత్తం ఆంధ్రాదే ఉండేదరన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో అప్పటి సీఎం కిరణ కుమార్ రెడ్డి తెలంగాణాకు వ్యతిరేకంగా సోనియాకు చెప్పినప్పుడు తెలంగాణ ఎందుకు ఇవ్వాలనేది ఎంపీలుగా సోనియాకు గట్టిగా చెప్పామని, రాష్ట్రం ఇస్తే ఎలా ఉంటుందో వివరించామన్నారు. తెలంగాణ ఇస్తే ఎంత లాభం జరుగుతుందో చాలా సార్లు చెప్పామని, సోనియా వద్ద గులాం నబీ ఆజాద్ కూడా తెలంగాణకు సపోర్ట్ చేశారన్నారు. తెలంగాణ వనరులు, ఇక్కడ ఖర్చు చేస్తున్న నిధుల గురించి కూడా వివరించామని, పార్లమెంట్ మెట్ల మీద మేం నిరాహారదీక్ష చేసినప్పుడు చాలామంది ఎంపీలు మమ్ములను చూసుకుంటూ నవ్వుకుంటూ పోయారని ఆయన తెలిపారు. అసలు తెలంగాణ సాధ్యమవుతుందా అని అనుమాన పడ్డారు. కొంతమంది ఉద్యమాన్ని అణచివేయలని చూసారు.

మంత్రి పదవులు, పోస్టులు ఇస్తామని ఆశ చూపారు. కానీ కాంగ్రెస్ ఎంపీలుగా ఎవరూ లొంగకుండా ఉద్యమం చేసాం. తెలంగాణ బిల్లు పాస్ చేయించే బాధ్యత సోనియాగాంధీ మాపై పెట్టారు. జైపాల్ రెడ్డి వాయిస్ ఓటింగ్ తోనే తెలంగాణ బిల్లు పాస్ అవుతుందని చెప్పారు. ఆయన చెప్పిన ప్రకారమే వాయిస్ ఓటింగ్ తోనే తెలంగాణ బిల్లు పాస్ అయింది. పొన్నం ప్రభాకర్ నేను లగడపాటితో ఒక దశలో గొడవకి దిగము. ప్రణముఖర్జీ కాళ్ళు మొకడానికి కూడా వెనకాడ లేదు. పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి లో మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఉంది అని మధు యాష్కి అన్నారు. అనంతరం కోదండ రామ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన ఉద్యమం సుదీర్ఘంగా సాగిందని, వరంగల్ లో తెలంగాణ విద్రోహ దినం నిర్వహిస్తే తెలంగాణ వ్యాప్తంగా 3 వేల మంది హాజరై, ఆ తర్వాత మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున లేసిందన్నారు. ఉద్యమంలో తల్లీదండ్రులను మరిచి ఎందరో అమరులు తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చారని, అనేక మంది పోరాటం తెలంగాణ కోసమే జరిగిందన్నారు. అప్పట్లో తెలంగాణ బిల్లు విషయమై సుప్రీంకోర్టు కు వెల్దామంటే.. పేరున్న ఏ లాయర్ అందుబాటులో లేదని, అందరికీ ఆంధ్రా వాళ్ళు పైసలు ఇచ్చారని ఓ లాయర్ చెప్పాడని, బీజేపీ నేత సుష్మస్వరాజ్ ని కలిస్తే.. వెనక్కి పోమని ఆమె మాట ఇచ్చారన్నారు కోదండరామ్. తెలంగాణ బిల్లు పార్లమెంట్ స్పీకర్ వద్దకు వెళ్లకుండా చించాలని చూసారు.. పెప్పర్ స్ప్రే చేశారు. ఎంతోమంది పోరాట ఫలితంగా తెలంగాణ వచ్చింది. నేనొక్కడినే తెలంగాణ తెచ్చానని చెప్పుకునే వాళ్ళ వల్ల అడ్రెస్ లేకుండా పోయాం. పదేండ్లలో మనల్ని చెత్తబుట్టలో వేశారు. ఇన్నేళ్లు నిరంకుశ, నియంతృత్వ పాలన చేశారు. అందరి పోరాట ఫలితంగా నిరంకుశ పాలన సమాధి అయింది. మొట్టమొదటిసారి రాష్ట్ర ఆవిర్భావ సభకు ఆహ్వానించిన తృప్తి ఉంది. తెలంగాణ బతుకమ్మ కు తెలంగాణ ఉద్యమానికి సారూప్యత ఉంది. వాసన లేని పూలన్నీ బతుకమ్మ అయితే.. మాములు ప్రజలంతా కలిసి మదపుటేనుగులను మట్టి కరిపించి తెలంగాణ సాధించాం. ఇన్నేళ్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేశాం.. కానీ ఇప్పుడు ప్రభుత్వంతో కలిసి పని చేసే అవకాశం ఇప్పుడే వచ్చింది. అని కోదండరామ్ అన్నారు.

### వంద మంది రేవంత్ రెడ్డీలు వచ్చినా

## బీఆర్ఎస్‌ను టచ్ చేయలేరు

నిరంజన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: రాజకీయాలలో విష సంస్కృతిని తెచ్చిందే సీఎం రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి విజయం ప్రజస్వామ వ్యవస్థకు స్ఫూర్తి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా రాజకీయ ప్రలోభాలకు తెరతేసి అభ్యర్థిని నిలిపిన ఘనత రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం, అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం, బొంద పెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తామన్నారు. 25 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, 14 ఏండ్ల పోరాట పటిమ, 10 ఏండ్లు అధికారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ది. అలాంటి బీఆర్ఎస్ పార్టీని( వంద మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా ఏమీ చేయలేరన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని చెరిపేయాలన్న కుట్రను ప్రజలు తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టి హామీలు అమలు చేయాలని హితవు పలికారు.

## తెలంగాణలో ప్రతీకార పాలన : బాల్క సుమన్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన కొనసాగుతుంది అని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. నిన్న మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ గుండాల దాడిలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్ను బాల్క సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. పగలతో, కక్షలతో కూడిన పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాకేష్పై హత్యాయత్నానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హత్య రాజకీయాలపై కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకుంటాం. వారి జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బాల్క సుమన్ తేల్చిచెప్పారు.


# అర్హులైన వారికే పథకాలు అందుతాయి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తె లోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆయన నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కార్పొరేషన్‌లో అవకాశం కల్పించాలి

### గంజి శ్రీనివాస్ నేత విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన గంజి శ్రీనివాస్ నేత తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ రవితోపాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలను కోరారు. గంజి శ్రీనివాస్ నేత క్రియాశీల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కృషి చేశారు.

1995 సంవత్సరంలో అప్పటి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు సారథ్యంలో, ప్రధాన అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ వీపనగండ్ల మండలం యువజన నాయకుడిగా రాజకీయ ప్రస్థానం మొదలైంది. అంతేకాకుండా మంత్రి జూపల్లి కృష్ణారావు తో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డితో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా, వనపర్తి జిల్లా చేనేత విభాగం ఛైర్మన్ గా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి) చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దాదావు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ క్రమశిక్షణగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై పని చశారు. 2009లో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమం ఏర్పాటు లో భాగంగా వీపనగండ్ల మండల పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, రోడ్లపై వంటావార్పు, సహాయ నిరాకరణ, సాగరహారం, ధూంధాంలు, నిరసనలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. అంతేగాక హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద తుది ఘట్టమైన మానవహారం లో చురుకుగా పాల్గొనడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు నిరంతరం ఉద్యమంలో పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిరుపేద చేనేత కుటుంబము నుండి వచ్చిన నేను రాష్ట్రంలోని చేనేత సమస్యలపై, కార్మికులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ధైర్యాన్నిస్తూ వారికి ఆసరాగా ఉన్నాను. అంతేకాకుండా రాష్ట్ర పద్మశాలి సంఘంలో ప్రధాన కార్యదర్శిగా సంఘ సేవకుడిగా సేవలందించారు.

కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం అనేక పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ 1995 సంవత్సరంలో టిడిపి వారి అరాచకాలను ఎదుర్కొంటున్నందుకు ఆపై సుమారు 27 కేసులు బనాయించి ఆనాటి టిడిపి ప్రభుత్వం గంజి శ్రీనివాస్ పై కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేసింది. అప్పుడు ఆయన ఆత్మ రక్షణలో భాగంగా నా జన్మస్థలం వదిలి మహారాష్ట్రలో తల దాచుకున్నారు. 1998 మే నెలలో మల్లు రవి నాయకత్వంలో అప్పటి సీఎల్పీ అధ్యక్షులుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ద్వారా నాపై ఉన్న కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు రద్దు చేయించడంతో తిరిగి మా స్వగ్రామానికి వచ్చారు. 1999 సంవత్సరంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కొల్లాపూర్ నియోజకవర్గానికి జూపల్లి కృష్ణ రావుకు , నాగర్ కర్నూల్ పార్లమెంట్ అప్పటి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ద్వారా మొదటిసారి అవకాశం దక్కింది. ఈ ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు వెంట ఉండి గెలువుకు కృషి చేశాము. అదే సమయంలో పిడబ్ల్యుజి (పీపుల్స్ వార్ (గ్రూప్) నక్సలైట్లు తూముకుంట గ్రామ సర్పంచ్ భర్తను కాల్చి చంపారు. అట్టి విషయానికి నాకు సంబంధం లేకపోయినా సర్పంచ్ భర్త హత్య కేసును నాపై బనాయించి, నాయొక్క రెండు ఇండ్లను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లను తెలుగుదేశం పార్టీ వర్గీయులు పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఇంతటి హింసకాండ జరిగినప్పటికీ అదరక బెదర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మా గ్రామం నుంచే కాకుండా మండలం నుంచి అత్యధిక మెజార్టీని తీసుకురావడంలో కీలక భూమిక పోషించారు. 2002-3 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో మా మండలానికి జూరాల కెనాల్ వర్క్స్ టెండర్లు పిలిచారు. అట్టి టెండర్లలో ఒక టీంగా పాల్గొని దాదావు మొత్తం పనులను కైవసం చేసుకొని మా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు రైతులకు దాదావు 4.5 కోట్ల విలువైన పనులను అప్పజెప్పడం జరిగింది. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు వ్యూహ రచన చేశారు.



## రేవంత్ రెడ్డి ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహిగానే చరిత్రలో మిగిలిపోతాడే తప్ప.. ఏనాటికీ ఉద్యమకారుడు కాలేడని విమర్శించారు. ఉద్యమకారులన్న ఘనత బీఆర్ఎస్కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీశ్రావు.. జెండా ఆవిష్కరించారు.

అనంతరం హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం స్వరాష్ట్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. ఎలాంటి ఆశలు లేకుండా, ఎలాంటి ఆకాంక్షలు లేకుండా, ప్రజల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం, దశాబ్దాల కలను నిజం చేయడం కోసం పనిచేసిన వారందరినీ గుర్తుచేసుకోవడమే ఈ దశాబ్ది ఉత్సవాల్లో నిజమైన పండగ అని హరీశ్రావు అన్నారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన జిల్లా నేతలను గౌరవించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని హరీశ్రావు అన్నారు. సిద్దిపేటలో ప్రతి ఒక్కరూ ఉద్యమకారులే అని.. ప్రతి ఒక్కరినీ సన్మానించుకోవాలని తెలిపారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని హరీశ్రావు అన్నారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన పత్రికా ప్రకటనల్లో ఎక్కడా జై తెలంగాణ అని లేదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల్లో జై తెలంగాణ.. జైజై తెలంగాణ అని కచ్చితంగా ఉండేదని గుర్తుచేశారు. ఆరోజు సమైక్య పాలనలో జై తెలంగాణ మాటను నిషేధించారని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ పదం మాయమైందని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ సోయిని ఖతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం, ప్రయోజనాల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.

## తెలంగాణ సెక్రటేరియట్‌లో వాస్తు మార్పులు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణ సచివాలయంలో మరోసారి వాస్తు మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సెక్రటేరియట్ ప్రధాన ద్వారం నుంచి సీఎం కాన్వాయి సెక్రటేరియట్లోకి వచ్చేది. కానీ ఇకపై వెస్ట్ గేట్ నుంచి లోపలికి వచ్చి నార్త్ ఈస్ట్ గేట్ నుంచి బయటకు వెళ్లిపోనున్నట్లు సమాచారం. ఇక సౌత్ ఈస్ట్ ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు జరగనున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వాస్తు మార్పులు చేయించారు. గతంలో ఆరో అంతస్తులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని తొమ్మిదో అంతస్తులోకి మార్చాలని నిర్ణయించారు. ప్రస్తుతం తొమ్మిదో అంతస్తులో సీఎంవో ఏర్పాటు కోసం పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు సెక్రటేరియట్ లోపల మరికొన్ని మార్పులు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.

### సర్కార్ తీరు మారకపోతే..

# జనమే తరిమికొడతారు

### నల్గొండ ఘటనపై కేటీఆర్ సీరియస్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు. కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# రేవంత్‌కు మోడీ దెబ్బ తప్పదా?

● టాలెంట్ ఉన్న టాప్ 10 మంది తెలుగు ముఖ్యనేతల్లో రేవంత్ మొదటి ముగ్గురిలో ఒకరు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తాను నమ్మింది.. అంతే నమ్మకంగా ప్రజలకు చెప్పటం అందరు నేతలకు సాధ్యం కాదు. అలాంటి వారు తక్కువ మందే ఉంటారు. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తాము చెప్పాలనుకున్న విషయాన్ని అందరికి అర్థమయ్యేలా చెప్పటం.. జనరంజకంగా చెప్పటం.. తమను వ్యతిరేకించే వారు సైతం తమ మాటలకు ఫిదా అయ్యేలా చేసే టాలెంట్ కొందరు నేతలకు మాత్రమే ఉందని చెప్పాలి. అలాంటి టాలెంట్ ఉన్న టాప్ 10 మంది తెలుగు ముఖ్యనేతల్లో రేవంత్ మొదటి ముగ్గురిలో ఒకరిగా చెప్పాలి. అలాంటి ఆయన సార్వత్రిక ఎన్నికల వేళ.. ప్రధాని మోడీ గురించి.. ఆయన పాలన గురించి.. ఆయన చెప్పే మాటల గురించి విమర్శలు గుప్పించటమే కాదు.. కాంగ్రెస్ గురించి.. రాహుల్ నాయకత్వం గురించి ఎంతగానో చెప్పే ప్రయత్నం చేశారు.

దేశంలో మరే కాంగ్రెస్ ముఖ్యనేత చేయని రీతిలో ఆయన ఎన్నికల ప్రచారాన్నిచేపట్టారు. పాలనను పక్కన పెట్టేసి.. పూర్తిగా ఎన్నికల రాజకీయం మీదనే ఫోకస్ చేశారని చెప్పాలి. ఇదే విషయాన్ని ఆ తర్వాత తనను ఇంటర్వ్యూ చేసే వారితోనూ చెప్పారు. ఆ పార్టీదే గెలుపని తేలడంతోనే మోడీ మీద రేవంత్ రెడ్డి చేసిన ఘాటు విమర్శలు శ్రుతిమించాయన్న వాదన కూడా ఉంది.అయితే.. అదంతా ఎన్నికల వేళలో మామూలే అన్న విషయాన్ని రేవంత్ చెప్పటం కనిపించింది. రేవంత్ ఎంత కష్టపడినా.. ఆయన ఎంతటి పదునైన వాదనను వినిపించినా.. తెలంగాణ ప్రజలు మాత్రం లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదు. మూడు.. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమను గెలిపించిన తెలంగాణ ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బీజేపీకే ఓటు వేశారన్న విషయాన్ని తాజాగా వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. ఎన్నికల వేళలోనూ.. ఆ తర్వాత కూడా మొత్తం 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 11 వరకు సీట్లుసొంతం చేసుకుంటాయని చెప్పటం తెలిసిందే. అయితే.. అత్యధిక ఎగ్జిట్ పోల్స్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ ఎంపీ స్థానాల్ని బీజేపీ గెలుచుకుంటుందన్న అంచనాల్ని వెల్లడించారు.

ఇదంతా చూస్తే.. మోడీ దెబ్బ ఎంతలా ఉంటుందన్న విషయాన్ని మొదటిసారి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి రుచి చూశారన్న మాట వినిపిస్తోంది. ఎగ్జిట్ పోల్స్ కు తగ్గట్లే రియల్ ఫలితాలు కూడా ఉంటే.. మోడీ విషయంలో తన గేమ్ ప్లాన్ ఎంతలా మార్చాలన్న విషయం రేవంత్ కు అర్థమవుతుందని చెబుతున్నారు.

## హైదరాబాద్ బాద్ షా ఎవరు?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ లోక్సభ స్థానం 1984 నుంచి ఈరోజు వరకూ అది ఓవైసీ అడ్డాగా కొనసాగుతోంది. హైదరాబాద్లో పతంగ్ను పటాపంచలు చేసి కమలం వికసించాలని విశ్వప్రయత్నం చేసింది. మాధవీలత పోటీతో హైదరాబాద్ పోరు.. దేశవ్యాప్తంగా ఆకర్షించింది. హైదరాబాద్లో సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ అత్యధిక సార్లు 6 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకూ అతని కుమారుడు అసదుద్దీన్ ఓవైసీ నాలుగుసార్లు గెలుపొందారు. అంటే గత 40 ఏళ్లుగా హైదరాబాద్ లోక్సభను అడ్డాగా చేసుకుని ఓవైసీ కుటుంబం పాలిస్తోంది. మరోవైపు హైదరాబాద్లో అసదుద్దీన్ ఓవైసీపై బీజేపీ అభ్యర్థి మాధవీలత తొలి సారి పోటీ చేస్తుండటం.. నాలుగుసార్లు సిట్టింగ్ ఎంపీగా ఉన్న అసద్పై తొలిసారి పోటీచేస్తున్న మాధవీలత గెలువుధీమా వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ మీడియాను సైతం ఆకర్షించింది. కౌంటింగ్కు మరికొన్ని గంటలే సమయం ఉంది. మొన్న విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ సైతం హైదరాబాద్ ఓవైసీకె అడ్డగా ఉండనుందని వెల్లడించాయి.




# కల 'వర' మాయేనా?

## ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

## గెలుపు తమదంటే తమదంటున్న అభ్యర్థులు

### నేడే ఓట్ల లెక్కింపు

**ఏపీ ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. మరికొద్ది గంటల్లో ఏపీలోని అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 543 లోక్ సభ నియోజకవర్గాలు, ఏపీ, తెలంగాణతో సహా కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. మంగళవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. కేంద్రంలో తదుపరి ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయించే ఈ లోక్సభ ఎన్నికల ఫలితాల కోసం దేశవ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.**

లోక్సభ ఎన్నికల ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు ఎన్నడూ లేనంత ఉత్కంఠ భరితంగా సాగాయి. ఒకవైపు ఎన్డీఏ కూటమి, ప్రతిపక్షాల ఇండియా కూటమి హోరాహోరీగా పోటీపడుతున్నాయి. ఏమాత్రం వెనకంజ వేయకుండా ఇరు వర్గాలు నువ్వానేనా అన్నట్లు జోరుగా ప్రచారం చేశాయి. ఏడు దశల్లో జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పోటీ బీజేపీ, ఇండియా కూటమి పార్టీల మధ్యే జరిగింది. అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఈసారి అధికార పీఠం ఎవరిని ఎంచుకుంటుంది. ప్రజల తీర్పు ఎలా ఉంటుందనేది అంచనాలకు కూడా అందడం లేదు. ఇరు వర్గాలు తమదే విజయం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇంతటి ఉత్కంఠ భరితమైన ఎన్నికల్లో అనేక కీలక అంశాలు చోటుచేసుకున్నాయి దేశ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపుకు ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. కౌంటింగ్ సూచనలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 33 కేంద్రాల్లో కౌంటింగ్ జరగనుంది. కౌంటింగ్ కు అవాంతరాలు కలిగించేందుకు ప్రయత్నించే వారిని నిర్దాక్షిణ్యంగా బయటకు పంపడమే కాకుండా చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నిజిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. కౌంటింగ్ రోజు, తరువాత రోజుల్లో శాంతి భద్రతలు అదుపులో ఉండేలా, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో పూర్తయ్యేలా ముందస్తు జాగ్రత్తలుపై అధికారుల దృష్టి కేంద్రీకరించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తరువాత ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక ఏజంట్ ను నియమించుకునేందుకు, ఆర్వో టేబుల్ వద్ద అభ్యర్థి లేనప్పుడు మాత్రమే ఒక ఏజంట్ కు అవకాశం ఉంటుంది. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చే ఏజంట్ చేతిలో ఫారం-17సి, పెన్ను లేదా పెన్సిల్, ప్లెయిన్ పేపర్ మాత్రమే ఉండేలా చూడాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. ఓట్ల లెక్కింపు కేంద్రాలన్నీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, అందుకు తగ్గట్టుగా అగ్నిమాపక శాఖ నుండి ధృవీకరణ పత్రాన్ని తప్పని సరిగా పొందాలని ఈసీ సూచించింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది.



**తెలంగాణలో...** తెలంగాణలోనూ లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్ సభ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంకు ఉప ఎన్నిక జరిగింది. ఇందుకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు మొత్తం 34 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రేపు ఉదయం 8 గంటలకు మొదటి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కించేందుకు 276 టేబుల్స్ ను ఏర్పాటు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో 2.18 లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు తరువాత ఈవీఎం ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. ఇందుకోసం 120 కౌంటింగ్ హాల్స్, 1,855 టేబుల్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 18 నుంచి 20 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. కౌంటింగ్ కోసం 14వేల మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల మధ్య తొలి ఫలితం వచ్చే అవకాశం ఉంది.

**అధికారిక వెబ్సైట్ :** మంగళవారం ఎన్నికల సంఘం ఫలితాలను ప్రకటించేందుకు సిద్ధమవుతున్న క్రమంలో తమ తమ నియోజకవర్గాల్లోని ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ ను సంప్రదిస్తే ఖచ్చిత మైన ఫలితాలను తెలుసుకోవచ్చు. దీంతో అనేక వెబ్ సైట్లు, టీవీ ఛానెళ్లు లైవ్ ప్రసారం చేయనున్నాయి. మహారాష్ట్ర లో ఎన్నికల ఫలితాలను చూసేందుకు ఏకంగా థియేటర్ల యజమానులు తమ థియేటర్లలో లైవ్ షోలను ఏర్పాటు చేశారు. ఈసీ అధికారిక వెబ్సైట్ కి వెళ్లి సాధారణ ఎన్నికలపై క్లిక్ చేసీ మీ రాష్ట్రం, నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా ఎన్నికల ఫలితాలను పొందొచ్చు. ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్తో పాటు, లోక్సభ నియోజకవర్గం నమోదు చేసిన డేటా ప్రకారం కౌంటింగ్ ట్రెండ్, ఫలితాలు ప్లే స్టోర్ల నుండి డౌన్లోడ్ చేసుకోగలిగే ఓటర్ హెల్ప్లైన్ యాప్ లు కూడా అందుబాటులో ఉంటాయి.

**ఇవే తొలి ఎన్నికలు :** 1993 నుంచి జరిగిన అన్ని ఎన్నికల్లో ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రత్యేకం. ఎందుకంటే అప్పటి నుంచి ప్రపంచలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికలను ఏక సభ్య ఎన్నికల సంఘం పర్యవేక్షించనుంది. 1993 నుంచి జరిగిన ఏ ఎన్నికలను కూడా ఏక సభ్య ప్యానెల్ పర్యవేక్షించలేదు. ఇలా జరగడం ఇదే తొలిసారి. ఎన్నికల ముందే అరుణ్ గోయల్ రాజీనామా చేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. కానీ గోయల్ తన రాజీనామాను ఎన్నికల ముందే ఎందుకు ప్రకటించారు అన్న విషయంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. బీజేపీ ఎంపిక చేసిన కమిషనర్ ఎందుకు రాజీనామా చేశారు? రాజ్కుమార్తో ఉన్న విభేదాలే గోయల్ రాజీనామాకు కారణమా? అంటూ ప్రశ్నలు గుప్పించాయి. అంతేకాకుండా ఎంపిక ప్రక్రియలో ఎగ్జిక్యూటివ్ మెజారిటీ ఇచ్చే కొత్త చట్టం ప్రకారం ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ప్రభుత్వం తొందరపడుతుందా? అన్న ప్రశ్నలు కూడా రేకెత్తాయి. కానీ అలా కాకుండా.. ఎన్నికల ప్రక్రియను ఏక సభ్య ప్యానెలే పర్యవేక్షించింది. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా చేసిన రోజుల వ్యవధిలోనే భారతదేశ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దీంతో మొత్తం ఏడు దశల ఎన్నికలు ముగియడానికి 44 రోజుల సమయం పట్టింది. జూన్ 1 తేదీన మలిదశ లోక్సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. వీటి ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. ఈ ఎన్నికలు భారతదేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘంగా జరిగిన రెండో ఎన్నికలుగా నిలిచాయి. తొలుత 1951-52లో నిర్వహించిన ఎన్నికలు అత్యంత ఎక్కువ కాలం సాగాయి. ఆ ఎన్నికల ప్రక్రియ మొత్తం 120 రోజుల పాటు కొనసాగింది. అయితే ఈ ఏడాది ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి ఫలితాల విడుదల వరకు 82 రోజుల సమయం పట్టింది. దీంతో దేశ చరిత్రలో అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన రెండో ఎన్నికలుగా 2024 సార్వత్రిక ఎన్నికలు నిలిచాయి.

**బాయికాట్ చేసిన కాంగ్రెస్ :** ఇంతటి ఉత్కంఠగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో కాంగ్రెస్ సహా ఇండియా కూటమికి చెందిన పలు పార్టీలు సంచలన నిర్ణయం తీసుకున్నాయి. అదే ఎగ్జిట్ పోల్స్ డిబేట్లను బహిష్కరించడం. ఈ నిర్ణయం ద్వారా ఈ ప్రజాస్వామ్యంపై తమకు నమ్మకం లేదని ఆయా పార్టీలు చెప్పకే చెప్పాయి. అయితే కాంగ్రెస్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో కాంగ్రెస్ యూటర్న్ తీసుకుంది. ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో కాంగ్రెస్ పార్టీ పాల్గొంటుందని ఆ పార్టీ ప్రతినిధి పవన్ ఖేరా ప్రకటించారు. కానీ కాంగ్రెస్ తొలుత తీసుకున్న నిర్ణయంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ దేశంలోని ప్రజాస్వామ్యం, ఎన్నికల సంఘం సమర్థత, ఎన్నికల ప్రక్రియ, ప్రజలపై నమ్మకం కోల్పోయే కాంగ్రెస్ ఇలా మాట్లాడుతుందని, కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం దేశానికే కాక ఈ దేశ ప్రజలకు సిగ్గు చేటని అనేక మంది విశ్లేషకులు మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలపై నమ్మకం లేకుండా ఎలా పోటీ చేశారని కాంగ్రెస్ను ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి అంచనాలు, సర్వేలే తప్ప అవే తుది నిర్ణయాలు కాదని మరికొందరు హితవు పలికారు. దాంతో కాంగ్రెస్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని తిరిగి ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించింది. ఇక వీటన్నింటి తర్వాత ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా మారనున్న అంశం ప్రజల తీర్పు. ప్రజలు ఎవరివైపు నిలబడనున్నారన్నదే ఇప్పుడు అత్యంత ఆసక్తికర అంశం. మరి వారి తీర్పు ఎలా ఉందో తెలియాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే.


**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**


## ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు



అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందునుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్నెదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తారని అంచనాగా ఉంది. లెక్కింపు ఇలా అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందునుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్నెదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తారని అంచనాగా ఉంది.

## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ నిబంధనలు



ఎన్నికల నిర్వహణ అనేది సవాళ్లతో కూడుకున్న ప్రక్రియ. కట్టుదిట్టమైన భద్రత, అధికారుల సమన్వయంతో ఎంత పకడ్బందీగా నిర్వహిస్తారో.. కౌంటింగ్ ప్రక్రియకూ అంతే జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా లెక్కింపు కోసం ఈసీ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆ ప్రక్రియను ఓసారి పరిశీలిస్తే.

- 1961లోని 'రూల్ 54ఏ' ప్రకారం.. పోస్టల్ బ్యాలెట్ పేపర్లను తొలుత లెక్కిస్తారు. రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ వద్ద వీటిని మొదలు పెడతారు. కౌంటింగ్ ప్రారంభ సమయానికి గంట ముందు వరకు బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు.
- పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు మొదలైన అరగంట తర్వాతే ఈవీఎంలలోని ఓట్లను లెక్కింపు ప్రారంభించాల్సి ఉంటుంది.
- ఒకవేళ ఆ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్లు లేకుంటే నిర్దేశించిన సమయానికే ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు మొదలుపెట్టాలి. కౌంటింగ్కు ఫారం 17సీతోపాటు ఈవీఎంలలోని కంట్రోల్ యూనిట్ (సీయూ) మాత్రమే అవసరం.
- సీయూల నుంచి ఫలితాన్ని నిర్ధారించే ముందు.. పేపర్ సీల్ చెదిరిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. అనంతరం మొత్తం పోలైన ఓట్లను ఫారం 17సీలో పేర్కొన్న సంఖ్యతో సరిపోవాలి.

లెక్కింపు తర్వాత ఆ ఫలితాన్ని తొలుత కౌంటింగ్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలి.

- ప్రతి కంట్రోల్ యూనిట్లో అభ్యర్థి వారీగా వచ్చిన ఫలితాన్ని ఫారం 17సీలోని పార్టు-2లో నమోదు చేయాలి.
- కంట్రోల్ యూనిట్లోని డిస్ప్లే ప్యానెల్పై ఒకవేళ ఫలితం కనిపించకుంటే అన్ని సీయూల లెక్కింపు పూర్తైన తర్వాత, ఆయా వీవీ ప్యాట్లలోని స్లిప్పులను లెక్కించాలి.
- ప్రతి పోలింగ్ స్టేషన్కు చెందిన ఫారం 17సీని.. తుది ఫలితాన్ని కంపైల్ చేస్తున్న అధికారికి పంపించాలి. ఆయన వాటిని ఫారం 20లో పొందుపరుస్తారు. కంట్రోల్ యూనిట్లలో ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాతే వీవీప్యాట్ స్లిప్పుల కౌంటింగ్ మొదలుపెట్టాలి.
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం/లోక్సభ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఐదు పోలింగ్ స్టేషన్లను ర్యాండమ్గా ఎంపిక చేసుకొని వాటిలోని ఒక్కో వీవీప్యాట్లోని స్లిప్పులను లెక్కించాల్సి ఉంటుంది. తిరస్కరణకు గురైన పోస్టల్ బ్యాలెట్ల సంఖ్య కంటే గెలుపు మార్జిన్ తక్కువగా ఉన్నట్లయితే అటువంటి సమయంలో రిజెక్టయిన పోస్టల్ బ్యాలెట్లను మరోసారి తప్పనిసరిగా పున పరిశీలించాలి. ఆ తర్వాతే తుది ఫలితం వెల్లడించాలి. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చినట్లయితే డ్రా తీసి ఫలితం ప్రకటిస్తారు.

## అత్యంత ఖరీదైన ఎన్నికలు

2024 సార్వత్రిక ఎన్నికలు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా నిలిచాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఖర్చులు, ధన ప్రవాహం భారీగా పెరిగింది. ఈ ఎన్నికలకు మొత్తం సుమారు రూ.1.35 లక్షల కోట్లు ఖర్చు అయినట్లు సమాచారం. ఇది ఒక రాష్ట్ర బడ్జెట్తో సమానం. ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి పార్టీలకు కేటాయించిన ఖర్చుతో కలుపుకుని ఈ మొత్తం. కానీ పార్టీలు ఖర్చుపెట్టిన అసలుతో పోలిస్తే దాదాపు రూ.2లక్షల కోట్లు అయిఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి అన్ని పార్టీలు భారీగానే ఖర్చు పెట్టాయని, ఆంధ్రప్రదేశ్లోని కొన్ని ప్రాంతాల్లో ఓటుకు రెండు వేల నుంచి మూడు వేల రూపాయల వరకు నగదు చెల్లించారని కూడా సమాచారం. కేవలం అధికారిక లెక్కల ప్రకారమే రూ.1.35లక్షల కోట్లు ఖర్చు తేలితే అనధికారికంగా అయిన అన్ని ఖర్చులు కలుపుకుంటే ఇది వేరే రేంజ్లో ఉంటుందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికల కోసం రూ.1.35 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన తొలి దేశం భారతదేశమే అని నిపుణులు చెప్తున్నారు.



# వరల్డ్ కప్‌లో నమీబియా బౌలర్ నయా చరిత్ర

● ఇన్నింగ్స్ తొలి 2 బంతులకు 2 వికెట్లు తీసిన బౌలర్‌గా రూబెన్ ట్రంపెల్మాన్ ● టీ20 క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి

వెస్టిండీస్, అమెరికా వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్-2024లో నమీబియా పేసర్ రూబెన్ ట్రంపెల్మాన్ టీ20 క్రికెట్లో ఇదివరకు ఎప్పుడూ ఎరుగని సరికొత్త రికార్డును సృాష్టించాడు. బార్బడోస్లోని కెన్సింగ్టన్ ఓవల్ మైదానం వేదికగా ఒమన్, నమీబియా మధ్య జరిగిన మ్యాచ్లో చారిత్రాత్మక ప్రదర్శన చేశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ను ఇన్నింగ్స్ ఆరంభంలోనే రూబెన్ గట్టి దెబ్బ కొట్టాడు. ఒమన్ ఇన్నింగ్స్ ఆరంభించిన తొలి 2 బంతుల్లో 2 వికెట్లు తీశాడు. తొలి బంతికి ఓపెనర్ ప్రజాపతి, ఆ మరుసటి బంతికి కెప్టెన్ అకిబ్ ఇలియాస్లను పెవీలియన్కు పంపించాడు. ఇద్దరినీ గోల్డెన్ డకౌట్ చేశాడు. ఈ విధంగా టీ20 క్రికెట్లో ఇన్నింగ్స్ ఆరంభ తొలి రెండు బంతుల్లో రెండు వికెట్లు తీసిన మొట్టమొదటి ఆటగాడిగా రూబెన్ ట్రంపెల్మాన్ నిలిచాడు. 2,633 అంతర్జాతీయ టీ20 మ్యాచ్లో ఈ విధంగా జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**సూపర్ ఓవర్లో నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ**

టీ20 వరల్డ్కప్లో గ్రూప్-బీలో భాగంగా సోమవారం బార్బడోస్లోని కెన్సింగ్టన్ ఓవల్ మైదానం వేదికగా ఒమన్తో జరిగిన మ్యాచ్లో నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. మ్యాచ్ టైగా ముగియడంతో సూపర్ ఓవర్కు దారి తీసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌట్ అయింది. 110 పరుగుల టార్గెట్తో బ్యాటింగ్ ఆరంభించిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి సరిగ్గా 109 పరుగులు చేసింది.




సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 జూన్ 2024





## పుష్కర కాలం తర్వాత
## సూపర్ ఓవర్ ఫీల్ అవుతున్న పాకిస్థాన్

టీ20 వరల్డ్ కప్లో పుష్కర కాలం తర్వాత సూపర్ ఓవర్ పోరు జరిగింది. బార్బడోస్ వేదికగా సూపర్ ఓవర్కు దారితీసిన మ్యాచ్లో ఒమన్పై నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. స్లో పిచ్పై సాగిన ఈ మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. ఖలీద్ కైల్ (34; 39 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ట్రంపెల్మన్ (4/21) నాలుగు వికెట్లు, డేవిడ్ వైసే (3/28) మూడు వికెట్లతో సత్తాచాటారు. ఛేదనలో నమీబియా 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 109 పరుగులే చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది. చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సిన తరుణంలో నమీబియా ఒక్క పరుగే సాధించింది. జేన్ ఫ్రైలింక్ (45; 48 బంతుల్లో, 6 ఫోర్లు) పోరాడాడు. ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ (3/7) మూడు వికెట్లతో మ్యాచ్ను మలువు తిప్పాడు. అనంతరం సూపర్ ఓవర్లో నమీబియా చెలరేగింది. 21 పరుగులు సాధించింది.

డేవిడ్ వైసే తొలి నాలుగు బంతుల్లో 13 పరుగులు సాధించాడు. తొలి బంతిని సిక్సర్గా మలిచిన డేవిడ్ రెండో బంతిని బౌండరీకి తరలించాడు. చివరి రెండు బంతుల్ని ఎరాస్మస్ రెండు ఫోర్లు కొట్టాడు. అయితే సూపర్ ఓవర్ ఛేదనలో ఒమన్ వికెట్ కోల్పోయి 10 పరుగులే చేసింది. అయితే టీ20 వరల్డ్ కప్లో ఓ మ్యాచ్ టై అవ్వడం ఇది నాలుగో సారి. 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచకప్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ టైగా ముగిసింది. అయితే అప్పటికీ సూపర్ ఓవర్ అమల్లోకి రాలేదు. బౌల్ అవుట్తో విజేతను ప్రకటించారు. ఈ బౌల్ అవుట్లో పాక్పై భారత్ పైచేయి సాధించింది. 2012 వరల్డ్ కప్లో న్యూజిలాండ్-శ్రీలంక మ్యాచ్ టై అవ్వడంతో తొలిసారి సూపర్ ఓవర్ నిర్వహించారు.

దీనిలో లంక గెలిచింది. 2012 టీ20 వరల్డ్ కప్లో వెస్టిండీస్-న్యూజిలాండ్ మ్యాచ్ కూడా టైగా ముగిసింది. ఈ సూపర్ ఓవర్లోనూ కివీస్ ఓటమిపాలైంది. పుష్కరకాలం తర్వాత ఇవాళ ఒమన్-నమీబియా మ్యాచ్ టై అయ్యింది. సూపర్ పోరులో నమీబియా విజయం సాధించింది. అయితే ఈ నేపథ్యంలో పాకిస్థాన్ అభిమానులు నెట్టింట్లో విపరీతంగా బాధపడుతున్నారు. తొలి ప్రపంచకప్ సమయంలోనూ సూపర్ ఓవర్ నిర్వహిస్తే తమ జట్టు గెలిచే అవకాశాలు ఉండేయని కామెంట్లు చేస్తున్నారు.

# ఓపెనర్‌గా కోహ్లీ.. మిడిలార్డర్‌లో రోహిత్

## టీమిండియా తుది జట్టు ఇదే!

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా తొలి సమరానికి సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా బుధవారం న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్తో జరిగే మ్యాచ్లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే బంగ్లాదేశ్తో జరిగిన సన్నాహక మ్యాచ్లో విజయం సాధించి మంచి జోష్ మీదున్న టీమిండియా.. హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. అయితే ప్రపంచకప్కు ఎంపికైన 15 మందిలో ఎవరికి తుది జట్టులో చోటు దక్కుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. అంతేకాకుండా టీమ్ కాంబినేషన్, ఓపెనింగ్ జోడీ, బౌలింగ్ జోడీ, స్పెషలిస్ట్ స్పిన్నర్ ఎవరా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఐపీఎల్ 2024 సీజన్లో ఆర్సీబీ ఓపెనర్గా అద్భుత ప్రదర్శన కనబర్చిన విరాట్ కోహ్లీని.. ఓపెనర్గానే ఆడించాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఓపెనర్గా కోహ్లీ..?

అప్పుడు కోహ్లీకి జతగా రోహిత్ ఓపెనర్గా ఆడాలా? లేక యశస్విని ఆడించాలా? అనే చర్చ సోషల్ మీడియా వేదికగా జోరుగా సాగుతోంది. ఇప్పటికే మాజీ క్రికెటర్లు టీమిండియా తుది జట్టుపై తమ అంచనాలను వెల్లడించారు. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ టీమిండియా తుది జట్టు ఎలా ఉండాలో చెప్పాడు. విరాట్ కోహ్లీని ఓపెనర్గా ఆడించాలని చెప్పిన మాథ్యూ హెడెన్.. లెఫ్టాండర్ బ్యాటర్ అయిన యశస్వి జైస్వాల్ను అతనికి తోడుగా బరిలోకి దించాలని తెలిపాడు. కోహ్లీని ఓపెనర్గా ఆడించకుంటే.. అతన్ని ప్రపంచకప్ ఆడించడం అనవసరమని మాథ్యూ హెడెన్ అభిప్రాయపడ్డాడు. ఇక ఫస్ట్ డౌన్లో సూర్యకుమార్ యాదవ్, నాలుగో స్థానంలో అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మను ఆడించాలని, ఫినిషర్లుగా రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలను బరిలోకి దించాలని చెప్పాడు.




ఎక్స్ట్రా బౌలింగ్ ఆప్షన్ : శివమ్ దూబేను ఆడిస్తే ఓ ఎక్స్ట్రా బౌలింగ్ ఆప్షన్ జట్టుకు అందుబాటులో ఉంటుందని చెప్పాడు. స్పిన్నర్లుగా రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ను ఆడించాలని అభిప్రాయపడిన హెడెన్.. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్ను బరిలోకి దించాలని చెప్పాడు. మాథ్యూ హెడెన్ అంచనా ప్రకారం టీమిండియా బరిలోకి దిగితే సంజూ శాంసన్, మహమ్మద్ సిరాజ్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్ పటేల్లు బెంచ్కు పరిమితం కానున్నారు.

హెడెన్ చెప్పిన జట్టే బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఓపెనర్గా కోహ్లీ కాకుండా రోహిత్ శర్మ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. పవర్ ప్లేలో అటాకింగ్ గేమ్ ఆడాలని భావిస్తున్న టీమిండియా.. ఓపెనర్గా రోహిత్ శర్మనే కరెక్ట్ అని భావిస్తోంది.

**మాథ్యూ హెడెన్ భారత తుది జట్టు (అంచనా):**

విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

**టీ20 వరల్డ్ కప్కు ఎంపిక చేసిన టీమిండియా:**

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్



# కుప్పకూలిన ఒమన్

టీ20 వరల్డ్ కప్-2024లో ఒమన్ తమ తొలి మ్యాచ్లో బ్యాటుతో విఫలమైంది. గ్రూప్-బీలో బార్బడోస్ వేదికగా నమీబియాతో జరుగుతున్న మ్యాచ్లో 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. ఖలీద్ కైల్ (34; 39 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ట్రంపెల్మన్ (4/21) నాలుగు వికెట్లు, వైసే (3/28) మూడు వికెట్లతో సత్తాచాటారు. టాస్ ఓడి బ్యాటింగ్కు వచ్చిన ఒమన్కు శుభారంభమే దక్కలేదు. ఖాతా తెరవకముందే రెండు వికెట్లు కోల్పోయింది. ట్రంపెల్మన్ మొదటి ఓవర్లో తొలి రెండు బంతులకే కశ్యప్, కెప్టెన్ అకిబ్ ఇలియాస్ను గోల్డెన్ డకౌట్ చేశాడు.

కాసేపటికే మరో ఓపెనర్ నసీమ్ ఖుషి (6; 6 బంతుల్లో, 1 ఫోర్)ను కూడా ఔట్ చేశాడు. దీంతో ఒమన్ 10 పరుగులకే కీలక మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన జీషన్ మక్సూద్ (22; 20 బంతుల్లో, 4 ఫోర్లు)తో కలిసి ఖలీద్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించారు. వీరిద్దరు జాగ్రత్తగా ఆడారు. పవర్ప్లేలో ఒమన్ 36 పరుగులు చేసింది. అయితే ఏడో ఓవర్లో జీషన్ పెవిలియన్కు చేరాడు. అనంతరం ఒమన్ క్రమంగా వికెట్లు కోల్పోయింది. సహచరులు వెనుదిరుగుతున్న ఖలీద్ స్కోరుబోర్డును నెమ్మదిగా ముందుకు నడిపాడు. కానీ అతను ఏడో వికెట్ రూపంలో వెనుదిరగడంతో ఒమన్ ఆలౌట్ కావడానికి ఎక్కువసేపు పట్టలేదు. ఒమన్ బ్యాటర్లలో నలుగురు బ్యాటర్లు మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఖలీద్, జీషన్, అయాన్ ఖాన్ (15; 21 బంతుల్లో, 1 సిక్సర్), షకీల్ అహ్మద్ (11; 9 బంతుల్లో; 2 ఫోర్లు) సింగిల్ డిజిట్ దాటారు. నమీబియా బౌలర్లలో ట్రంపెల్మన్ నాలుగు ఓవర్లలో 21 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, వైసే 3.4 ఓవర్లలో 28 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టారు. గెర్హార్డ్ రెండు, బెర్నడ్ ఒక్క వికెట్ తీశారు.

# ఆస్ట్రేలియాకు అసౌకర్యం




టీ20 ప్రపంచకప్ 2024 కోసం వెస్టిండీస్ గడ్డపై అడుగుపెట్టిన ఆస్ట్రేలియా ఆటగాళ్లకు ఊహించని షాక్ తగిలింది. ఐపీఎల్ 2024 సీజన్ కారణంగా ఆలస్యంగా వెళ్లిన ప్యాట్ కమిన్స్, గ్లేన్ మ్యాక్స్వెల్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్యాట్ కమిన్స్ లగేజీ మాయమవ్వగా.. మిచెల్ స్టార్క్, గ్లేన్ మ్యాక్స్వెల్ అనూహ్య కారణాలతో వారి ప్రయాణం ఆలస్యమైంది. దాంతో వారు విమానాశ్రయాల్లోనే గడపాల్సి వచ్చింది. ఆటగాళ్ల ఆలస్య ప్రయాణాలు జట్టు సన్నాహకాలపై ప్రభావం చూపాయి. ఐపీఎల్ 2024 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సారథ్యం వహించిన కమిన్స్.. కేకేఆర్తో ఫైనల్ మ్యాచ్ ఓటమి అనంతరం వెంటనే స్వదేశానికి వెళ్లిపోయాడు. అక్కడ తమ కుటుంబ సభ్యులతో గడిపిన అతను.. ప్రపంచకప్ కోసం బార్బోడస్కు వచ్చాడు. అయితే అక్కడ అతని లగేజీ మిస్సయ్యింది. ఆ తర్వాత అధికారులు స్పందించి లగేజీ తెచ్చివ్వడంతో కమిన్స్ రెండు రోజులు ఆలస్యంగా ఆసీస్ జట్టుతో కలిసాడు. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన కేకేఆర్కు ప్రాతినిథ్యం వహించిన మిచెల్ స్టార్క్, ఆర్సీబీకి ఆడిన మ్యాక్స్వెల్ ఇద్దరు కలిసి బార్బోడస్ బయల్దేరగా.. అనివార్య కారణాలతో లాస్ ఏంజెల్స్, మియామిలో రాత్రంతా గడిపారు. ఈ ఆలస్య ప్రయణాలు కమిన్స్, మ్యాక్స్వెల్, స్టార్క్ను వామప్ మ్యాచ్ ఆడకుండా చేశాయి. కీలక ప్రపంచకప్ ముందు ఆసీస్ సన్నాహకాలను దెబ్బతీసాయి. మార్కస్ స్టోయినిస్ క్రికెట్ కిట్ మిస్సవ్వడంతో అతను వెస్టిండీస్తో జరిగిన వామప్ మ్యాచ్ ఆడలేదు. ఆటగాళ్ల గైర్హాజరీ కారణంగా నమీబియాతో జరిగిన వామప్ మ్యాచ్లో ఆసీస్ సపోర్ట్ స్టాఫ్ ఫీల్డింగ్ చేయాల్సి వచ్చింది. చీఫ్ సెలెక్టర్ జార్జ్ బైలీ, హెడ్ కోచ్ ఆండ్రూ మెక్డోనాల్డ్, ఫీల్డింగ్ కోచ్ ఆండ్రే బోరోవెక్ సబ్స్టిట్యూట్ ఫీల్డర్లుగా బరిలోకి దిగారు. ప్రయాణ సమస్యలను ఎదుర్కొని మొత్తానికి ఒక దగ్గరకు చేరిన ఆస్ట్రేలియా.. ప్రాక్టీస్ లేమితో ఇబ్బంది పడుతోంది. ఒమన్తో గురువారం జరిగే మ్యాచ్తో ఆస్ట్రేలియా తమ ప్రపంచకప్ క్యాంపైన్ను ప్రారంభించనుంది. 6 నెలల క్రితం భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ను కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా అదే జోరును కనబర్చి టీ20 ప్రపంచకప్ను గెలవాలనుకుంటోంది.

# అసలు వరల్డ్ కప్ చూడను

● రియాన్ పరాగ్ సంచలన వ్యాఖ్యలు

ప్రతి ఆటగాడు తమ దేశం తరఫున ప్రపంచకప్ ఆడాలని, ట్రోఫీని అందుకోవాలని భావిస్తుంటారు. ఆ దిశగా కెరీర్ను మలుచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఐపీఎల్ స్టార్ ప్లేయర్ రియాన్ పరాగ్ వరల్డ్ కప్ చూడాలనుకోవట్లేదని పేర్కొనడం చర్చనీయాశంగా మారింది. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్కు ఏఏ జట్లు చేరుతాయని భావిస్తున్నారని అడిగిన ప్రశ్నకు పరాగ్ మెగాటోర్నీయే చూడనని చెప్పడం గమనార్హం. తాను ప్రపంచకప్ ఆడితే చెప్పేవాడినని పరాగ్ అన్నాడు ఐపీఎల్-2024లో రాజస్థాన్ రాయల్స్ తరఫున రియాన్ పరాగ్ అదరగొట్టిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ప్లేఆఫ్స్కు చేరడంలో పరాగ్ది కీలక పాత్ర. ఆరెంజ్ క్యాప్ కోసం ఓ దశలో విరాట్ కోహ్లీతో పోటాపోటీగా పరుగులు చేశాడు. అతిత్వరలో టీమిండియా తలుపు తట్టేలా బ్యాటింగ్ చేశాడు. 14 ఇన్నింగ్స్లో 52 సగటు, 149 స్ట్రైక్రేటుతో 573 పరుగులు చేశాడు. అత్యధిక పరుగుల వీరుల జాబితాలో కోహ్లీ (741), రుతురాజ్ గైక్వాడ్ (583) తర్వాత మూడో స్థానంలో నిలిచాడు. అయితే రియాన్ పరాగ్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాడు. ఇటీవల ఆన్లైన్ గేమింగ్ లైవ్ స్ట్రీమింగ్ సెషన్లో పాల్గొన్న పరాగ్ తన యూట్యూబ్ హిస్టరీని లీక్ చేసుకుని విమర్శలపాలయ్యాడు. స్ట్రీమింగ్ సందర్భంగా అతను యూట్యూబ్ ఓపెన్ చేయగా, అందులో తన సెర్చ్ హిస్టరీ చూసి నెటిజన్లు షాక్ అయ్యారు. స్టార్ హీరోయన్ల హాట్ వీడియోలు వెతికిన తన యూట్యూబ్ హిస్టరీ ప్రత్యక్షమైంది. అన్యన పాండే హాట్, సారా అలీ ఖాన్ హాట్ అంటూ సెర్చ్ హిస్టరీలో ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరల్డ్ కప్ చూడాలనుకోవట్లేదని పేర్కొనడంతో పరాగ్ మరోసారి వార్తల్లోకెక్కాడు.




# శిఖర్ ధావన్‌పై వేటు..

## పంజాబ్ కింగ్స్ రిటైన్ చేసుకునేది ఆ నలుగురినే




ఐపీఎల్ 2024 సీజన్లో పంజాబ్ కింగ్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్లకు ఐదు మాత్రమే గెలిచిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్లో 9వ స్థానంలో నిలిచింది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఆ జట్టు కేవలం రెండు సార్లు మాత్రమే ప్లే ఆఫ్స్ చేరింది. అందులో ఒకసారి ఫైనల్ చేరి తృాఎటిలో టైటిల్ చేజార్చుకుంది. జట్టులోని ప్రధాన ఆటగాళ్లు గాయపడటం.. అదృాఎష్టం కలిసిరాక గెలవాల్సిన మ్యాచ్లో ఓటమిపాలవ్వడం పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసింది. కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో సీజన్ మధ్యలోనే జట్టుకు దూరమవ్వడం.. జానీ బెయిర్ స్టో పేలవ ఫామ్, లియామ్ లివింగ్ స్టోన్ గాయంతో ఇబ్బంది పడటం పంజాబ్ కింగ్స్ కొంపముంచింది. వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో పంజాబ్ కింగ్స్.. తమ జట్టును ప్రక్షాళన చేసే అవకాశం ఉంది. కెప్టెన్ శిఖర్ ధావన్తో పాటు స్టార్ ప్లేయర్లు అయిన జానీ బెయిర్ స్టోలకు గుడ్బై చెప్పే అవకాశం ఉంది.

నలుగురికే ఛాన్స్..

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీ ఇంకా ఖరారు కాలేదు. కానీ 3+1 రిటెన్షన్కు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఫ్రాంచైజీలు ముగ్గురిని నేరుగా రిటైన్ చేసుకోనుండగా.. మరొకరిని ఆర్టీఎమ్(రైట్ టు మ్యాచ్) కింద తీసుకోవచ్చు. ఈ రూల్ ప్రకారం వేలంలో ఏదైనా జట్టు తమ ఆటగాడిని కొనుగోలు చేస్తే ఆర్టీఎమ్ కింద ఆ ధరను చెల్లించి రిటైన్ చేసుకోవచ్చు. రిటైన్ పాలసీ ప్రకారం ఒక జట్టు గరిష్టంగా నలుగురిని(3+1) మాత్రమే అంటిపెట్టుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు మాత్రమే ఉండాలి.

# ఓ ఇంటివాడైన కేకేఆర్ స్టార్ వెంకటేశ్ అయ్యర్

● శ్రుతి రఘునాథన్ మెడలో మూడుముళ్లు వేసిన వెంకటేశ్ అయ్యర్ ● కొద్దిమంది అతిథుల సమక్షంలో వివాహం ● హాజరైన క్రికెటర్ వరుణ్ చక్రవర్తి ● శుభాకాంక్షలతో హోరెత్తిస్తున్న అభిమానులు



కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) స్టార్ వెంకటేశ్ అయ్యర్ నిన్న ఓ ఇంటివాడయ్యాడు. శ్రుతి రఘునాథన్ మెడలో మూడుముళ్లు వేశాడు. వెంకటేశ్ అయ్యర్ పెళ్లి ఫొటోలు వైరల్ అవుతున్నాయి. దక్షిణ భారతదేశ సంప్రదాయం ప్రకారం జరిగిన ఈ పెళ్లి వేడుకలో పంచెకట్టులో వెంకటేశ్, గోల్డెన్ ఎంబ్రాయిడరీ ఉన్న నీలం రంగు చీరలో శ్రుతి మెరిసిపోయారు.

ఈ ఫొటోలు బయటకు రావడంతో శుభాకాంక్షలతో అభిమానులు హోరెత్తిస్తున్నారు. దాంపత్య జీవితంలోకి అడుగుపెడుతున్నందుకు శుభాకాంక్షలంటూ మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. అతి కొద్దిమంది సమక్షంలో జరిగిన ఈ వివాహానికి క్రికెటర్ వరుణ్ చక్రవర్తి హాజరయ్యాడు.

**ఎవరీ శ్రుతి రఘునాథన్?**

లైఫ్స్టైల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్లో శ్రుతి మర్చండైజ్ ప్లానర్గా పనిచేస్తున్నారు. బీకాంలో డిగ్రీ పూర్తిచేసిన శ్రుతి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (ఎన్ఐఎఫ్టీ) నుంచి ఫ్యాషన్ మేనేజ్మెంట్లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
మంగళవారం
4 జూన్ 2024



# కియారాతో మరో స్టార్ హీరో రొమాన్స్



బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ కోలీవుడ్ హీరోతోనూ రొమాన్స్ కి రెడీ అవుతోందా? అంటే అవుననే తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ కోలీవుడ్ హీరోతోనూ రొమాన్స్ కి రెడీ అవుతోందా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతం కియారా ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజర్' లో నటిస్తోంది. అమ్మడికిది తొలి పాన్ ఇండియా చిత్రం. ఇది హిట్ అయితే కియారా రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ప్రాజెక్ట్ పై అంతే కాన్ఫిడెంట్ తో ఉంది. అలాగే బాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తోనూ జత కడుతుంది. హృఎతిక్ రోషన్..ఎన్టీఆర్ నటిస్తోన్న 'వార్ -2' లో నటిస్తోంది. ఇలా ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్ ల్లో ఛాన్సులందుకుంది. ఇంతవరకూ ఈ రెండు సినిమాలపైనే దృష్టి పెట్టి పనిచేసింది. బాలీవుడ్ నుంచి కొత్త అవకాశాలు వచ్చినా కంగారు పడి సైన్ చేయడం లేదు. ఏ సినిమా కమిట్ అయినా అది పాన్ ఇండియా ప్రాజెక్ట్ అవుతుందా? లేదా? అన్ని ఆలోచించుకునే సైన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ధనుష్ హీరోగా నటిస్తోన్న మరో చిత్రానికి ఎస్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం బాలీవుడ్ చిత్రమే. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా కియారాని ఎంపిక చేసినట్లు సమాచారం. కియారాకి సరైన టైమ్ లో మరో పెద్ద అవకాశం వరించిందనే చెప్పాలి.

# వరుణ్‌కోరుకొండ వాట్ ది ఫిష్



వాట్ ది ఫిష్ మేకర్స్ సినిమాలోని ప్రముఖ నటీనటులని అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ప్రొడక్షన్ లో ఉన్న ఈ మూవీ కోసం యాక్టర్స్ అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్లా, సుస్మితా ఛటర్జీ, సత్యలకు వెల్కమ్ చెప్పారు. వరుణ్ కోరుకొండ డైరెక్షన్ లో, 6 సినిమాస్ బ్యానర్పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్న 'వాట్ ది ఫిష్' ఒక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హైలేరియస్ ఎంటర్టైనర్. హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ప్రముఖ నటీనటులు ఉండటం సినిమాకు గ్రేట్ వాల్యుని యాడ్ చేస్తోంది. ఈ మూవీ ట్యాగ్లైన్ - వెన్ ద క్రేజీ బికమ్స్ క్రేజియర్. శక్తికాంత్ కార్తీక్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. వివిధ భాషల్లో షూట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే ఏడాది సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో బంపర్ తంబోలా



ఎఫ్. న్. సి. సీ సభ్యులు ,కుటుంబ సభ్యులు ,అతిధులు మరియు మహిళలు అధిక సంఖ్యలో ఈ బంపర్ తంబోలాలో పాల్గొ న్నారు. ఈ బంపర్ తంబోలాలో గెలిచినా వారికీ 5 రౌండ్స్ ఐదు కార్లు ఆల్టో , సెలెరియో,టాటా టియాగో ,టొయోట గ్లాంజా మరియు బంపర్ ప్రైజ్ మెర్సిడ్ బెంజ్ ఎ క్లాస్ అందజేశారు. బెంజ్ గెలిచిన విన్నర్స్ సత్నం కౌర్ మరియు డి. సాయికిరణ్. బంపర్ తంబోలా విన్నర్స్ కు సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగ రావు, మరియు నందమూరి వసుంధర గారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాజా సూర్యనారాయణ, శైలజ జుజాల, బాల రాజు, గోపాల రావు, ఏడిద రాజా, మోహన్ వడ్లపట్ల, సామ ఇంద్రపాల్ రెడ్డి, తంబోలా కమిటీ సభ్యులు స్వరూప, చేతనా, రోహిణి, శైలజ, హకీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ నవనామి - మెగాలియో, డి ఎస్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, సన్ షైన్ డెవలపర్స్, మెర్సిడీస్ బెంజ్ సిల్వర్ స్టార్, శ్రీ మిత్ర టౌన్షిప్స్, కిమ్స్ హాస్పిటల్స్, ప్రజ్ఞ హాస్పిటల్స్, ఎన్ఎస్ఎల్ ఇన్ఫ్రాటెక్, హర్ష ఆటో, మందిర్, ప్రకృతి ఎవెన్యూస్ వంశీరాం బిల్డర్స్ పాల్గొన్నారు.



# రంగంలోకి టైగర్ దిగేది మెక్సికో

యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో భారీ అంచనాల మధ్య ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కి 'డ్రాగన్' అనే టైటిల్ ని కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నీల్ 'సలార్ -2' పనుల్లో ఉండాలి. కానీ అనూహ్యంగా ఆప్రాజెక్ట్ ని హోల్డ్ లో పెట్టి యంగ్ టైగర్ చిత్రాన్ని తెరపైకి తెస్తున్నట్లు కనిపిస్తుంది. ఆగస్టులో సినిమా ప్రారంభోత్సవంతో పాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలవుతుందని తాజాగా అందుతోన్న సమాచారం. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈ సినిమా తొలి షెడ్యూల్ మెక్సికో లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారుట. నీల్ రాసుకన్న కథకి అక్కడ బ్యాక్ డ్రాప్ అయితే బాగుంటుందని తొలి షెడ్యూల్ అక్కడ ప్లాన్ చేసుకుంటున్నట్లు లీకులందుతున్నాయి. ఇందులో పూర్తిగా యాక్షన్ సన్నివేశాలే చిత్రీకరించనున్నారని సమాచారం.

అలాగే మేజర్ పార్టు షూటింగ్ అంతా కూడా విదేశాల్లోనే ఉంటుందంటున్నారు. ఆదావు 15 దేశాల్లో ఈ సినిమా షూటింగ్ ఉంటుందని చిత్ర వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం.

# ధూం ధాం ఫస్ట్ సింగిల్



చేతన్ కృాఎష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ధూం ధాం. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృాఎథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు.

గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ధూం ధాం సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ మల్లెపూల టాక్సీ ప్రోమో రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఫుల్ లిరికల్ వీడియోను ఈ నెల 5వ తేదీన ఉదయం 9.18 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు.

మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ క్యాచీ బీట్ తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్ గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది.

# క్రైమ్ రీల్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను



అన్నే క్రియేషన్స్ బ్యానర్ పై సంజన అన్నే దర్శకత్వం వహిస్తున్న సినిమా క్రైమ్ రీల్. పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించిన సంజన అన్నే ఈ సినిమాతో దర్శకురాలిగా మారడం విశేషం. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సముద్రఖని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రైమ్ రీల్ సినిమా మంచి విజయం సాధించాలి, సంజన అన్నే దర్శకురాలిగా ప్రతిభ చూపించాలని, కొత్త కాన్సెప్ట్ తో రానున్న ఈ క్రైమ్ రీల్ అందరిని అలరించాలని కోరుకుంటున్నాను, ట్రైలర్, సాంగ్స్ బాగున్నాయి, సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు. సిరి చౌదరి, పింక్ పాక్ సూర్య, జబర్దస్త్ అభి, భారత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది, పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ జరుపుకుంటున్న క్రైమ్ రీల్ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. బాబు కొల్లాబత్తుల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకు సాగర్ ఉదగండ్ల ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. రచన, దర్శకత్వం సంజన అన్నే.

# సత్యభామని థ్రిల్లర్స్ ఇష్టపడుతారు -శ్రీచరణ్ పాకాల



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా సత్యభామ. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న సత్యభామ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమాకు మ్యూజిక్ అందించిన ఎక్స్‌పిరియన్స్ తెలిపారు సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల. కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ చేస్తుండటం సత్యభామ మూవీ మీద నాకు ఎగ్జైట్ మెంట్ పెంచింది. అలాగే శశికిరణ్ తో నేను చేస్తున్న మూడో చిత్రమిది. డైరెక్టర్ సుమన్ కూడా బాగా పరిచయం. స్నేహితులతో కలిసి చేస్తున్న సినిమా కాబట్టి ఎగ్జైట్ గానే పనిచేస్తాం. మిగతా వారితో వర్క్ చేసినప్పుడు ఈ ఇంట్రెస్ట్ ఉండదని కాదు. పదేళ్లుగా కలిసున్న ఫ్రెండ్స్ అంటే ఆ ఫీల్ వేరే ఉంటుంది కదా. కాజల్ కు పర్ఫెక్ట్ కమ్ బ్యాక్ మూవీ ఇదని అనుకోవచ్చు. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్సులు చూస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే వారికి సత్యభామ బాగా నచ్చుతుంది. ఇందులోని ట్విస్ట్ లు టర్న్ లు సూపర్బ్ గా ఉంటాయి.

ఒక పోలీస్ ఆఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. సత్యభామలోని యాక్షన్ సీక్వెన్సులు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. కాజల్ యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ తనే సొంతంగా చేసేంది. బిడ్డ పుట్టిన తర్వాత తను ఇంత భారీ యాక్షన్ సీక్వెన్సులు చేయడం అంత ఈజీ కాదు. ఆ యాక్షన్ సీక్వెన్సులు చూసి నేను ఇన్స్ పైర్ అయ్యి మ్యూజిక్ చేశాను.

## న్యూలైఫ్ ఫిజియోథెరపీ

# రీహాబిలిటేషన్ 4వ వార్షికోత్సవం




న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ వార్షికోత్సవం కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కూకట్ పల్లి హౌజింగ్ బోర్డ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రుషిక తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ యానివర్సరీ కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరిపారు. హీరో శ్రీకాంత్ ఇక్కడ సేవలు పొందుతున్న వారిని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ వి .వి రుషిక గారు మాట్లాడుతూ - న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ యానివర్సరీ సందర్భంగా మా స్టాఫ్ అందరితో 5కే రన్ నిర్వహించాం. ఈ రోజు మా సెలబ్రేషన్స్ లో పాల్గొనేందుకు హీరో శ్రీకాంత్ గారు రావడం సంతోషంగా ఉంది.

రీహాబిలిటేషన్ అంటే సాధారణంగా అందరూ స్మోకింగ్, డ్రింకింగ్ కోసం అనుకుంటారు. కానీ మా సెంటర్ లో స్పైన్ ఇంజూరీ, లెగ్ ఇంజూరీ, పెరాలసిస్ వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తున్నాం. నెలల పిల్లల్ని ఎలా చూసుకుంటారో అలా మేము మా దగ్గరకు వచ్చే పేషెంట్స్ ను చూసుకుంటాం. డైపర్ ఛేంజింగ్, ఫుడ్ ఫీడింగ్, వెట్ వైప్స్ తో బాడీ క్లీనింగ్ వంటివి చేస్తాం.

ఒకప్పుడు మనం ఇంట్లో పెద్దవాళ్లకు పెరాలసిస్ వస్తే కుటుంబ సభ్యులే అన్ని సేవలు చేసేవారు. ఇప్పుడున్న బిజీ లైఫ్ లో అలా చేయడం ఫ్యామిలీ మెంబర్స్ కు సాధ్యం కావడం లేదు.

అలాంటి వారికి మా సెంటర్ లో సేవలు అందిస్తున్నాం. ముందు పేషెంట్ కు కౌన్సిలింగ్ చేసి చేర్పించుకుని వీలైనంత త్వరగా వారిని కోలుకునేలా చేసి ఇంటికి పంపిస్తాం అన్నారు.

# స్టార్ డాటర్ మినీ సైజ్ డాన్?



కింగ్ ఖాన్ షారూఖ్ వారసురాలు సుహానా ఖాన్ 'ది ఆర్చీస్' సిరీస్తో నటనారంగేట్రం చేసిన తర్వాత చాలా కోణాల్లో చర్చల్లోకొచ్చింది. ఖాన్ వారసురాలు పరిశ్రమను ఏలుతుందా లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేం. ఇది కేవలం బుల్లితెర సిరీస్ మాత్రమే. తన మొదటి పెద్ద తెర అవకాశం తర్వాత భవిష్యత్ ఏదైనా నిర్ణయమవుతుంది! అంటూ కొందరు విశ్లేషించారు. దానికి తగ్గట్టే సుహానా ప్లానింగ్ అసాధారణంగా ఉంది.

ఖాన్ ప్రస్తుతం సుజోయ్ ఘోష్- సిద్ధార్థ్ ఆనంద్లతో కలిసి భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కి సన్నాహకాల్లో ఉన్నారు. ఇందులో సుహానా ఖాన్ సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ తో కూడుకున్న పాత్రలో ప్రవేశిస్తుందని గుసగుస వినిపిస్తోంది. మాఫియా కథతో రూపొందించే ఈ చిత్రంలో సుహానాకు ప్రొటెక్టర్ పాత్రలో షారూఖ్ కనిపిస్తారు. సుహానా మినీ సైజ్ డాన్ పాత్రలో కనిపించే అవకాశం ఉందని కూడా టాక్ వినిపిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044